
శాక్రమెంటో తెలుగు వెలుగు పత్రిక


SRI KALAHASTISWARA SWAMY VARU
SRI KALAHASTI (A.P)
SRI GNANAPRASUNAMBIKA DEVI
SRI KALAHASTI (A.P)


శాక్రమెంటో తెలుగు సంఘం
శాక్రమెంటో తెలుగు వెలుగు పత్రిక

# టాగ్స్ కార్యవర్గం 2021 - 2023

| | | |
|---|---|---|
| "టాగ్స్ సంఘ" శాశ్వత సభ్యులు (Foundation Board Members – Premanent) | | |
| శ్రీ భాస్కర్ దాచేపల్లి | శ్రీ. వాసు కూడిపూడి | శ్రీ మల్లిక్ సజ్జనగాండ్ల |
| శ్రీ ప్రసాద్ కేతిరెడ్డి | శ్రీ. డా. రాంబాబు బావిరిశెట్టి | శ్రీ డా. సంజయ్ యడ్లపల్లి |
| శ్రీ డా. శ్రీధర్ రెడ్డి జక్కిడి | శ్రీ. సుధాకర్ వట్టి | శ్రీమతి స్వర్ణ కంభంపాటి |
| శ్రీ అనిల్ మండవ | శ్రీ. వెంకట్ నాగం | |
| ఛైర్మన్, వైస్-ఛైర్మన్ (జూలై 2021 నుండి జూన్ 2023) | | |
| ఛైర్మన్ | శ్రీ అశ్విన్ తిరునాహరి | |
| వైస్-ఛైర్మన్ | శ్రీ మోహన్ కాట్రగడ్డ | |
| | | |
| కార్యనిర్వాహక సభ్యులు (Executive Committee) – (జూలై 2021 నుండి జూన్ 2023) | | |
| అధ్యక్షుడు | శ్రీ రాఘవ్ చివుకుల | |
| ఉప-అధ్యక్షుడు | శ్రీ ప్రేంచంద్ జొన్నల | |
| కార్యదర్శి | శ్రీమతి శంకరి చీదల్ల | |
| ఉప-కార్యదర్శి | శ్రీమతి భానుదీప్తి ఉదయగిరి | |
| కోశాధికారి | శ్రీ సత్యవీర్ సురభి | |
| సమాచార అధికారి | శ్రీ శ్రీనివాస్ ఈర్పిన | |
| "ధర్మకర్త" సంఘం సభ్యులు (Trustee Board Members) – (జూలై 2021 నుండి జూన్ 2026) | | |
| శ్రీ అశ్విన్ తిరునాహరి | శ్రీ మోహన్ కాట్రగడ్డ | శ్రీ నాగ్ దొండపాటి |
| శ్రీ సందీప్ గుడిపెల్లి | శ్రీ సతీష్ కాంచి | శ్రీ సురేంద్రనాథ్ కొప్పారపు |

| | | |
|---|---|---|
| "ధర్మకర్త" సంఘం సభ్యులు (Trustee Board Members) – (జూలై 2018 నుండి జూన్ 2023) | | |
| శ్రీ మనోహర్ మండడి | శ్రీమతి శ్రీదేవి మాగంటి | |
| కార్యనిర్వాహక సంఘం సభ్యులు (Executive Board Members) – (జూలై 2021 నుండి జూన్ 2023) | | |
| శ్రీమతి భానుదీప్తి ఉదయగిరి | శ్రీమతి హరిత తాడి | శ్రీ ప్రేంచంద్ జొన్నల |
| శ్రీ రాఘవ్ చివుకుల | శ్రీ సత్యవీర్ సురభి | శ్రీమతి శంకరి చీదెళ్ళ |
| శ్రీమతి శ్రీదేవి ఆళ్ళ | శ్రీ శ్రీనివాస్ ఈర్పిన | శ్రీ సుబ్రమణ్యం రెడ్డి కుమ్మిటి |
| శ్రీ శ్యాం యేలేటి | | |
| | | |
| సలహా సంఘం సభ్యులు (Advisory Board Members) – (జూలై 2021 నుండి జూన్ 2023) | | |
| శ్రీ జితేంద్ర బైని | శ్రీ మహిపాల్ లక్కిడి | శ్రీ నాగి పగడాల |
| శ్రీ రాజేష్ యెక్కలి | శ్రీ రంగ రటిపర్తి | శ్రీమతి శ్రీ శేష కల్యాణి గుండమరాజు |
| శ్రీ సూరిబాబు జెట్టి | శ్రీ శ్యాం అరిబింది | |
| | | |
| "యువ" సలహా సంఘం సభ్యులు (Youth Advisory Board Members) – (జూలై 2021 నుండి జూన్ 2023) | | |
| చి. ఆదిత్య బొల్లు | చి. అనూహ రెడ్డి | చి. ప్రణవి కొండూరు |
| చి. జిష్ణు దొండపాటి | చి. కీర్తన వంక | చి. భవిత్ జాస్తి |
| చి. రోహిత్ చివుకుల | | |



Below mentioned TAGS Trustee Board Members' term ends on June 30th, 2023:

Sri Manohar Mandadi

Smt Sridevi Maganti



గ్రేటర్ శాక్రమెంటో తెలుగు సంఘం

TELUGU ASSOCIATION OF GREATER SACRAMENTO

A 501(C)(3) Certified Non-Profit Organization; Federal Tax ID: 92-0189840

# విషయ సూచిక

**టాగ్స్ సంపాదక వర్గం**

**సంపాదకీయం**

**ముఖచిత్రం వెనుక ముచ్చట్లు**

**టాగ్స్ కార్యక్రమాలు : టాగ్స్ జనవరి 2022 సంక్రాంతి  సంబరాలు**

**విరాళాలకు విజ్ఞప్తి**

**రచనలకు ఆహ్వానం!**

**ధారావాహికలు**

అన్నాచెల్లెలి గట్టు

అశోక మౌర్య

యోగ సాధన

ఆధ్యాత్మికం

మన ఆరోగ్యం మన చేతుల్లో

**కథాకదంబం**

ఏ స్వీట్ మెమరీ ఇన్ మై హార్ట్. . .

సహాయానికి మించిన మంచి కార్యం మరొకటి లేదు

విచక్షణ

మొహమాటం

ఉపవాసి

గమ్యం

**కవితాకదంబం**

సిపాయి

నేస్తం

కాల ధర్మ చక్రం

**బాలకదంబం**

పిల్లల కోసం ఒక పుస్తకం

ప్రతిభావంతులైన స్థానిక పిల్లలు 2023

శాక్రమెంటోలో మనబడి తరగతులు

పిల్లల నవల : జ్ఞానానందమయం - 9

**చిత్రకదంబం**

మృగ "రాణి"

**ప్రత్యేక శీర్షికలు**

బహుముఖ ప్రజ్ఞాశాలి - తాపీ ధర్మారావు

దిగ్విజయంగా ముగిసిన 8వ ప్రపంచ తెలుగు సాహితీ సదస్సు

సరదాగా కాసేపు

వీనుల విందైన తియ్యటి  తెలుగు పాట - కుంకుమలా

పోషకులు/స్పాన్సర్స్ కు విజ్ఞప్తి

**స్పందన**

గ్రేటర్ శాక్రమెంటో తెలుగు సంఘం

TELUGU ASSOCIATION OF GREATER SACRAMENTO

A 501(C)(3) Certified Non-Profit Organization; Federal Tax ID: 92-0189840

## "శాక్రమెంటో తెలుగు వెలుగు పత్రిక" సంపాదక బృందం


వెంకట్ నాగం – ప్రధాన సంపాదకుడు

డా. శివాజీ రావు వల్లూరుపల్లి

డా. మధు బుడమగుంట

మనోహర్ మందడి

విజయ గొల్లపూడి

ఆదూరి హైమావతి

# గ్రేటర్ శాక్రమెంటో తెలుగు సంఘం

**TELUGU ASSOCIATION OF GREATER SACRAMENTO**

A 501(C)(3) Certified Non-Profit Organization; Federal Tax ID: 92-0189840



## సంపాదకీయం

పాఠకులారా! చూస్తూ ఉండంగానే అప్పుడే ఇంగ్లీషు సంవత్సరం చివరికి మనం వచ్చేశాం. తెలుగు వారికి ఆమాటకొస్తే భారతీయులందరి ముఖ్య పండుగలన్నీ ఈ ఇంగ్లీషు సంవత్సరం అక్టోబర్ చివరికి దాదాపు ముగిసినట్లే. మళ్ళీ సంక్రాంతి సంబరాలతో వచ్చే ఏడు మన పండుగలు మొదలవుతాయి. తెలుగువారికి నవంబరు 1, అంటే గుర్తుకువచ్చేది ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అవతరణ. అంతకు ముందు ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు ఆమరణ నిరాహారదీక్ష చేసి, ప్రాణాలర్పించి, అమరజీవి యైన మహాపురుషుడు పొట్టి శ్రీరాములు మరిచిపోలేని తెలుగు మహానుభావులలో ఒకరు. స్వాతంత్ర్యానంతరం భాషాప్రయుక్త రాష్ట్రాలకు బీజం వేసిన వ్యక్తి నిస్సందేహంగా మన పొట్టి శ్రీరాములు అని చెప్పుకోవాలి. ఆంధ్రులకు, ఆమాటకొస్తే భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు ఆయన కారణభూతుడైనవాడు. ఈ లెక్కన కేవలం ఆంధ్రులే కాదు, కన్నడిగులు, మరాఠీ, గుజరాతీ తదితరులు ఆయనకు కృతజ్ఞతలు చెప్పుకోవాలి. ఎందుకంటే ఆయన లేకపోతే బహుశా భారత దేశం లో రాష్ట్రాల రూపురేఖలు మరోలా ఉండేవి. ఈ నవంబర్ సంచికలో పొట్టి శ్రీరాములు గురించి క్లుప్తంగా చెప్పుకుందాం. ఆయన జయంతి: మార్చి 16, 1901 అయితే వర్ధంతి: డిసెంబర్ 15, 1952. మద్రాసు లో ఆయన గురవయ్య, మహాలక్ష్మమ్మ కు పుట్టారు. శ్రీరాములు పూర్వీకుల స్వస్థలం ప్రకాశం జిల్లా కనిగిరి సమీపంలోని పడమటిపల్లె గ్రామం. గ్రేట్ ఇండియన్ పెనిన్సులర్ రైల్వే (ప్రస్తుత సెంట్రల్ రైల్వే)లో అసిస్టెంట్ ప్లంబర్‌గా ఆయన ఉద్యోగం పొందారు. గాంధీ సిద్ధాంతాల పట్ల ఆకర్షితుడైన శ్రీరాములు తన ఉద్యోగానికి రాజీనామా చేసి, గాంధీ అనుమతితో 1930 ఏప్రిల్‌లో సబర్మతి ఆశ్రయంలో చేరారు. తెలుగువారికి ప్రత్యేక రాష్ట్రం ఉండాలన్న డిమాండు 1920ల కంటే ముందు నుంచే బలంగా ఉంది. స్వామి సీతారామ్‌గా ప్రచారం పొందిన గొల్లపూడి సీతారామ శాస్త్రి ఆంధ్ర జిల్లాల్లో పర్యటించి, తగినంత చైతన్యం వచ్చిందని

భావించిన తర్వాత గుంటూరు జిల్లాలోని తన ఆశ్రమంలో 1951 ఆగస్టు 16వ తేదీ నుంచి సెప్టెంబరు 20వ తేదీ వరకు నిరాహారదీక్ష చేశారు. దీంతో ఆంధ్రాలో ఉద్రిక్త భరిత వాతావరణం ఏర్పడింది. 35 రోజుల తరువాత, 1951 సెప్టెంబరు 20న ఆచార్య వినోబా భావే అభ్యర్ధనపై ఆయన తన దీక్షను విరమించారు. తర్వాత 1952 మే 25వ తేదీ నుంచి మూడు వారాలపాటు మరోమారు దీక్ష చేసి, మరలా విరమించారు. ఆంధ్ర రాష్ట్రం కోసం చేసిన 58 రోజుల ఆమరణ దీక్షకు ముందు శ్రీరాములు ఐదు సార్లు నిరాహార దీక్షలు చేశారు. తదనంతరం చివరిగా తగ్గేదిలేదంటూ పొట్టి శ్రీరాములు 1952 అక్టోబర్ 19వ తేదీన మద్రాసులో బులుసు సాంబమూర్తి ఇంట్లో ఆమరణ దీక్ష ప్రారంభించారు.

అసలు పేచీ నిజానికి మద్రాసు నగరం పైనే అని పలువురు పరిశీలకుల అభిప్రాయం, ఆ నగరం ఎవరికి చెందాలనే అంశం పై కాంగ్రెస్ పార్టీ జవహర్‌లాల్ నెహ్రూ, వల్లభాయ్ పటేల్, పట్టాభి సీతారామయ్యలతో 1949లో ఒక కమిటీని ఏర్పాటు చేసింది. భాషా ప్రయుక్త ప్రావిన్సుల ఏర్పాటు అంశంపై ఈ కమిటీ ఇచ్చిన నివేదిక 'జేవీపీ రిపోర్టు'గా ప్రచారం పొందింది. ఆంధ్రా ప్రావిన్సు ఏర్పాటు చేయాలని, మద్రాసు మాత్రం అందులో భాగం కారాదని ఈ నివేదిక తెలిపింది. అయితే. . మద్రాసు నగరం మద్రాసు ప్రావిన్సులో (అంటే తమిళ రాష్ట్రంలో) భాగం అని కూడా ఈ నివేదికలో ఎక్కడా పేర్కొనలేదని, అది కేంద్ర పాలిత ప్రాంతం అవుతుందని తదనంతర కాలంలో కమిటీ సభ్యుడు, తెలుగువాడైన పట్టాభి సీతారామయ్య చెప్పారు. ఇటువంటి అసంపూర్తి నివేదిక కు "మద్రాసును కేంద్ర పాలిత ప్రాంతం చేయాలనే సూచనను" చేర్చివుంటే ఆంధ్రులకు రాజధాని సమస్య అప్పుడే తీరిపోయి ఉండేది, హైదరాబాదు రాష్ట్రం రూపు మరోలా ఉండేది. ప్రముఖ రచయిత, చరిత్రకారుడు రామచంద్ర గుహ. . పొట్టి శ్రీరాములు గురించి 'ది హిందూ' పత్రికలో రాసిన వ్యాసంలో "దురదృష్టవశాత్తూ ఆంధ్రా బయట ఆయనొక మర్చిపోయిన వ్యక్తి. భారతదేశ చరిత్ర, భౌగోళిక స్వరూపంపై శ్రీరాములు గణనీయమైన ప్రభావం చూపారు. ఆయన ఆమరణ నిరాహార దీక్ష, దాని తదనంతర పరిణామాలు. . భారతదేశ చిత్రపటాన్ని భాషాప్రయుక్త రేఖల్లో పున:చిత్రీకరించాయి" అని చెప్పారు. మెర్కాటర్ అనే మహానుభావుడు 1569లో ప్రపంచ పటాన్ని తయారు చేసిన జర్మన్-ఫ్లెమిష్ భౌగోళిక శాస్త్రవేత్త అయితే, పొట్టి శ్రీరాములు భారతదేశ మెర్కాటర్ గా అభివర్ణించవచ్చు. ఎందుకంటే పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగం పిదపనే భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు ఊపందుకుంది. 1951 భారత దేశ రాష్ట్రాల చిత్రాన్ని ఇప్పటి చిత్రంతో పోల్చిచూస్తే మీరే ఆశ్చర్యపోతారు, పొట్టి శ్రీరాములు ప్రభావం ఎంతగా ఉందో.

పొట్టి శ్రీరాములు మరణించటానికి వారం రోజుల ముందు. . 1952 డిసెంబర్ 8వ తేదీన పార్లమెంటు లోక్‌సభలో ప్రధాని నెహ్రూ "ఇంతకంటే ఉత్తమ పద్ధతుల ద్వారా తన ఆశయాన్ని సాధించాలని ప్రాయోపవేశం చేస్తున్న మహాశయుణ్ణి కోరుతున్నాను" అని అన్నారు. ఆంధ్ర రాష్ట్ర సాధనకు అన్నిమార్గాల ద్వారా ప్రయత్నించి, కుదరకనే చివరి ప్రయత్నంగా ఆమరణ నిరాహార దీక్ష కు దిగిన పొట్టి శ్రీరాములు కు అంతకంటే ఆచరించాల్సిన ఉత్తమ పద్ధతి ఏమిటో అప్పటి ప్రధాని నెహ్రూకే తెలియాలి. భాషాప్రయుక్త "భారత్ 2. 0" వెర్షన్ పట్ల ఆయనకు తీరని సందేహాలు ఉండి, దాని బదులు "ప్రస్తుత మద్రాసు" రాష్ట్రాన్నే కొనసాగిస్తే మేలు అని ఆయన బహుశా అనుకుని ఉంటారు. 1935లో మత ప్రాతిపదికన ప్రత్యేక నియోజకవర్గాలు ఏర్పాటుచేయడాన్ని ఉపేక్షించడంతో చీలిక పెరుగుతూ వచ్చి చివరకు దేశ విభజనకీ, తద్వార విపరీతమైన రక్తపాతానికి కారణమైందనీ, ఇప్పుడు మరో ప్రత్యేకత అయిన భాష ప్రాతిపదికను ఇప్పుడు అంగీకరిస్తే భారత దేశ ఐక్యతకు మరో సమస్యను తీసుకువచ్చినట్టు అవుతుందనీ "జేవీపీ కమిటీ" భావించింది. భాషాప్రయుక్త రాష్ట్రాల

ఏర్పాటు అధ్యయనం కోసం తాను ఏర్పాటు చేసిన "జేవీపీ కమిటీ" లో ఏకంగా అప్పటి ప్రధాని నెహ్రూ సభ్యుడిగా తనకు తాను చేరిపోవడంతో కమిటీ నివేదికను ఆయన హైజాక్ చేశారనే విమర్శలు వచ్చాయి. మద్రాసు లేకుండా ఆంధ్రరాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు డిసెంబర్ 19వ తేదీన లోక్‌సభలో ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ ప్రకటించారు. ఈ మేరకు వాంఛూ కమిటీని ఏర్పాటు చేశారు. మద్రాసు నగరాన్ని ఏకపక్షంగా ఆంధ్రా కు కాకుండా ముందుగా నిర్ణయం చెయ్యడంతో వాంఛూ కమిటీకి పెద్దగా పనిలేకుండా పోయింది. చివరికి 1953 అక్టోబర్ 1వ తేదీన కర్నూలు రాజధానిగా ఆంధ్ర రాష్ట్రం ఏర్పడింది.

హైదరాబాదు రాష్ట్రంలో తెలుగు మాట్లాడే ప్రాంతాలను విడదీసి ఆంధ్ర రాష్ట్రంతో కలిపి "ఆంధ్ర ప్రదేశ్" రాష్ట్రం ఏర్పాటు చేసినప్పుడు కూడా నెహ్రూ "ఇష్టం లేకపోతే ఎప్పుడు కావాలంటే అప్పుడు విడిపోవచ్చు" అని వ్యాఖ్యానించారు. పెళ్లి పెద్ద గా వచ్చిన వారు వధూవరులను ఆశీర్వదించి ఎవరైనా ఇలా దీవిస్తారా? 1952 లో మద్రాసును మనకు కాకుండా చేసిన అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి సి రాజగోపాలాచారి ని , ప్రధాని నెహ్రూను ప్రతినాయకులుగా చూపడం నా ఉద్దేశ్యం కాదు, కానీ మనలో ఐక్యత లోపించిన సమయంలో అవతలివారు మహా శక్తివంతులు అవుతారు, వారి నోటికి అదుపు ఉండదు అని చెప్పడానికి ఇదో ఉదాహరణ. శ్రీరాములు అంత్యక్రియల సందర్భంగా ఆంధ్ర కేసరి ప్రకాశం పంతులు సరిగ్గా ఇదే చెప్పారు. ఆంధ్ర పత్రిక తో ఆయన ఇలా అన్నారు. . "మనలో మనం తగువులాడుకుంటున్న సమయంలో ఆంధ్రరాష్ట్రం కోసం తన ప్రాణాలను బలిదానం చేసి, మనందరికీ ఒక గుణపాఠం నేర్పాడు శ్రీరాములు. స్వార్థంతో మనమంతా శ్రీరాములును దీక్ష విరమించవలసిందిగా కోరాం. అయితే, శ్రీరాములు ఒక ఆదర్శం కోసం చివరిదాకా దీక్షను కొనసాగించి, నిస్సంకోచంగా తన నిండు ప్రాణాలను అర్పించాడు" అని.

ఏది ఏమైనా చరిత్రను తిరిగరాయలేము, అందులో నుండి పాఠాలు నేర్చుకోవడమే మనం చెయ్యగలిగినది. "ఎవరో వస్తారని, ఏదో చేస్తారని, ఎదురు చూసి మోసపోకుమా, నిజము మరచి నిదురపోకుమా" అని "భూమి కోసం" సినిమాలో శ్రీ శ్రీ చెప్పినట్లు, మన అవసరాలను మనం గుర్తించి, ఐక్యంగా నడుంకట్టి మనం పోరాడకుండా – సి రాజగోపాలాచారి లేదా నెహ్రూ వంటివారు లేదా మరెవరో మన ఆకాంక్షలను గుర్తిస్తారని, అందుకు సాకారం చేసేందుకు వారు నిరంతరం పనిచేస్తారని ఆశిస్తే జరిగేది ఇదే, కొద్దిగా లోతుగా అధ్యయనం చేస్తే ఇప్పుడు కూడా మనకు ఈ ధోరణి కనబడుతుంది. ప్రస్తుత ఆంధ్ర రాష్ట్ర పరిస్థితి 1953 కొత్తగా రాష్ట్రం ఏర్పడిన రోజులతో పోలిస్తే పెద్దగా కంటే భిన్నంగా లేదు. సోదర తెలంగాణా రాష్ట్రం దూసుకుపోతుంటే, మనం మాత్రం మన ప్రస్థానం 1953లో ఎక్కడ మొదలుపెట్టామో తిరిగి అక్కడికే చేరుకున్నాం. కనీసం ఇప్పటినుండైనా జాగ్రత్త పడితే భావి తెలుగు తరాలకు స్ఫూర్తిని అందించినవాళ్ళం అవుతాం, కాదంటారా? నవంబర్ 1, ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం సందర్భంగా పాఠకులందరికీ శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

*వెంకట్ నాగం*

**(సంపాదకుడు – శాక్రమెంటో తెలుగు వెలుగు)**

## *ముఖచిత్రం వెనుక ముచ్చట్లు! – మహామహిమాన్వితుడు మహాదేవుడు! **G. S. S.** కళ్యాణి*




పరమేశ్వరుడు సర్వాంతర్యామి అనీ, ఆయన లేని అణువు ఈ సృష్టిలోనే లేదనీ వేదశాస్త్రాలు నొక్కి వక్కాణించి చెబుతున్నా, భక్తి మార్గంలోనే ఉంటూ కూడా భగవంతుడి ఉనికిని శంకించేవారు లేకపోలేదు. అటువంటివారి సంశయాన్ని పూర్తిగా తొలగించేందుకు ఆ శివుడు కొన్ని క్షేత్రాలలో తన మహిమలను సాధారణ జనులకు సైతం చూపిస్తూ, తను అంతటా కలడన్న సత్యాన్ని లోకానికి అర్థమయ్యేలా చెప్తూ ఉంటాడు. కార్తీక మాసం సందర్భంగా అటువంటి కొన్ని మహామహిమాన్వితమైన శైవ క్షేత్రాలను మనము స్మరణ చేసుకుందాము.

**శ్రీ కాళహస్తీశ్వరాలయం, శ్రీకాళహస్తి** : ఈ ఆలయం ఆంధ్రప్రదేశ్ లోని శ్రీకాళహస్తిలో ఉంది. ఇక్కడి శివలింగం పంచభూత స్థలాలలో ఒకటైన వాయు స్థల లింగం. ఇది స్వయంభూగా వెలిసిన లింగం. ఈ శివలింగం గాలి చొరవడలేని గర్భగుడిలో ఉంటుంది. కానీ శివలింగానికి పక్కన వెలిగించిన దీపం మాత్రం గాలివల్ల రెపరెపలాడుతున్నట్లు నిరంతరం కదలిక కలిగి ఉంటూ భక్తులను ఆశ్చర్యపరుస్తుంది. పంచభూతాలే ఆ శివుడని అనడానికి ఇది ఒక చక్కటి ఋజువు కదూ?!

**రుద్రకుండం, నైమిశారణ్యం** : రుద్రకుండం అనే ఈ చిన్న కొలను, ఉత్తరప్రదేశ్ లోని నైమిశారణ్యంలో రుద్రవట్ అనే ప్రదేశంలో ఉంది. ఈ కొలను అడుగున శివలింగం ఉందని అంటారు. బిల్వదళాలంటే శివుడికి ఎంతో ప్రీతి. సాధారణంగా ఏ ఆకైనా నీళ్ళల్లో పడినప్పుడు అది తేలుతుంది. కానీ రుద్రకుండంలో శివనామస్మరణ చేస్తూ విడిచిపెట్టిన బిల్వదళం నీళ్ళల్లో మునిగిపోతుంది! అలా మునిగిన ఆ బిల్వదళం నీటి అడుగున ఉన్న శివుడిని చేరుతుందిట. అంతేకాదు. ఇక్కడ మరొక విశేషం కూడా ఉంది. మనము జామకాయ, అరటిపండువంటి బరువైన పళ్ళను నీళ్లలో వేసినప్పుడు అవి నీళ్లలో మునిగిపోవడం సహజం. రుద్రకుండంలో ఏదైనా కోరికతో శివుడికోసం పళ్ళను విడిచిపెడితే, మొదట అవి మిగతా పళ్ళలాగా నీళ్ళల్లో మునిగిపోతాయి. అయితే కొద్దిసేపటి తర్వాత, భక్తులు కోరుకున్న కోరిక ఫలించేటట్లైతే, వేసిన రెండు పళ్ళల్లో ఒకటి మాత్రం నీటిపై తేలుతూ, అది వదిలిపెట్టిన వారికి శివుడి ప్రసాదంగా చేరుతుంది! ఈ మహాద్భుతాన్ని ఈ ప్రదేశానికి వెళ్లే ప్రతి భక్తుడూ చూసి తరించవచ్చు. సదరు మహత్యాన్ని చూసినప్పుడు భగవద్గీతలోని "పత్రం. . పుష్పం. . ఫలం. . తోయం. . " అన్న శ్లోకం మనకు గుర్తుకురాక మానదు!

**మాతంగేశ్వర ఆలయం, ఖజురహో** : మధ్యప్రదేశ్ లోని ఖజురాహోలో ఉన్న ఈ ఆలయంలోని శివలింగం యొక్క పొడవు ప్రతి ఏటా పెరుగుతూ ఉంటుంది. ఈ లింగాన్ని మాతంగ మహర్షి ప్రతిష్ఠ చేశారని అంటారు. భూమి పైనున్న లింగం ఎంత పెరుగుతుందో భూమి లోపలున్న లింగభాగం కూడా అంతే పెరగడం ఈ లింగానికున్న మరొక విశేషత. పరమాత్ముడు చైతన్య స్వరూపుడని అనడానికి ఇంతకన్నా మంచి నిదర్శనమేముంటుంది?!

**గవి గంగాధరేశ్వరుడు, బెంగళూరు** : కర్ణాటక రాష్ట్రంలోని బెంగళూరులో, ఒక గుహలో ఉన్న ఈ శివలింగానికి నెయ్యితో అభిషేకం చేస్తే అది వెన్నగా మారుతుంది. అలా మారడం భక్తులు ప్రత్యక్షంగా వీక్షించి, ఆ వెన్నను పరమేశ్వరుడి ప్రసాదంగా స్వీకరించవచ్చు. సహజప్రక్రియకు విరుద్ధంగా జరుగుతున్న ఈ వింత, ప్రకృతికీ పరమేశ్వరుడికీ మధ్యనున్న బంధానికి ఒక సంకేతం.

**శ్రీ మీనాక్షీ అగస్తీశ్వర ఆలయం, వాడపల్లె** : కృష్ణ మూసీనదుల సంగమస్థానంలో అగస్త్య మహాముని ప్రతిష్ఠించిన శివలింగం ఈ ఆలయంలో ఉంది. అసంపూర్ణంగా కనిపించే ఈ శివలింగం శిరోభాగంలో ఉన్న రెండు బిలాలలో నీళ్లు ఎల్లప్పుడూ నిండి ఉంటాయి. ఆ నీటిని తీసిన కొద్దిసేపట్లో ఆ స్థానంలో నీళ్లు మళ్ళీ వాటంతట అవే వచ్చేస్తూ ఉంటాయి. అయితే ఎట్టిపరిస్థితులలోనూ శివలింగంపైనుండీ నీళ్లు పొంగి పొర్లడం మాత్రం జరగదు. నదినుండీ 120 మీటర్ల దూరంలో ఉన్న శివలింగం శిరస్సుపై నిరంతరం గంగ ఉండటం నిజంగా ఆ గంగాధరుడి మహిమే!

ఇంతేకాక, రంగులు మారే శివలింగాలూ, కదిలే శివలింగం, శివుడి ఆభరణముగా దర్శనమిచ్చే నిజమైన నాగుపాములూ, పంచారామ క్షేత్రాలలోని అద్భుత మహిమలూ... ఒకటేమిటి? ఆ పరమేశ్వరుడి లీలలు అనంతం!! ద్వాదశజ్యోతిర్లింగాలను స్మరించినంత మాత్రాన తన భక్తులకు పుణ్యాన్ని ఇచ్చేటటువంటి భక్తవత్సలుడూ, భక్తసులభుడూ ఆ మహేశ్వరుడు. విశ్వవ్యాపి అయి అలరారుతున్న ఆ విశ్వనాథుడిని మన మనసులో నిత్యం ధ్యానిస్తూ, మనలోనూ మన చుట్టూ ఉన్న ప్రాణులలోనూ ఆ సర్వేశ్వరుడిని దర్శించుకునే ప్రయత్నం చేసి, ఆ భోళాశంకరుడి కరుణకు పాత్రులమవుదాం.

(ఈ వ్యాసానికి మూలం: అంతర్జాలంలో లభించిన సమాచారం)

★★★★★

# శాక్రమెంటో తెలుగు సంఘం కార్యక్రమాలు

అక్టోబర్ 1, 2022న శాక్రమెంటో తెలంగాణా సంఘం వారు నిర్వహించిన "బతుకమ్మ దసరా' సంబరాలకు టాగ్స్ సభ్యులు హాజరయ్యారు. శాక్రమెంటో నగరంలోని తెలుగువారి సమక్షంలో ఈ వేడుకలు ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరిగాయి. నాలుగు అడుగులఎత్తున తీర్చిదిద్దిన "టాగ్స్ " బ్రతుకమ్మ ప్రత్యేక ఆకర్షణగా నిలిచి ఆహుతులని ఎంతగానో ఆకర్షించింది. తెలంగాణా సంస్కృతికి గరవేకారణమైన బతుకమ్మ అలంకరణ, పాటలు, ఆటలతో ప్రాంగణంలో పండగ కాంతులు పంచాయి. శాక్రమెంటో పరిసర ప్రాంతాలనుండి నుంచి వేలాది మంది తెలుగువారు ఈ కార్యక్రమానికి తరలి వచారు. స్వయంగా తాము తయారు చేసిన బతుకమ్మలతో ఆడపడుచులు ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. రక రకాల పూలతో సర్వాంగసుందరమైన బతుకమ్మ అలంకరణలు అందర్నీ విశేషంగా ఆకర్షించాయి.

**శాక్రమెంటో బతుకమ్మ చిత్ర మాలిక**




TAGS


TAGS


TAG


TAG

# టాగ్స్ జనవరి 2022 సంక్రాంతి సంబరాలు

టాగ్స్ జనవరి 2023 సంక్రాంతి సంబరాల సన్నాహాలు ప్రారంభం అయ్యాయి. ఈ సందర్భంగా టాగ్స్ క్రికెట్ టోర్నమెంట్ మరియు పెద్దలు పిల్లలకు అనేక ఆటల పోటీలు తలపెట్టింది. టాగ్స్ జనవరి 2023 కు గాను సంక్రాంతి సంబరాలు కు వేదిక శాక్రమెంటో శివారు నగరమైన ఫాల్సం లో ఉన్న ఫాల్సం హై స్కూలు థియేటర్ ను ఎంపిక చేయడమైనది. ఈ సందర్భంగా వేదికపై ప్రదర్శనకు పిల్లలు పెద్దల నుండి సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనడానికి నమోదు చేయించుకోవలసినదిగా టాగ్స్ కోరింది. కార్యకర్త గా ఆసక్తిగలవారు కూడా క్రింది ఫారం పూర్తి చేసి నమోదు చేయించుకోవలసినదిగా టాగ్స్ విజ్ఞప్తి చేసింది.

**టాగ్స్ జనవరి 2023 సంక్రాంతి సంబరాల సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనడానికి నమోదు చేసుకోవాల్సిన లంకె :**

http://sactelugu. org/registration/

**టాగ్స్ జనవరి 2023 సంక్రాంతి సంబరాలలో కార్యకర్త గా సేవ అందించడానికి నమోదు చేసుకోవాల్సిన లంకె :**

https://form. jotform. com/sactags/Volunteerregistration

**టాగ్స్ జనవరి 2023 సంక్రాంతి సంబరాల సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొనడానికి నమోదు చేసుకోవాల్సిన లంకె :**

https://sactags. wufoo. com/forms/tags-cricket-cup-registration-form2022/





గ్రేటర్ శాక్రమెంటో తెలుగు సంఘం
TELUGU ASSOCIATION OF GREATER SACRAMENTO
A 501(C)(3) Certified Non-Profit Organization: Federal Tax ID: 92-0189840
www.sactelugu.org
TAGS SPORTS EVENTS
CHESS, CARROMS & PAINTING
DATE :
NOV 12TH, 2022 10 AM ONWARDS
VENUE:
511 SIBLEY ST, FOLSOM, CA 95630
SHREYUS
INDIAN SUPERMARKET
DevRabbit
Smart IT Delivered
Shankar Reddy Pathi
Realtor & Loan Officer
916 390 2169
Ram Busam
214-597-8346
916-888-1579
Realtor® & Loan Officer
SunshineRealtyMortgage@gmail.com
Details and registration link: https://sactelugu.org/registration
Contact: sactags@gmail.com
https:/sactelugu.org/
https://facebook.com/sactelugu

# TAGS Sports Event – Cricket Tournament




This year 12 Teams from different age groups are participating in the Cricket Tournament. Registrations for sports events already been closed, but we invite all TAGS families to these sports events. Please share this information with your friends who might be interested in Cricket for their kids. This will be good opportunity to meet with coaches and community.

**TAGS Cricket Tournament Date: Nov-5-2022, Saturday. 8:30AM Onwards.**

**Place: Andy Morin Sports Complex, 66 Clarksville Rd, Folsom, CA 95630**



గ్రేటర్ శాక్రమెంటో తెలుగు సంఘం
TELUGU ASSOCIATION OF GREATER SACRAMENTO
A 501(C)(3) Certified Non-Profit Organization: Federal Tax ID: 92-0189840
www.sactelugu.org
TAGS SPORTS EVENTS
COMING SOON
BADMINTON
TABLE TENNIS
CHESS
CARROMS
Dates: Oct/Nov/Dec 2022.
STAY TUNED FOR DETAILS!!

# టాగ్స్ కమిటీలలో పాలు పంచుకునే సదవకాశం

# Opportunities in TAGS Committees

Since TAGS' inception in the year 2003, TAGS has been dedicated to promoting Telugu Language and Culture in Greater Sacramento. There are many opportunities in TAGS for those who are interested in serving the Telugu community in and around Greater Sacramento. Please contact TAGS President or Chairman at sactags@gmail. com to find out about upcoming opportunities in TAGS Committees. TAGS welcomes Youth Volunteers from Middle Schools & High Schools across greater Sacramento.

We sincerely thank all TAGS Volunteers for all their hard work & extraordinary services. TAGS looks forward to their continued help & support in all our future events and projects.

Please join us in congratulating all the TAGS Volunteers and request TAGS members & Friends to extend your support and cooperation to the TAGS team for the better management of the organization and service to our community in Greater Sacramento.

Let's all work together and build a strong Telugu community!!



# టాగ్స్ 2022 కార్యక్రమాల ఫోటోలు, వీడియోలు

**టాగ్స్ 2022 కార్యక్రమాల ఫోటోలు, వీడియోల వీక్షణకు ఈ క్రింది లంకెలను ఉపయోగించండి:**

https://www. facebook. com/SacTelugu/photos_stream

https://www. facebook. com/SacTelugu



# కార్యకర్తల నియామకం




కార్యకర్తలు లేని స్వచ్ఛంద సంస్థ ఊహించడం కష్టం, టాగ్స్ అందుకు మినహాయింపు కాదు. సంక్రాంతి 2020 పండుగ సంబరాల సందర్భం గా ఫాల్సం హై స్కూల్ థియేటర్ కు విచ్చేసిన 1500 కి పైగా అతిధులకు స్వాగత సత్కారాలు, బ్యాక్ స్టేజి మరియు భోజన తదితర కార్యక్రమాలను సమన్వయం చెయ్యడానికి వంద మందికి పైగా టాగ్స్ కార్యకర్తలు సేవలు అందించారు. జనవరి 2021 న శ్రీనివాస కళ్యాణ కార్యక్రమంలో అనేకమంది కార్యకర్తలు చేయి చేయి కలిపారు. పూర్తి సమయ కార్యకర్తల నియామకం ద్వారా 2022 లో తలపెట్టిన కార్యక్రమాల సన్నాహాల పని వేగాన్ని పెంచేందుకు టాగ్స్ విశేషంగా కృషి చేస్తోంది. టాగ్స్ కార్యకర్త గా బాధ్యతలు స్వీకరించడానికి ఆసక్తి ఉన్న హైస్కూల్ విద్యార్థులు, పెద్దలు sactags@gmail. com ఈమెయిల్ లో సంప్రదించాలని కార్యవర్గ సభ్యులు విజ్ఞప్తి చేసారు. మీరు లేదా మీ పిల్లలు టాగ్స్ కు కార్యకర్తగా (లేదా యువ కార్యకర్తగా) సహాయ సహకారాలు అందించాలంటే ఈరోజే మాకు ఈమెయిలు చెయ్యండి.



# టాగ్స్ కార్యక్రమాల సమాచారం నమోదు కొరకు.

2022 వ సంవత్సరానికి టాగ్స్ చేపట్టబోయే సాంస్కృతిక కార్యక్రమాలకు సంబంధించి మరిన్ని వివరాలను తెలుసుకోవాలనుకునేవారు http://www. sactelugu. org లేదా https://www. facebook. com/SacTelugu ను సందర్శించాలని లేదా sactags@gmail. com కు ఈమెయిలు లో సంప్రదించాలని TAGS కార్యనిర్వాహక సభ్యులు కోరారు. టాగ్స్ చేపట్టబోయే కార్యక్రమాలకు సంబంధించి మరిన్ని వివరాలు మీ ఈమెయిలు కు అందాలంటే ఈరోజే టాగ్స్ న్యూస్ లెటర్ కు మీపేరు ఈ లంకె ద్వారా నమోదు చేసుకోవలసినదిగా మనవి: https://tinyurl. com/jointags.



# విరాళాలకు విజ్ఞప్తి



## TELUGU ASSOCIATION OF GREATER SACRAMENTO (TAGS)

A 501(c)(3) Non-Profit Organization – Federal Tax Id: 92-0189840

### Donor Pledge Form

*Please complete your contact information below check all that applies:*

Donor(s) Name: ______________________________

Address: ______________________________

Phone: ____________________ Email: ____________________

Signature: ____________________ Date: ____________________

**A GIFT OF SUPPORT**

☐ I enclose a check for $____________, payable to TAGS

☐ I Pledge a gift of $____________, payable on or before __________

**Please put my gift toward:**

☐ General Support of TAGS Mission

☐ Education Fund

☐ TAGS Katha Kavita Contest

☐ Other or Split between:
____________ &
____________________

**Other Directions:**

☐ My employer participates in the matching gift program
Name of Employer:
____________________

☐ I would like this donation to be anonymous.

☐ (Optional) My donation is in memory of: ______________
Please send an acknowledgement to
Name: ______________
Address: ______________

**A GIFT OF YOUR TALENTS & TIME**

I would like to volunteer my time to help by offering the following skills:

☐ Organizing ☐ Fundraising ☐ Marketing ☐ Other: ______

**Please write check on the name of TAGS and mail to:**

**TAGS, Post Box: 1666, Folsom, California 95763**

Now you can donate to TAGS online here: **https://tinyurl.com/donatetags**

*** Thank you ***

**Website:** http://www.sactelugu.org
**Facebook:** https://www.facebook.com/SacTelugu

**గ్రేటర్ శాక్రమెంటో తెలుగు సంఘం**

**TELUGU ASSOCIATION OF GREATER SACRAMENTO**

A 501(C)(3) Certified Non-Profit Organization; Federal Tax ID: 92-0189840

# రచనలకు ఆహ్వానం!

టాగ్స్ ప్రచురించే శాక్రమెంటో తెలుగు వెలుగు సమాచార పత్రిక – ప్రతి నెల వెలువడే పత్రిక. మీ కథలు, కవితలు, మీరు సందర్శించిన ప్రాంతాల విశేషాలు, చిత్రాలు, వ్యాసాలు, పుస్తక పరిచయం, జోక్స్, స్థానిక తెలుగు కుటుంబాలు లేదా వారి పిల్లల ప్రతిభా పాటవాల గురించి మాకు తెలియజేయాలనుకొంటే http://lekhini. org ను లేదా ఆన్‌లైన్‌లో Google ఇన్‌పుట్ సాధనంను https://www. google. com/intl/te/inputtools/try/ ఉపయోగించి తెలుగులో, లేదా ఇంగ్లీష్ లో టైపు చేసి మాకు పంపండి. మీ ఆర్టికల్స్ పంపవలసిన ఈమెయిల్: telugusac@yahoo. com. పిల్లలు వేసిన బొమ్మలను ఫోటో తీసి మాకు పంపవచ్చు. ఆపై శాక్రమెంటో తెలుగు వెలుగు సంచికల్లో వాటిని పరిశీలించి ప్రచురించే బాధ్యత మాదేనని సవినయంగా మీకు మనవి చేస్తున్నాము. "శాక్రమెంటో తెలుగు వెలుగు" పత్రిక లోని రచనల సర్వహక్కులూ ఆయా రచయితలకూ, రచయిత్రులకూ మాత్రమే చెందుతాయి. రచనలలోని అంశాలకూ, అభిప్రాయాలకూ, అచ్చుతప్పులకూ తత్సంబంధిత రచయిత/రచయిత్రులదే బాధ్యత అని గమనించగలరు.

ఈ నవంబర్ సంచిక కాపీ, మరియు పూర్వ సంచికలు ఈ లంకె లో ఉంచబడ్డాయి: http://sactelugu. org/tags-patrika. శాక్రమెంటో తెలుగు వెలుగు సంచిక మీ ఈమెయిలుకు ఠంచనుగా అందాలంటే, ఈరోజే టాగ్స్ న్యూస్ లెటర్ కు ఈ లంకె ద్వారా నమోదు చేసుకోవలసినదిగా మనవి: https://tinyurl. com/jointags.

ధన్యవాదాలు!

"శాక్రమెంటో తెలుగు వెలుగు" పత్రిక సంపాదక బృందం.



గ్రేటర్ శాక్రమెంటో తెలుగు సంఘం

TELUGU ASSOCIATION OF GREATER SACRAMENTO

A 501(C)(3) Certified Non-Profit Organization; Federal Tax ID: 92-0189840

# ధారావాహికలు



# అన్నాచెల్లెలి గట్టు – 8వ బిట్టు

**కలికి (వెంపటి హేమ – భారత్)**

ఆ పున్నమినాటి పండువెన్నెలలో – ఏదో ఆలోచనలో ఉండి, చెక్కిలికి చెయ్యి చేర్చుకుని ఆకాశం వంక చూస్తూ, శిల్పులు చెక్కిన శిలావిగ్రహంలా బట్టలుతికే రాయిమీద కదులూ మెదులూ లేకుండా కూర్చుని ఉన్న కన్నయ్య కనిపించాడు ఎల్లమ్మకి. కొడుకును చూడగానే ఎల్లమ్మకు కడంటిపోయిన ప్రాణం లేచివచ్చింది. ఒక్క ఉదుటున అతని దగ్గరకు నడిచింది. కొడుకు దిగులేమిటో ఆమెకు తెలుసు. దానికి పరిహారమేమిటో కూడా ఆమెకు తెలుసు. కానీ అలా జరగాలంటే, దానికి కాలం,కర్మమ్ కలిసిరావాలికదా — అనుకుంది ఆమె. కన్నయ్య ఇంకా బారెడు దూరంలో ఉండగానే, ప్రేమ ఉట్టిపడేలా ఎలుగెత్తి, "కన్నయ్యా!" అని పిలిచింది. ఎటూకాని ఇటువంటి వేళలో తనని పిలిచేది ఎవరో వెంటనే గుర్తించలేక, ఉలికిపడ్డాడు కన్నయ్య. ,

అంతలో ఎల్లమ్మ దగరగా వచ్చి, కొడుకు బుజమ్ మీద చెయ్యేసి, "ఇదేందిరా, ఈడ కూకుండిపోయావు" అని అడిగింది. ఆమె కంఠస్వరంలో ధ్వనించిన ఆర్తి సూటిగా అతని హృదయాన్ని తాకింది.

"సందమాటేల ఏదో కూంతంత తిని, పిసరంత నల్లమందు మింగి, ఒళ్ళు తెలియకుండా నిద్దరోయి, మళ్లీ నాను ఏటకి బయలెల్లే ముందు లేపితేగాని లెగవని అమ్మకి, ఇయ్యేలిలా – ఇంకా శానా రేత్తిరి ఉండగానే మెలకువ వచ్చినా దంటే, ఆయమ్మ తలలోకూడా ఏయో సముద్దరాలు ఉబికి ఉప్పెనౌతున్నాయని అర్దం సేసుకోవచ్చు" అనుకున్నాడు కన్నయ్య కలవెళ పడుతూ.

ఆప్యాయంగా తల్లీమీద వాలి, "అమ్మా" అంటూ ఆర్తిగా పిలిచాడు. ఎల్లమ్మ కొడుకుని దగ్గరగా తీసుకుని, అతని జబ్బకు కట్టిన తాయెత్తుని తడుముతూ, " ఎంత సిక్కిపోయినావురా కొడకా! నా కసలు బుద్దిలేదు, పదిరూపాయిలకు మొగం జూసుకుని శాన్నాళ్ళు ఆలీసమ్ శేసాను. దేవుడమ్మ నన్ను బాగా సీవాట్లేసిందిలే, "నువ్వో ఎర్రి నాపసానివి కాపోతే ఏంటీ, ఇంతాలీసెమ్ శేసావు? నీ కొడుకు తొక్కుడు తొక్కి శాన్నాళ్ళైనాది. ఇంకొన్ని రోజులు గీని ఆలీశమ్ సేసివుంటే గోరమైపోయీది, తిప్పికొట్టడం ఇక నా వొల్లనయ్యేదికాదు. నీ గేశారమ్ బావుండి ఇప్పుడైనా వొచ్చావు" అని ఆమెయిని కూకలేసిందిరా! ఒక్కగానొక్క బిడ్డడివి, ఏంటయ్యాదో ఏమో! ఇప్పటికైనా ఎల్లాగనక సరిపోయింది. " అలా అంటూన్నప్పుడు ఎల్లమ్మ కంఠం దుఃఖంతో ఒణికింది.

తల్లికి తనపై నున్న ప్రేమ, ఆమె తనకోసం పడుతున్న ఆరాటం కన్నయ్య మనసును కుదిపేసింది. తనింతవరకు తన బాధను గురించే ఆలోచిస్తున్నాడుగానీ, తనతల్లి పడుతున్న బాధను గురించి ఆలోచించడంలేదు – అలా అనుకూనీసరికి అతనికి ఒక్కసారిగా ఏడుపు పొంగివచ్చింది. " అమ్మా! నేను శానా పెద్ద తప్పు సేశానమ్మా. . . ఎంతసేపూనా యిసయమే ఆలోసించానేగాని, నువ్వు పడుతున్న బాదను గురించి ఆలోసించనే లేదమ్మా! నా నేడిస్తే నువ్వు ఏడుస్తావు, నాను నవ్వితే

నువ్వు నవ్వుతావు. నీ ప్రేణాలన్నీ నామీనే ఎట్టుకుని బతుకుతున్నావు. నాకే గేనమ్ లేకపోయిందమ్మా , నన్ను ఛమించమ్మా, ఛమించు" అంటూ నేలమీదికంతా జారి తల్లి కాళ్ళు పట్టుకున్నాడు కన్నయ్య.

" మన మద్దెన ఛమించడాలేంట్రా ఆబ్బయా! నా నీ్న అమ్మనుగానా" అంటూ, మనసంతా నిండిన ప్రేమతో ఎల్లమ్మ కొడుకుని లేవదీసుకుని, తన మంచం దగ్గరకి నడిపించుకుని పోయింది. ఇద్దరూ మంచం మీద కూర్చున్నారు.

కొంతసేపు ఇద్దరూ ఏమీ మాటాడుకోకుండా ఉండిపోయారు. కొంతసేపయ్యాక ముందుగా ఎల్లమ్మే మాటాడింది. "కన్నయ్యా! నీ బాద నాకు తెలుసురా. . . ఎన్నాళ్లిలా ఒంటిగా ఉంటావురా! లచ్చిమి సెప్పింది, ఆళ్ళ పింతల్లి కూతురు పెళ్లికున్నాదంట. ఆళ్ళకి ఓలి మరీ అంతసేటు నిక్కచ్చేం కాదంట! శాత్తరానికి రెండో, మూడో వందలిత్తే శానంట. "దగ్గరలో ఉన్న మూర్తానికే పెళ్లి జరిపించేద్దారి" అందిరా లచ్చిమి. ఓలికని దాసిన సొమ్ము ఏపాటుందో ఓపాలి లెక్కేసి సూడు, పిల్లని సూసొద్దారి. అన్నీ సరిపోతే అప్పటికప్పుడు పసువూకుంకా లుచ్చేసుకుందారి. ఇక ఆలీసమ్ వద్దు, ఏటంటావు" అని అడిగింది ఎల్లమ్మ. కన్నయ్యకు ఏంమాటాడాలో తోచక తల వాల్చుకుని ఉండిపోయాడు. మళ్ళీ ఎల్లమ్మే అందుకుంది, " ఈ తలికే ఊళ్ళో అంతా బుగ్గలు నొక్కుకుంటున్నారు, "ఇంకా ఎన్నాల్లే అప్పా! కీళ్లనెప్పులతో నీకీ తగులాటమ్? కోడలు నట్టింట కాలెడితే నీకీ ఇరకాటబ్బతుకు తప్పుద్ది గందా! నిన్నది కూకోమెట్టి, ఎచ్చెచ్చని కూడు ఇస్తరిలో ఎట్టదా ఏంటీ" అంటన్నారు. రోజురోజుకీ నాను కూకున్నసోటినుండి లేగలేకపోతున్నాను. నువ్వు "సై" అంటేశాను లచ్చిమి ఆళ్ళకు కబురెడతానంది. ఏటంటావు?"

ఇబ్బందిగా కదిలాడు కన్నయ్య, "అమ్మా! ఈ జలమలో నాకు మనువాశ తీరదే! అది నా నొసట రాయలేదు ఆ బగమంతుడు. నన్నొగ్గెయ్యమ్మా, మనువు కావాలనుకుంటే నాను మరో జనమమెత్తాల్సిందే!"

ఎల్లమ్మ నొచ్చుకుంది, " అదేంట్రా బుల్లోడా! అయ్యేమ్ ఊసులు? అలా అరిపేద ఊసులు సెప్పడానికి నీకేం తక్కువంట! నీకాడ అయిదారొందలుంటే సాను, లచ్చనంగా నీ పెల్లైపోద్ది. నికార్సయిన పిల్లను పెళ్లాడిన మొగోడికి ఆయుస్సు, అదురుట్టమూకూడా సక్కగా పెరుగుతాయి. తెగింపుగా కెరటాలకు ఎదురెల్లి, సముద్దరమ్ మీన ఏటసేసీ మొగోన్ని కాపాడి, ఒడ్డుకు సేర్చేది, మంచి మూర్తంలో పెల్లాం మెడలో కట్టిన పసుపుతాడేరా! అసలు – నీమీన ప్రేణాలన్నీ ఎట్టుకుని, ఒడ్డున ఒక మణిసి నీకోసం ఎదురుకాపులు కాస్తా ఉందంటే, ఆ ఆలోశన సముద్దరం మీనున్న నీకు ఎంత సత్తువ నిస్తాదో ఎరికేనా? ఆ సూపులే ఆపదవచ్చినప్పుడు ఇంటికి దారి సూపిస్తాయి. ఎరుక సేసుకుంటే – నీ భారియా మెడలో నువు కట్టిన తాళిబొట్టే నీకు శీరామరచ్చొద్ది. ఒప్పుకోరా, నువ్వు "సరే" అన్నావని లచ్చిమికి సేవితే ఎంటనే లచ్చిమి ఆళ్ళకి కాబూరెడతాది. "

"నువు సెప్పిందంతా బావుం దమ్మా! కానీ, ఇప్పుడు మనకాడ అయిదొందలు కాదుగదా, ఐదు రూపాయిలు కూడా లేవు. కరుసైపోయాయి. "

నిర్ఘాంతపోయింది ఎల్లమ్మ. అప్రయత్నంగా ఆమె కంఠం పెరిగింది. "ఏందిర అబ్బయా! నీ పెళ్ళికోసమని కట్టపడి నోరుకట్టుకుని, పైసాపైసా కూడబెట్టి దాసిన సొమ్మురా అది! ఎలా కరుసైనాది?"

"ఇస్! గట్టిగా అరవబోకే, ఆయమ్మ లేగిసిందంటే బాగోదు. ఇనుకో , సెవుతా – ఆసుపత్తిరోళ్ళు, మీరు తెచ్చిన పేసంటు సావుబతుకుల మద్దెనుంది, ఖరీదైన మందులు పడితేగాని బతకదు, అయి మాకాడలేవు , మీరు కొనితెస్తే మేం వైద్యం సేత్తాము – అన్నారు. రకతం శానా పోయిందన్నారు. రకతమ్ కూడా కొనాల్సొచ్చింది. ఒక మణిసి ప్రేణమ్ ముక్యిమా , డబ్బు ముక్యిమా — నువ్వు సెప్పు " అని ఎదురడిగాడు తల్లిని కన్నయ్య.

తెల్లబోయింది ఎల్లమ్మ. కొడుకు ప్రశ్నకు ఔననీ, కాదనీ — ఏమీ చెప్పకుండా, "అసలు నువ్వా ఆసుపత్తిరికి ఎందుకెల్లేవురా? ఇంతమందుండగా నీకెందుకురా ఈ లేనిపోని తగులాటమ్? ఇగ శివరిమాట ఏంటంటే – నా మొగానికి కోడల్ని కళ్ల జూసుకునే రాత రాసిలేదు, అది అంతే" అంటూ ఏడవసాగింది.

"అసలా ఆసుపత్తిరికి ఎందుకెల్లేవురా" అని అడుగుతున్న తల్లి మాటకు కన్నయ్య ఏమని జవాబు చెప్పగలడు? "ఆ అమ్మని బతికించి పున్నెంగట్టుకో కన్నయ్యా, ఆ పున్నెం మనిద్దరినీ మళ్ళీ జలమలోనైనా కలుపుద్దేమో" అన్న చుక్క ఆశ గురించి తాను ఎవరికి చెప్పగలడు! చుక్క ఇచ్చిన పిడతలోని డబ్బు చాలకపోతే, ఓలికని తను దాచివుంచిన డబ్బుకూడా ఖర్చుపెట్టక తప్పలేదు. చుక్క తనది కానప్పుడు తనకింక మనువెందుకులే — అనుకుని దాచిన డబ్బంతా ఖర్చు చేసేశాడు కన్నయ్య. ఆమె బ్రతికినందుకు సంతోషించాడు. కానీ ఇప్పుడిలా తను ఇరకాటంలో పడతాడని అనుకోలేదు. తన తల్లి కోరిక తీర్చాలంటే తనకు డబ్బు కావాలి. కానీ, ఎలా?

ఇదంతా తను తల్లికి చెప్పినా ప్రయోజనం లేదు. ఆమె అర్థం చేసుకోలేదు. ఆమెకు ఒక తియ్యని మాట చెప్పి, ఓదార్చాలి! ఈ రోజిలా గడిస్తే చాలు, రేపటిసంగతి రేపు ఆలోచించుకోవచ్చు – అనుకున్నాడు కన్నయ్య. "అమ్మా! నువ్వు మరీ అంత ఇదవ్వబాకే. సేసిన పున్నెం ఎప్పుడూ ఉత్తినేపోదు. ఓపాలి జరిగిపోయినది మళ్ళీ ఎనక్కిరాదు. నువ్విలా గోలసేత్తే ఆ యమ్మ లెగుస్తాది. మన ఊసులు ఆ యమ్మ గీని విన్నాదంటే, మనసు కట్టపెట్టుకుంటాది. మరో రెన్నాళ్ళు పోతే ఆ యమ్మ ఆళ్ళింటికి ఎలిపోద్ది, సెడ్డమాటే మిగిలిపోద్ది. నువ్వింక నిదరోయే అమ్మా! తొందరగానే నే నీ్నకో కోడల్ని అట్టుకొత్తాగా" అన్నాడు కన్నయ్య బెల్లింపుగా.

"నువ్వు సేసిన పున్నెం నిన్నెలా కాపాడుద్దో ఆ బగమంతుడికే తెలియాల" అంది ఎల్లమ్మ విరక్తిగా. కన్నయ్య ఏమీ మాట్లాడలేదు. ఎల్లమ్మ నిస్త్రాణగా మంచం మీద పడుకుండిపోయింది. మనసులోని బాధను సంబాళించుకోలేక సణుగుతూ, గొణుగుతూ, ముక్కుతూ మూల్లుగుతూ కాసేపు అటూ ఇటూ దొల్లి నెమ్మదిగా నిద్రలోకి జారుకుంది ఎల్లమ్మ. కాసేపట్లో సన్నగా గుర్రు మొదలయ్యింది. తల్లిని సద్ది, సరిగాపడుకోబెట్టి, దుప్పటీకప్పాడు కన్నయ్య. అతనికింక నిద్రపోవాలనిపించలేడు. నెమ్మదిగా సముద్రంవయిపుగా నడవడం మొదలుపెట్టాడు.

ఆరోజు పూర్ణిమ కావడంతో, సముద్రపుటలలకు హుషారు హెచ్చింది. చంద్రుని అందుకోడానికన్నట్లు ఆకాశపుటెత్తుకి లేచే ప్రయత్నంలో ఉన్నాయవి. తరగల వంచల్లో ఉన్న తుంపురులు ఆ వెన్నెలవెలుగులో వెండి రంగులో మెరుస్తున్నాయి. సముద్రం ఎన్ని చమత్కారాలు చేసినా, అందకుండా ఎత్తుగా ఉండి, విజయ్యగర్వంతో నవ్వుతూన్నట్లుగా వెండి వెన్నెలలు

కురిపిస్తున్నాడు చందమామ. . ఆ సుధాపూరంలో ఓలలాడుతూ పరవశించిపోతోంది ప్రకృతి. మత్తుగా వీస్తోంది సముద్రపు గాలి. మనోహరంగా ఉండి వాతావరణం. కానీ అవేమీ పట్టించుకునే స్థితిలో లేడు కన్నయ్య. కడుపులో బడబాగ్నిని దాచుకుని కూడా ఈ సముద్రo ఇంతిలా హాయిగా ఎగిరెగిరి పడుతూ సంతోషంగా ఉన్నట్లు కనిపిస్తోందే, దానికి అదెలా సాధ్యపడుతోందీ అని ఆలోచిస్తూ, సముద్రంలోని తరగల్నీ, వాటిపై తేలే నురగల్నీ చూస్తూ అక్కడున్న బండరాయి మీద కూర్చున్నాడు కన్నయ్య. అంతలో "క్వాక్" మని కేకపెడుతూ  నారాయణ పక్షి(heron) ఒకటి అతని తల పైనుండి ఎగిరిపోయింది. దూరంగా ఉన్న పొలాల్లోనుండి నక్కల ఊళాలు వినిపిస్తున్నాయి. శల్యూష సమయం దగ్గరపడినడానికి గుర్తుగా గాలి చల్లబడింది. అంతలో ఆకాశంలో బ్రాహ్మీముహూర్తాన్ని సూచిస్తూ ఒక అలౌకికకాంతి పుట్టింది. వెన్నెల మరింత వెల్లనయ్యింది. అంతవరకు స్పష్టాస్పష్టంగా ఉన్న వస్తువులుకూడా స్పష్టంగా కనిపించ సాగాయి.

నిద్రపట్టక మెలకువగా ఉన్న రాధమ్మ తల్లీ కొడుకుల సంభాషణ మొత్తం వింది. ఆమెకు పరిస్థితి అంతా అర్థమయ్యింది.  కన్నయ్య పెళ్ళికని దాచిన డబ్బు మొత్తం తన వైద్యానికి ఖర్చైపోయింది — అని ఆమె అర్థం చేసుకుంది. మళ్ళీ అంత డబ్బు సంపాదిస్తేగాని కన్నయ్యకి పెళ్ళి జరగదు. కానీ అంత సంపాదించడానికి ఎంతకాలం పడుతుందో! అంతవరకూ ముసలి ఎల్లమ్మ ఆశ తీరే దారి లేదుకదా - అనుకుంది ఆమె మనసులో. కానీ తానిప్పుడున్న స్థితిలో వాళ్ళకి తనే విధంగా సహాయపడగలదు? ఆలోచనలో పడింది ఆమె.

పంచలో పడుకున్న ఎల్లమ్మ గుర్రు తమాషాగా వినిపిస్తోంది.  రాధమ్మ మెల్లగా పక్కమీదనుండి లేచింది. తలుపు ఓరవాకిలిగా చేసి తొంగిచూసింది. దూరంగా సముద్రం వైపుకి వెడుతున్న కన్నయ్య కనిపించాడు. భయంతో ఒణికింది ఆమె.

" కన్నయ్య సముద్రంలో పడి ఆత్మహత్య చేసుకోబోతున్నాడా ఏమిటి" అన్న ఆలోచన వచ్చీ సరికి ఆమె నిలువునా నీరుకారిపోయింది. "వీల్లేదు, ఒక్కనాటికి అలా జరగడానికి వీల్లేదు" అనుకుంటూ మనసులోనే ఆక్రోశించింది ఆమె. నెమ్మదిగా తడిక తలుపు తెరుచుకుని, తానూ పరుగులాంటి నడకతో కన్నయ్యని అనుసరించింది.

వెన్నెల వెలుగులో వెండిలా మెరిసే అలలతో అందంగా, బహు సందడిగా ఉంది ఆ జలనిధి! అల్లంత దూరాన సముద్రపుటలలపై తేలుతూ నిద్రపోతోంది ఒక పక్షిగుంపు. పవలంతా అలలపై ఎగురుతూ, నీటిపై వాలుతూ చేపలను  వేటాడి పొట్టలు నింపుకుని, రాత్రి అయ్యాక ఆ అలలపైనే వాలి ఉయ్యాలలూగుతూ  నిద్రిస్తాయి ఆ పిట్టలు. గాఢనిద్రలో ఉన్న ఆ పక్షులగుంపు అకస్మాత్తుగా ఎందుకనో అలజడిపడి, ఒక్కసారిగా గాల్లోకి లేచాయి. నీటిలో తపతపా రెక్కలు కొట్టుకుంటున్న చప్పుడు వినిపించి అంతలోనే సద్దుమణిగిపోయింది. ఏదో పెద్దచేప వచ్చి పక్షినిపట్టి ఫలహారం చేసేసింది కాబోలు! మృత్యువునుండి తప్పించుకోడానికి గాలిలోకి లేచిన పక్షుల గుంపు మళ్ళీ నీటిమీద వాలి, స్థిమితపడి అంతలోనే నిద్రపోయాయి. క్షణం క్రితమే తమ గుంపులోని ఒక జీవి దుర్మరణం పాలయ్యిందన్న స్పృహే లేదు వాటికి! జంతువులు, పక్షులు కేవలం  వర్తమాన కాలాన్ని మాత్రమే పట్టించుకుంటాయి. జీవరాశులన్నిటిలోనూ మనిషి ఒక్కడే భూతభవిష్యద్వర్తమానకాలాల్ని మూడింటినీ శోధించి, పద్ధతిగా బ్రతకాలని చూస్తాడు. అందుకే మనిషి బ్రతుకులో ప్రశాంతత తక్కువ. మనిషికి మనసే తీరని శిక్ష — అన్నారు అందుకే!

వాతావరణం ప్రశాంతంగా, చల్లగా ఉన్నా కన్నయ్య మనసుమాత్రం పరిపరి విధాలైన ఆలోచనలతో కల్లోలిత సాగరంలా ఉంది. అతని ఆలోచన, రాధమ్మ మీదకు పోయింది, "ఆ యమ్మ సముద్దరంలో తేలివచ్చిందంటే , ఇంటోవోళ్ళతో ఇరోదమొచ్చి కావాలని సముద్దరంలో పడ్డాదో, లేక పగోళ్ళెవరైనా తలమీదకొట్టి, మైకంలోఉన్న మణిసిని సముద్దరంలో ఇసిరి పారేశారో! పాపం, ఎనకటి బతుకు పూర్తిగా మరిసిపోయినాది! ఇప్పుడామె నెక్కడ దిగవిడిసిరావాలో ఏమో. ఇక్కడే ఉండిపోవాలంటే ఎలా వీలౌద్ది! గొప్ప సిక్కొచ్చిపడ్డాదే. . . " అనుకున్నాడు దిగులుగా. అంతలో మనసు మరోవైపుకి పోయింది. . .

తానూ ఇప్పుడు కష్టంలోనే ఉన్నాడు. తన ప్రాణానికి ప్రాణమైన చుక్క ఇప్పుడు పరాయివాడి భార్య! పరాయివాడి పెళ్ళాం చెల్లెలితో సమానంట! అదంతా తలుచుకుంటే ఎవరికైనా చచ్చిపోవాలనిపిస్తుంది. కానీ, తను చచ్చిపోడానికి వీలులేదు. తనుపోతే తన ముసలి తల్లిని ఎవరు చూసుకుంటారు! మనసు కుదురు చేసుకుని ఆయమ్మ కోరినట్లు పెళ్లిచేసుకుని అందరిలాగే తానూ ఉండాలంటే ఓలికి చాలిన డబ్బు కూడా తనదగ్గర లేదు. కుంటిదైనా, గుడ్డిదైనా గాని ఎంతో కొంత ఓలి అడక్క మానరు. అది శాస్త్రమంటారు. ఇప్పుడు తనేం చెయ్యాలి? "ఓ బగమంతుడా! ముందు నుయ్యి, వెనకాతల గొయ్యిలా ఉంది నాబతుకు! నా నేం సెయ్యాలిప్పుడు? నన్ను నువ్వే రచ్చించాల" అనుకున్నాడు కన్నయ్య బాధగా.

సముద్రంలో రెక్కలచేపల గుంపు వెన్నెల విహారానికి వచ్చాయి గావును! ఉండుండి ఒక చేప పైకంతా ఎగిరి, గాలిలో తేలి తిరిగి నీటిలో పడుతోంది. వెన్నెల వెలుగులో ఆ చేపలపొట్టలు తళతళా మెరిసి కళ్ళు మిరిమిట్లు అయ్యేలా చేస్తున్నాయి. కెరటాలకు దూరంగా ఒడ్డుమీద మొలిచిన పొదలలో రాత్రి చరించే జంతువులేవో తమ ఇళ్ళకు వెళ్ళే సందడి వినిపిస్తోంది. అంతవరకూ ఇసకలో దూరి నిద్రిస్తున్న కీచురాయి నిద్రలేచింది కాబోలు, గీరు బారుమంటూ కర్ణకఠోరంగా "గీ" పెడుతోంది. పెద్ద కెరటం ఒకటి ఒడ్డుమీదికంతా ఎక్కివచ్చి విరిగి వెనక్కి వెళ్ళిపోయింది. కన్నయ్య ఉన్నచోటునుండి లేచివెళ్ళి, కెరటాలకు అందనంత దూరాన బోర్లించివున్న పడవదగ్గరకు నడిచి, ఆ పడవనానుకుని నిలబడి, నిరాసక్తంగా సముద్రం వైపు చూస్తూ తన ఆలోచనలలో తాను ఉండిపోయాడు. అంతలో "కన్నయ్యా!" అంటూ మృదుస్వరంతో ఎవరో తన పేరుని పిలిచినట్లుగా వినిపించి ఉలిక్కిపడ్డాడు. ఈ సమయంలో ఎవరా తనను పిలిచినది అనుకుని ఆశ్చర్యపోయి వెనక్కి తిరిగి చూశాడు.

వెన్నెలవెలుగులో కన్నయ్య, తనకు ఎదురుగా రాధమ్మ కనిపించేసరికి నిర్ఘాంతపోయాడు. "ఇలా ఈ ఏళకాని ఏళలో అమ్మాయిగోరూ! ఇటచ్చినారేంటండీ" అంటూ ఆశ్చర్యంగా అడిగాడు.

"నా పేరు రాధమ్మ! అమ్మాయిగోరు కాదు. "

"అమ్మాయిగోరూ" అంటూ కంగారుపడ్డాడు కన్నయ్య.

" ఒక ముఖ్యమైన విషయం నీతో మాటాడాలని వచ్చా కన్నయ్యా! ఇకనుండీ నన్ను రాధ – అని పిలు, నాకదే ఇష్టం" అంది రాధమ్మ

“అదేంటి! అదెలా కుదురుద్ది? అమ్మాయిగోరూ! మన మద్దెన పరాసికాలొద్దండి” అన్నాడు కన్నయ్య.

“పరాచికం కాదు, ఇది పచ్చి నిజం! మనం పెళ్ళిచేసుకుందాం కన్నయ్యా!” ఏ ఉపోద్ఘాతం లేకుండా చల్లగా తన మనసులోని మాటను బయటపెట్టింది రాధమ్మ.

త్రుళ్ళిపడ్డాడు కన్నయ్య. “అమ్మాయిగోరూ!” కెవ్వుమన్నట్లుగా ఉండి ఆ పిలుపు. “తమరు తెలివిగా ఉండే అంటున్నారాండి ఆమాట. మీరేమో గొప్పింటి బిడ్డ, నానేమో మరకాళ్ళ కన్నయ్యని! మన మద్యెన సాపత్తెమెక్కడ! సాపత్తెమేలేనికాడ మను వెలా కుదురుద్ది? తప్పండి, ఇంకెప్పుడూ అలా అనమోకండి” అన్నాడు కఠినంగా కన్నయ్య.

రాధమ్మ రెండడుగులు ముందుకువేసి, అతనికి ఎదురుగా నిలబడింది. చిక్కి సగమైన ఆమె ముఖం లోని విశాల నేత్రాలు వింత కాంతితో మెరుస్తున్నాయి. గులాబీ రేకుల్లాంటి ఆమె లేతపెదవులు ఉద్వేగంతో ఒణుకుతున్నాయి. “కన్నయ్యా! నా గురించి చెప్పాలంటే – నేనెవరో, ఎక్కడినుండి వచ్చానో — గొప్పో, బీదో నాకూ తెలియదు, నీకూ తెలియదు. కానీ, నీ గురించి నాకు బాగా తెలుసు. నీకు నేనెవరినీ కాకపోయినా, నువ్వు పెద్దమనసుతో నాకు వైద్యం చేయించి బ్రతికించావు. దానికై పెళ్ళికోసం నువ్వు దాచుకున్న డబ్బంతా ఖర్చుచేసేశావు. ఇదినాకు పునర్జన్మ. ఈ పుణ్యమూ నీదే, నా ప్రాణమూ నీదే! ఈ రాధమ్మ నీ స్వంతం. మన సమస్యలన్నింటికీ ఇదే పరిష్కారం ఔతుంది. కాదనకు కన్నయ్యా!“ ప్రాధేయపడుతున్నట్లుగా అడిగింది రాధమ్మ.

కన్నయ్య మనసు కదిలింది. గాఢంగా ఆలోచించాడు. రాధమ్మ చెప్పిన దానిలో సబవు ఉందనిపించింది. కానీ ఇంకా ఏదో భయం, మరేదో సంశయమ్ – మనసునుపట్టి పీడిస్తూండడంతో, “రాదమ్మా!” అని పిలిచాడేగానీ, మరోమాట మాటాడలేకపోయాడు. రాధమ్మే మాటాడింది మళ్ళీ. . .

“కన్నయ్యా! దయ ఉంచి నన్ను నీ ఇల్లాలిగా చేసుకో. నావాళ్ళెవరో, నేనెక్కడికి వెళ్ళాలో తెలియని నాకు నీ హృదయంలో రవంత చోటిస్తే చాలు, నీ నీడలో హాయిగా బ్రతికేస్తా. బ్రతికున్నన్నినాళ్ళూ నీకు విశ్వాసంగా ఉంటా” అంది రాధమ్మ.

“ ఇదేం ఊసు రాదమ్మా? సరిగా ఆలోసించే మాటాడతన్నావా? లేపోతే, తలకి దెబ్బతగిలి నీ మతిగీని సెలించినాదా ఏంటి? నువ్వెవరో నాకు తెలవదు గాని నాను మాత్తరం మరకోణ్ణి. సముద్దరమ్ మీదికెల్లి సేపల్నిపట్టడమే నా కులవురిత్తి. నన్ను పెళ్లాడితే అండరూ నిన్నుకూడా మరక్కత్తెవనే అంటారు. తోటి మరక్కత్తెలందరితోపాటు నువ్వుకూడా సేపలమ్ముకురావాల! లేపోతే ఇల్లు సజావుగా నడవాదు. గబ్బు గలీజు భరిస్తా, ఉప్పు సేపలు, ఎండురొయ్యలు తయారు సెయ్యాల! ఇయ్యన్నీ నీవొల్లనయ్యా పనులేనా? లేనిపోని ఇసయాలు వద్దు. నీకు గ్నాపకం రాగానే నిన్ను తీసుకెళ్లి బద్దరంగా మీ ఇంటికాడ అప్పగిత్తా. ఇప్పుడు పోయి తొంగో, నీరసంగున్నావు. ”

“మనసు లొంగితే మార్గం దొరక్కపోదు. నేను మరక్కత్తెలు చేసే పనులన్నీ నేర్చుకుంటా. ఎబ్బెరికం ఉంచుకోను. మరకాడిని మనువాడి నేనూ మరక్కత్తెనౌతాను. నన్ను బ్రతికించిన నువ్వే నాకు బ్రతికే దారి కూడా చూపించాలి. నువ్వు కాదంటే

నేనేమైపోవాలి? ఎన్నాళ్ళిలా నేను మీకు అతిథిగా ఉండాలి? ఎప్పుడో ఒకప్పుడు నాకు గడిచినరోజులు గుర్తు రావచ్చు, అసలు ఎప్పటికీ రాకపోనూవచ్చు. ఇప్పుడు నా పరిస్థితి గమనించు కన్నాయా! మనం పెళ్ళి చేసుకుంటే, ఉండడానికి నాకొక స్థిరమైన చోటు దొరుకుతుంది, మీ అమ్మకు కోడలు, నీకు భారియా దొరుకుతుంది. అందరికీ మేలు జరుగుతుంది. సరిగా అర్థం చేసుకో కన్నయ్యా! రేపు నాకు అంతా గుర్తొచ్చినా నేను నీకు ఎప్పటికీ భార్యగానే ఉంటా, మాటతప్పను. చావైనా, బ్రతుకైనా నీ తోటే! నన్ను నమ్ము. "

అప్రయత్నంగా కన్నయ్య బుర్ర గోక్కున్నాడు. “నువ్వేంటో పెద్దపెద్ద మాటలు సెప్పావుగాని, ఆయన్నీ నా కెరుకే కాలేదు. నేను మొరటోణ్ణి. కండలు కరిగించి బతికేటోన్ని. ఎంత కట్టం సేసినా సాలీశాలని బతుకులు మాయి. నాతో నువ్వేం సుకపడగలవు రాదమ్మా. గట్టిగా ఆలోసించి సూడు. "

“నేను బాగా ఆలోచించే మాటాడుతున్నా. నువ్వు మనిషివి మోటు కావచ్చు, కానీ నీ మనసు వెన్న! నీ చల్లని నీడలో నువ్వు నాకింత చోటు ఇస్తివా, నేనెప్పుడూ నీకు బాధకలిగించే పనేదీ చెయ్యను, నా మనస్సాక్షి తోడుగా చెపుతున్నా. నన్ను నీ భార్యగా చేసుకో కన్నయ్యా!” అంది రాధమ్మ అర్థింపుగా.

కన్నయ్యకు రాధమ్మ మాటల్లోని సబవు అర్థమయ్యింది. అతని మనసు మెత్తబడింది. కళ్ళు నులుముకుని రాధమ్మవైపు మరీమరీ చూసి అన్నాడు, “ రాదమ్మా! ఇదంతా నిజమా, కలా? నమ్మలేకపోయున్నా” అన్నాడు ఆశ్చర్యంగా ఆమెనే చూస్తూ.

అతని చేయందుకుని చేతిలో చెయ్యి వేసింది రాధమ్మ. “ఒట్టు కన్నయ్యా! నువ్వు నమ్ముకున్న ఈ సముద్రం సాక్షిగా ఈ రాధమ్మ నీది. ఇది నిజం! నువ్వు లేకుంటే ఈ రాధమ్మా ఉండదు. నన్ను నమ్మి నీదాన్ని చేసుకో కన్నయ్యా!”

కన్నయ్య మనసులో అనుకున్నాడు, “ మా యమ్మకు కోడలు కావాల, ఈ రాదమ్మకి తోడు కావాల, అచ్చమ్మత్త సెప్పినట్లు చుక్క సుకంగుండాలంటే నాకు పెళ్ళికావాల! రాదమ్మ సెప్పిందానికి ఒప్పేసుకుంటే ఈ తసనాలన్నీ ఒకేపాలి తీరిపోతయ్. ఇదేదో అందరికీ మంచి చేసేదిగానే ఆపడతా ఉంది” అనుకున్నాడు.

కన్నయ్య జవాబుకోసం ఎదురుచూస్తూ అతనివైపే దృష్టి ఉంచుకున్న రాధామ్మకు చూస్తూండగా అతని ముఖంలో వికాసం కనిపించింది.

“సత్తెప్రెమానికంగా నీకు నన్ను పెళ్లి చేసుకోడం ఇట్టమేనా రాదమ్మా” అని అడుగుతూ ఎడమ చెయ్యి తలమీద ఉంచుకుని కుడిచెయ్యి ముందుకు చాపాడు కన్నయ్య.

“ఆ! సత్యప్రమాణికంగా నాకు ఇష్టమే” అంటూ తనుకూడా ఒక చెయ్యి తలమీద ఉంచుకుని, అతని చేతిలో కుడిచెయ్యి ఉంచి ప్రమాణం చేసింది రాధమ్మ.

రివ్వున  వీచిన గాలికి చివ్వున లేచిన కెరటం విసురుగా వచ్చి ఒడ్డునుతాకింది. వెన్నెల వెలుగులో తళతళా మెరుస్తూ జల్లుగా వచ్చిన తుంపురులు ఆ యువజంటకు ముత్యాల తలంబ్రాలయ్యాయి. ఆనందంతో పులకించిన ఆ తనువులు మరుక్షణంలో గాఢపరిష్వంగంతో పెనవేసుకున్నాయి. బాధాతప్త హృదయాలు రెండూ పరస్పరం ఓదార్చుకున్నాయి. దుర్బలమైన ఆమె శరీరం, బలిష్టమైన అతని కౌగిలిలో సేదదీరింది. మదిలోని గుబులుతీరా గాఢంగా నిట్టూర్చాడు కన్నయ్య.

వాళ్ళ ఆనందాన్ని పంచుకున్నదానిలా తూరుపుదిక్కు రాగరంజితమయ్యింది. కౌగిలి నుండి విడివడి ఆ ఇద్దరూ చేయీ చేయీ కలుపుకుని ఇంటివైపుగా నడవసాగేరు.

\# # #

సూర్యోదయం కాకముందే నిద్రలేచిన ఎల్లమ్మ చీపురుకట్ట తీసుకుని, మూలుగుతూ – ముక్కుతూ పాచి పని చెయ్యడం మొదలుపెట్టింది. ఇంటిముందున్న వాకిలంతా తుడిచి, కళాపి చల్లి, బలవంతంగా ఒంగి ముగ్గు వేస్తున్నదల్లా వెనకబాటుగా "అమ్మా" అన్న ఆర్ద్రమైన పిలుపు వినిపించేసరికి ఆదాటుగా వెనక్కి తిరిగి చూసింది ఎల్లమ్మ. ఎదురుగా కనిపించిన దృశ్యాన్ని చూసి ఆమె చేష్టలుదక్కి, నిలువుగుడ్లేసుకుని చూస్తూ నిలబడి పోయింది.

"అమ్మా! నీకు కోడల్ని తెచ్చా, ఇదిగో సూడు" అంటూ ఒంగి తల్లి కాళ్ళంటి నమస్కరించాడు కన్నయ్య. వెంటనే తానూ ఒంగి అత్తగారి పాదాలకు దణ్ణం పెట్టింది రాధమ్మకూడా. సంతోషం పట్టలేక ఉబ్బి తబ్బిబ్బై పోయింది ఎల్లమ్మ. అప్రయత్నంగా చెమర్చిన ఆమె కళ్ళనుండి జారిన ఆనందభాష్పాలు , ఆ యువజంట తలలపైన అక్షతల్లా పడ్డాయి! వాళ్ళిద్దరినీ మనసులోనే తనివితీరా ఆశీర్వదించి ఎల్లమ్మ వాళ్ళని లేవదీసుకుని, గుండెలకు హత్తుకుని మురిసిపోయింది. మరుక్షణంలో ఆమె తనసంతోషాన్ని నలుగురితో పంచుకోవాలనుకుంది.

(సశేషం)

# అశోక మౌర్య-15

డా. వల్లూరుపల్లి శివాజీరావు

## 9. అశోకుడు

***గత సంచికలో అశోక చక్రవర్తి తన ఆధ్వర్యంలో నెలకొల్పిన ఢిల్లీ-తోప్రా అశోక ధర్మ స్థంభం, ఢిల్లీ-మీరట్ ధర్మ స్థంభం, కౌశంబి-అలహాబాదు ధర్మ స్థంభం, నిగాలి సాగర్ ధర్మ స్థంభం, రాంపూర్వ జంట ధర్మ స్తంభాలు గురించి తెలుసుకోనటం జరిగింది.***

ఈ సంచికలో అశోకుడు నెలకొల్పిన ఇతర ధర్మ స్థంభాల తో పాటు ఆంధ్రప్రదేశ్ లోని అమరావతికి సమీపంలో ఉన్న పురాతన నగరం ధాన్యకటకం (ధరణికోట) లో అశోకుడు నెలకొల్పిన స్థూపం (మహా చైత్య) గురించి తెలుసుకుందాము.

## లారియా-నందన్ గర్హ్ స్థంభం

అశోక చక్రవర్తిచే నెలకొల్పబడిన మరొక బౌద్ధ స్థంభం బీహార్ లోని పశ్చిమ చంపారణ్ జిల్లాలో 'బర్హి గండక్' నది ఒడ్డున ఉన్న లారియా నందన్ గర్హ్ (Lauria Nandangarh) పట్టణంలో ఉంది. ఈ లారియా


స్థంభం దగ్గరలో15 భారీ మట్టి దిబ్బలు తూర్పు నుంచి పడమరకు మూడు వరుసలలో ఉన్నాయి. ఈ ఎత్తైన మట్టి దిబ్బలను ఆంగ్లేయ శాస్త్రజ్ఞులు అనేక ఏళ్ళు నిశితంగా పరిశీలించి వీటిని 'వేదం స్మశాన దిబ్బలు' గా (Vedic burial mounds) వర్ణించారు. ఒక స్మశానం దిబ్బ-స్థూపం క్రింద గౌతమ బుద్ధుడి చితాభస్మాన్ని పదిలపరచిన ఆనవాళ్లు ఉన్నాయి. ఇవి క్రీ. పూ. 300-500 మధ్య కాలానికి చెందియుండ వచ్చు. ఈ నందన్ గర్హ్ స్థంభాన్ని త్రవ్వి పరిశీలించగా అది 70 అడుగులు ఎత్తు ఉన్న భారీ స్థంభం గా

నిర్ధారణ అయింది. స్థంభం చివర గుండ్రంగా గంట ఆకారంలో ఉన్న ఫలకం పైన సింహం విగ్రహం నిల బడి ఉంటుంది.

ఈ స్థంభం మీద అశోకుడి శాసనాలు అతి సుందరంగా చెక్కబడ్డాయి. కాలక్రమేణా ఈ స్థంభం విధ్వంసానికి గురి కాబడింది. సింహం నోరు కూడా కొంత భాగం విరిగిపోయింది.

## లారియా అరేరాజ్ (Lauriya Areraj) స్థంభం.

ఈ **లారియా అరేరాజ్** (అరారాజ్) బీహార్ లోని పశ్చిమ చంపారణ్ జిల్లాలో లారియా నందన్ గర్హ్ కు 55 కి. మీ. దూరంలో ఆగ్నేయ దిక్కులో(Southeast) ఉంది. ఇచ్చట ఉన్న అశోక స్థంభం మీద అయన ఇచ్చిన 6 శాసనాలు ఉన్నాయి. స్థంభం చివర ఉన్న ఫలకం ఆచూకీ తెలియలేదు. కాలక్రమంలో అది విరిగి క్రింద పడిపోయి ఉండవచ్చు.



లారియా నందన్ గర్హ్ అశోక స్థంభం



సింహ ఫలకం ఉన్న స్థంభం



విరిగిపోయిన దవడతో ఉన్న సింహ ఫలకం

శాసనాలతో ఉన్న

**ధాన్యకటకం/ధరణికోట (అమరావతి) స్థూపం**

మౌర్యుల కాలంలో దక్షిణాపథాన ఇప్పటి ఆంధ్రదేశంలో కృష్ణా నదీ తీరాన 'ధాన్యకటకం' అనే నగరం విలసిల్లుతూ ఉండేది. మౌర్య సామ్రాజ్యం క్షీణించిన తరువాత మౌర్య రాజులకు సామంతులయిన ఆంధ్ర శాతవాహనులకు ఈ నగరం రాజధాని. మౌర్య రాజుల పాలనలో, ముఖ్యంగా అశోకుడి పాలనా కాలం లోనే, బౌద్ధ మతం ఆంధ్రదేశంలో విరివిగా వ్యాప్తి చెందింది. దక్షిణ భారతావని అంతటికి ఈ ధాన్య కటకం బౌద్ధ మతానికి కేంద్రంగా వర్ధిల్లింది.

ఆ కాలంలో గౌతమ బుద్ధ ప్రవేశపెట్టిన మంత్రాలను ధాన్యకటకంలోని బౌద్ధులు నిత్యం పారా యణం చేసేవారు. ఈ మంత్రాలను 'ధారణి' లు అని పిలిచేవారు. ఈ కారణంగా ధాన్యకటకం '**ధరణి కోట**' గా పరివర్తనం చెందింది. ఈ బౌద్ధ '**ధారణి**' లకు సనాతన ధర్మానికి సంబంధించిన వేదాలే మూలం. మనం కంఠంస్థం చేయటానిని ధారణ అంటారు. బౌద్ధ 'ధారణి' పదానికి మూలం 'ధారణ' యే. 'ధాన్యకటకం' పదం కొంతకాలానికి రూపాంతరం చెంది 'ధరణికోట' గా ప్రసిద్ధి కెక్కింది.

**అమరావతి**

ఈ శాతవాహన రాజులు క్రీ. పూ. 230 నుంచి సుమారు 450 ఏళ్ళు దక్షిణాపదంతో పాటు పశ్చిమ, ఉత్తర భారతావనిని కూడా పరిపాలించిన ఘనులు. ఈ నగరానికి దగ్గరలోనే ఒక ప్రదేశంలో1780 దశకంలో చింతపల్లి-ధరణికోట రాజు 'రాజావాసిరెడ్డి వేంకటాద్రి నాయుడు' అచ్చట ఉన్న అమరేశ్వర స్వామి దేవా లయాన్ని పునరుద్ధరించి ఆ ప్రదేశానికి

'అమరావతి' అని నామకరణం చేయటం జరిగింది. ఈ అమరా వతికి సమీపంలో ఉన్న ప్రదేశమే విస్తరించి అంచలంచలుగా ఎదిగి ఇప్పటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి

2014లో రాజధాని అయింది.

### బౌద్ధ మహా చైత్య

అశోకుడు నెలకొల్పిన అనేక శిలా శాసనాలు, బౌద్ధ ఆరామాలు, గుహలు, స్థంభాలు ఉత్తర భారతావని

కే పరిమితమైనాయి. బహుశా ఇది గమనించే ఈ మౌర్య రాజు క్రీ. పూ. 242 లో ధాన్య కటకంలో ఈ స్థూపా న్ని నిర్మించటం జరిగింది. అప్పటికి ఈయన మౌర్య సింహాసనాన్ని అధిష్టించి 26 ఏళ్ళు అయింది. **'మహా చైత్య'** అని పిలువబడే ఈ స్థూపం ఒక మహా అద్భుతమైన భారత శిల్ప సంపదగా శిల్పశాస్త్రజ్ఞుల చేత అభివర్ణించబడింది. పురాతన శాసనాలలో ఈ కట్టడాన్ని 'స్థూపం' అని గాక 'మహా చైత్య' (Great Sanctuary) అని సంబోధించటం జరిగింది.

దీని కట్టడం అశోకుడి పరిపాలన కాలంలో ప్రారంభమయినా, అయన మరణం తరువాత కూడా ఇది కొనసాగింది. అంటే మొదటి శాతవాహన రాజుల పాలనలో కూడా కూడా ఈ మహా చైత్య నిర్మాణం జరిగింది. అశోకుడు ఈ మహా చైత్యం నిర్మిస్తే, శాతవాహన రాజులు దీని చుట్టూ కంచె, పిట్ట గోడలు, వేదిక నిర్మించటం జరిగింది. స్థూపం చుట్టూ బౌద్ధ సందేశాలు, చెక్కబడిన చాపరాళ్లు (slabs) పరచబడ్డా యి. స్థూపం చుట్టూ రాతి స్థంభాలను పాతి, అడ్డ కమ్మీలు వేయటం జరిగింది. రాతి స్థంభాలను చూస్తే ఈ స్థూపం అతి భారీ పరిమాణంలో మొదట నిర్మించినట్లుగా అవగతవుతుంది.



ఈ మహా చైత్యం క్రీ. శ. 2 వ శతాబ్దంలో ప్రపంచ కీర్తి పొందింది. ఈ బౌద్ధ కళాఖండం కొన్ని వందల సంవత్సరాలు బౌద్ధ మత కార్యకలా పాలకు ధాన్యకటకం/ధరణికోట అతి ముఖ్య కేంద్రంగా విలసిల్లింది. ఆ తరువాత ఇది పూర్తి నిరాదరణకు గురి అయినందువల్ల ఈ అశోక నిర్మిత స్థూపం (మహా చైత్య) పాడు పడి, శిధిలమవటం జరిగింది. ఇది 1795 సంవత్సరం ప్రాంతంలో ఇచ్చట సంచరించిన ఆంగ్లేయులకు,

ఈ స్థూపం చూపరులకు ఒక మట్టి-రాళ్లు కలిసిన దిబ్బగా కనపడింది.

1816 లో దీనిని దర్శించిన ఆంగ్లేయ అధికారి 'Colin Mackenzie' దీనిని దర్శించినప్పుడు ఈ

స్థూపం చుట్టూ అనేక తవ్వకాలు జరిగినట్లు, తవ్వగా బయటపడిన ఇటుకలను, రాళ్లను అచ్చటి గృహా ల నిర్మాణాలకు ఉపయోగించినట్లు కనపడింది. అయన లోతైన తవ్వకాలు జరిపి స్థూపం, దానివివరా

లు వ్రాత పూర్వకంగా ఉంచి కొత్త స్థూపం నెలకొల్పటానికి పథకం వేయటం జరిగింది. 1845 లో Walter Elliot అనే అధికారి స్థూపం ఉన్న పరిసరాలను పరిశీలించి పశ్చిమ ద్వారం (gate) దగ్గర త్రవ్వకాలు జరిపి అనేక ప్రతిమలు, విగ్రహాలు, శిల్పాలను పైకి తీసి వాటిని మద్రాసు (చెన్నై) ప్రదర్శనశాలకు (మ్యూజి యంకు) తరలించాడు. ఈ కళా ఖండాలు మ్యూజియం బయట ఉంచినందువల్ల చెడి పోవటం మొద లయింది. 1853 లో మ్యూజియం అధికారి వీటిని మ్యూజియం లోపలకు తరలించి వీటి భద్రతకు అనేక జాగ్రత్తలు తీసుకోవటం జరిగింది.

1855 లో ఈ మహా చైత్య భాగాల ఛాయా చిత్రాల నమూనాలు ఈ లండన్ లైబ్రరీలో ఉంచటం జరిగింది. దీనితో సంతృప్తి పడని ఆంగ్లేయ అధికారులు 1859 లో ఈ మహా చైత్య కు సంబంధించిన
121 శిల్ప భాగాలు లండన్ కు పంపించటం జరిగింది! వీటిల్లో స్థూపం క్రింది అష్టభుజ (octagonal) మూల భాగం (మొద్దు = stump), పద్మాలతో నిండిన చతుర్భుజ ఫలకం; వృక్ష పిలకలు; పూర్ణ ఘటాల
నుంచి బయటకు వచ్చి అలల లాగా అల్లుకుపోయిన కాండాలు, ఆకులు; సింహ-ఫలకం ఉన్న స్థంభం పై భాగం; ధర్మచక్రం ఉన్న స్థూప భాగం; స్థూపం క్రింది భాగం; మొదలగునవి ఉన్నాయి. అశోక చక్రవర్తి సృష్టించిన ఈ కళాఖండాలు, సంపద ఇవన్నీ ఈ రోజున లండన్ ప్రదర్శనశాల (museum) సందర్శకు లకు కనువిందు చేస్తూ ఉన్నాయి!!

**గౌతమ బుద్ధుడి భారీ విగ్రహం**

6-8 వ శతాబ్దాల ప్రాంతంలో బౌద్ధ మతం క్షీణించటం ప్రారంభమయిన దృష్ట్యా ఈ ధాన్యకటకం అశ్ర ద్ధకు గురి అయినందువల్ల ఈ బౌద్ధ స్థూపం భూమిలోపల పూడి పోయి అధ్వాన్న స్థితిలో కొన్ని శతా బ్దా లే ఉండిపోయింది. 14 వ శతాబ్దంలో ఈ స్థూపానికి మరమత్తులు జరిగినట్లు శ్రీ లంక చరిత్రకారులు ధృవీకరించారు. బౌద్ధ మతంలో చోటు చేసుకున్న మార్పులవల్ల ఈ స్థూపం వజ్రయాన శాఖ బోధనలకు దగ్గర అయింది. కాలచక్ర బోధనలను అనుసరించే ఈ వజ్రయాన శాఖను టిబెట్ దేశ బౌద్ధులు అను సరించినందువల్ల 2006 జనవరిలో 'దలై లామా' అమరావతి దర్శించి ***కాలచక్రంను*** ప్రారంభించి, గౌతమ బుద్ధుడి భారీ విగ్రహం నెలకొల్పటానికి శ్రీకారం చుట్టటం జరిగింది. ఈ 125 అడు గుల ఎత్తు విగ్రహ నిర్మాణం 2015 లో పూర్తి అయిన దరిమిలా అమరావతి పట్టణానికి అధిక శోభ సంతరించు కుంది.



ధాన్యకటకం/ధరణికోటలో పాడుపడిన అసలు మహా చైత్య (స్థూపం) ఉన్న ప్రదేశం




మహా చైత్య (స్థూపం) కు ప్రతిరూపం



ధాన్యకటకం/ధరణికోటలోని మహా చైత్య మీద చెక్కబడిన శిల్పాలు



2015 లో ధరణికోట/అమరావతిలో నెలకొల్పబడిన 125 అడుగుల ఎత్తు ఉన్న గౌతమ బుద్ధుడి భారీ విగ్రహం



లారియా అరారాజ్ (Lauriya Araraj) అశోక స్థంభం

దీని పైన ఉన్న ఫలకం ఏమైందో తెలియదు

---------. . సశేషం ---------.

***వయస్సు మీదపడుతున్న అశోకుడి లో మానసిక ఆందోళన, వేదాంత ధోరణి,***

***రెండవ మహారాణి జోక్యం గురించి వచ్చే సంచికలో తెలుసుకుందాము.***

మీ అభిప్రాయాలు, స్పందన తెలియజేసేందుకు నా ఈ మెయిల్: dr_vs_rao@yahoo. com

# యోగా సాధన


**సంకలనం – ఉమా**

బేఏరియా లో నెలకొని ఉన్న సిలికాన్ ఆంధ్ర విశ్వవిద్యాలయం వారు యోగా లో ఒక సెమిస్టరు తో కూడిన శిక్షణా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా సిలికాన్ ఆంధ్ర విశ్వవిద్యాలయం వారి బోధనా సమాచారం తో కూడిన కరపత్రం, వారి యోగా లో ఒక సెమిస్టరు తో కూడిన శిక్షణా కార్యక్రమానికి సంబందించిన సమాచారం ఈ క్రింద పొందుపరచడమైనది. మరింత సమాచారం గూర్చి సిలికాన్ ఆంధ్ర విశ్వవిద్యాలయం నిర్వాహకులనే నేరుగా సంప్రదించాలని మనవి. అమెరికాలో తెలుగు వారిచే స్థాపించబడిన ఒకే ఒక విశ్వవిద్యాలయం - అదే బేఏరియా లో నెలకొని ఉన్న సిలికాన్ ఆంధ్ర విశ్వవిద్యాలయం. మరి సిలికాన్ ఆంధ్ర విశ్వవిద్యాలయంను శక్తిమేర ప్రోత్సహించవలసిన బాధ్యత మనందరిపై ఉంది కదా!

Sanskrit Masters and Yoga Based Resilience Training programs also offered this spring 2023.

University of Silicon Andhra

## YOGA BASED RESILIENCE TRAINING (YBRT)



## Physical and Mental Health Benefits:

- Scientifically proven benefits of the Yoga of Immortals protocols include a decrease in anxiety, depression, insomnia and improvement in quality of life
- You will gain an Increased mastery of body, breath, and mind
- You will develop the ability to quickly spring back from setbacks and disappointments
- You will develop the ability to remain calm and composed while handling tough situations
- Your overall posture will improve
- Your body will become more flexible and agile
- Your immune system will improve and get a daily boost
- You will remain alert and focused while performing key tasks
- You are likely to see enhanced productivity and creativity
- You will find yourself reacting less and less to external stressful events
- As you become more pleasant, balanced, and stable your relationships are bound to improve
- In short, you will become RESILIENT
- Bonus: You will learn how to write a life script for yourself after discovering what you truly want and design a daily routine that supports your life goals

**Course Description:** We live in a world where human beings at every stage of life find themselves in a state of overstimulation, anxiety and exhaustion to the point of burnout. Small kids, teenagers and working professionals are exposed to physical, mental, and emotional stress that eventually begins to affect their physical and mental health, performance at school and work and even their personal and professional relationships. Our Yoga Based Resilience Training course is based on the Yoga of Immortals System developed by Ishan Shivanand taps into the ancient knowledge and wisdom of Indian Knowledge Systems to help students and working professionals rewire their Mind-Body system to be resilient in the face of all of life's challenges and the same time improve their performance in their chosen field of endeavor. The benefits of Yoga of Immortals have been researched, documented, and published in many top scientific / medical journals and magazines and have a very high impact score.

# Additional Benefits:

- You will be able to explain the fundamentals of yoga to anyone
- You will be able to explain the history and development of yoga
- You will gain a deeper understanding of Yoga Philosophy
- You will understand the sources and causes of stress
- You will learn how to adopt and inculcate attitudes, principles and habits that will make you resilient

Contact Info

Contact us to know about Our Present and Upcoming Programs in UofSA.

- **Phone : +1 (844) 872 8680**
- **Email: admissions@uofsa. edu**

Duration:

One Semester

This program does not require internship or externship.

**GENERAL ADMISSION REQUIREMENTS:**

- Prospective students contact the admissions office for admission requirements.

Tuition Fees :

**Estimated Program Costs**: $1,080. 00

Including Tuition Application Fee, Registration Fees, etc.

Apply Process :


Contact our Admissions Team: admissions@uofsa. edu

★★★★★


University of
Silicon Andhra
DEPARTMENT OF
CARNATIC MUSIC
DEPARTMENT OF
BHARATANATYAM
DEPARTMENT OF
KUCHIPUDI
Spring 2023
Starting Jan 23rd
DEPARTMENT OF
SANSKRIT
UofSA IS OFFERING
FOLLOWING PROGRAMS
BHARATANATYAM
Masters/Diploma/Certificate
DEPARTMENT OF
TELUGU
CARNATIC MUSIC VOCAL
Masters/Diploma/Certificate
CARNATIC MUSIC VEENA
Masters
CARNATIC MUSIC VIOLIN
Masters
KUCHIPUDI DANCE
Masters/Diploma/Certificate
DEPARTMENT OF
HINDUSTANI MUSIC
HINDUSTANI MUSIC
Masters
SANSKRIT
Masters/Diploma/Certificate
TELUGU
Masters/Diploma/Certificate
Accredited by
WASC
Senior College and
University Commission
DEPARTMENT OF
YOGIC SCIENCES
YOGIC SCIENCES
Yoga Based Resilience Training (YBRT)
For more details : 1(844)872-8680
uofsa.edu

## ఆధ్యాత్మికం - శ్రీ సత్యసాయి బాబా వారి జన్మదినం

**--ఆదూరి. హైమావతి**




చావుపుట్టు కేలేనట్టి శాశ్వతుండు

ఆది మధ్యాంత రహితుడనాది వాడు

తాను చావక పుట్టక చంపబడక

ఆత్మరూపుడై తానదె అలరి యుండు.

భగవంతునికి పుట్టుట అనేదేలేదు. భూమిమీది మానవుల కంతా మేలుచేయదలచి , సంస్కరింపదలచి ప్రవేశజనం స్వీక రించి భూమిమీద ఆయాకాలపు మానవ జీవనశైలికి అనుగుణంగా రూపం దాల్చుతుం టారు. శ్రీరామునిగా అవతరించి

నపుడు ఆనాటి కాల మానాలను అనుసరించి జనుల శైలికి  అనుగుణంగానూ, శ్రీకృష్ణ రూపం దాల్చినపుడు ఆకాలపు మాన వులమాదిరిగానూ భగవా నుడు అవతరించారు. నేడు మానవులమధ్య ఈ శ్రీసత్యసాయిబాబా గా అవతరించినపుడు ఈ నాటి మానవులకు సరిపోయే విధంగా రూపు దాల్చారు.

ఒకమారు కొందరు భక్తులు బాబావారిని " స్వామీ !మీది ప్రసవ జన్మా ప్రవేశజన్మా? అని సందేహం అడిగి నపుడు స్వామివారు" నాది ప్రవేశ జన్మ 'అనిచెప్పారు.

తల్లి ఈశ్వరమ్మ ఒక సాయంకాలం  పౌర్ణమి ఆ రోజున నూతి లో  నీరు తోడుతుండగా ఆకాశం నుండీ ఒక వెలుగు గుండ్రంగా ఉన్న  ఆకారం లో ఆమె గర్భం లో ప్రవేశించగా ఆమె స్పృహ తప్పి పడి పోతారు. అలా భగవానుడు ప్రవేశ జన్మగా ఆమెకు జన్మించారు

పుట్టినట్లెరుగము ఇటువంటి పుణ్యమూర్తి

చూసి ఎరుగము శ్రీసత్య సాయి కీర్తి

జదివి ఎరుగము శ్రీసాయి లాంటి వ్యక్తి

తెలిసి ఎరుగము దేదీప్య దైవ్యశక్తి.

బాబావంటి అవతారంవెనుక రాలేదు. భగవానుడు సాధారణంగ ఇతరజన్మల్లో రాక్షస సంహారం జరిపారు. ఈ అవతా రంలో రక్షస గుణాలను సంహరించను వచ్చారు. మానవుల్లో పెరిగిపోతున్న అవల క్షణాల ను, దుర్మార్గాలనూ, దుష్ట గుణాలనూ తమ దివ్యమైన ప్రేమతో మార్చి సన్మార్గ వంతులుగా చేయనే ఈ అవతారం వచ్చినట్లు స్వామి భక్తులందరికీ విదితమే.

ఈశ్వరమ్మ అత్తగారు తెచ్చి ఇచ్చిన సత్యనారాయణ వ్రత ప్రసాదం స్వీకరించాక ఒక మగబిడ్డను ప్రసవించగా ఆబిడ్డకు సత్యనారాయణ అనినామకరణం చేస్తారు. వారిది రాజుల వంశం  కనుక -అంతా సత్యనారాయణ రాజు అనిపిలిచే వారు. దగ్గరివారు రాజు అనీ ఇంట్లో సత్యం అని పిలిచేవారు.

ప్రేమ తప్పవేరు పెన్నిధి ఎరుగడు

శాంతి తప్ప సుంత చింతలేదు

మానవత్వము తప్ప మాలిన్యమేలేని

సాయిలాంటి వ్యక్తి సముడు లేడు.

సత్యసాయి భగవానుడు కేవలం ప్రేమే ఆయుధంగా మానవుల మన స్సులను మార్చి సన్మార్గవర్తనులుగానూ త్యాగ శీలురుగానూ తయారు చేసి మానవసేవకు అంకితమయ్యేలాగా చేసారు. ఎందరో స్వామి ప్రేమకు కరిగి తమ జీవితాలను మానవసేవకు, దీన జనోద్ధరణకూ అంకిత మయ్యారు.

ప్రేమను పంచెడు దేవుడు

ప్రేమయె తమ ఆయుధముగ కలిగినవాడున్

ప్రేమతొ మనసులుమార్చెడు

ప్రేమమయునివేడెద కావగమనలన్

బాల్యం ఉండేస్వామి వారు తమస్నేహితులకు కోరినవన్నీ సంచీ నుంచీ తీసి ఇవ్వడం, చిత్రావతీ నదీతీరంలోని కొండ మీదగల చింత చెట్టునుంచీ స్నేహితులుకోరిన అన్ని రకాల పండ్లనూకోసిఇచ్చేవారు. అదేకల్పవృక్షంగా పేరుగాంచింది. చిత్రావతీ నదీప్రాంతపు ఇసుకలో నుండీ ఎన్నో వస్తువులు , విగ్రహాలూ స్వీట్లీ తీసి ఇచ్చేవారు, వేడిపేడి మైసూరుపాకుల వంటివి.

ఇది బాబావారు తమ అద్భుత లీలావిశేషాలను చూపి తామూ అవ తార మూర్తిగా మానవులు గుర్తించి తమ సూక్తు లను అనుసరించి వర్తించనుమాత్రమే ఒక సాధనంగా చేసుకున్నారు.

బాబావారు విద్య, వైద్యము, ఆధ్యాత్మికత అనే మూడు విధానాల ద్వారా మానవ సేవ ఎలాచేయాలో చేసి చూపుతూ తమ భక్తులచేత చేయించి జన్మలు ధన్యపరచుతూ ఉన్నారు. తల్లికోరికమేరకు ఆమె మూడు కోర్కెలను తీర్చారు.

మొదటిది తల్లి ఈశ్వరమ్మ అడిగిన ఒక పాఠశాల కట్టించి, కాలక్రమం లో అది సత్యసాయి డీమ్డ్ యూనివర్శిటీ గా మార్చి విలువలతో కూడి న ఉచిత విద్యను కేజీ నుండీ పీజీ వరకూ అందిస్తున్నారు. ఈ విశ్వ విద్యాలయంలో చదివిన విద్యార్థులు విశ్వవ్యాప్తంగా అనేక మంచి ఉన్నత ఉద్యోగాల్లూ ఉంటూ మానవ సేవచేస్తూ ఉన్నారు.

పుట్టపర్తి, ముద్దనహళ్ళి, అనంతపురంలో మహిళాకళాశాల ఆద ర్శం గా నడుస్తున్నాయి. తల్లి రెండవకోర్కె ప్రకారం ఒక చిన్న వైద్య శాల కట్టించి అది కాలక్రమేణా సూపర్ స్పెషాలిటీ హాస్పె టల్ గారూపు దిద్దు కుంది ,ధనిక పేదా అన్న తేడాలేక అందరికీ ఉచిత వైద్యసేవలను అందిస్తున్నది. పుట్టపర్తి, బెంగుళూరు వంటి తదితర ప్రాంతల్లో ఆదర్శవంతమైన ఉచిత వైద్యాన్ని అందిస్తున్నది. తల్లి మూడవకోర్కె ప్రకారం ఒకమంచి నీటి బావి త్రవ్వించగా అది ఆతర్వాత ఉచిత సత్యసాయి సుజలత్రాగునీటి పధకంగా రూపొంది ఆం ధ్ర నేటి తెలంగాణాజిల్లాలకేకాక మద్రాసు మంచినీటి సమస్యనూ బాబా వారు తీర్చారు. ఇల తల్లికోర్కెలను జనావళికి కానుకలుగా స్వామి అందించారు.

తమ మధురోపన్యాసాల్లో భారతీయ సంస్కృతినీ, వేద పురాణా ల్లోని అద్భుతవిషయాలనూ చిన్న కధల ద్వారా అందించి అందరికీ సుల భంగా అర్ధమయ్యేలాగా ఎన్నెన్నో ఉపన్యాసాల ద్వారా భక్తులకు బోధించారు.

వేయి తల్లుల ప్రేమల వేల్పు యితడు
కోర్కె తీర్చును భక్తితో కోరినపుడు
కంట తడి రానీయని కరుణమూర్తి
శరణు కోరిన తీర్చును చెప్పకుండ.

భక్తులను తల్లిలా దయతో,ప్రేమతో , కరుణతో కాపాడే తత్వం స్వామి వారిది. ఎక్కడున్నా ఎవరైనా సాయీ అంటే ఓయీఅని పలికి కాచే దయామయుడు బాబావారు.

ప్రేమ తప్పవేరు పెన్నిధి ఎరుగడు
శాంతి తప్ప సుంత చింతలేదు
మానవత్వము తప్ప మాలిన్యమేలేని
సాయిలాంటి వ్యక్తి సముడు లేడు.

సత్య ,ధర్మ,శాంతి,ప్రేమ,అహింసలను మానవాళికి చాటి చెప్పి పేద సాదలకు పెను సేవలందించేలా తమ భక్తులను తయారు చేసిన భగవాన్ ఎంతోమదిని జీవితాలను చక్కదిద్దారు.

దీనుల కుయ్యాలింపను

దీనుల రక్షింప మేలు దీవెనలొసగన్

దీనావన నీకొప్పును

దీనపరాధీన దేవదేవ మహేశ!

ఎంతోమందికి ఇళ్ళుకట్టించి, ఆరోగ్యాలను కుదుటబరచి, విద్య నేర్పించి ఆదుకున్నారు.

చేతులారంగ సేవలు చేయుటకును

నోరునొవ్వంగ హరికీర్తి నుడువుటకును

దయయూ సత్యంబు లోనుగ దలపుటకును

ప్రజలకున్నది ప్రశాతి నిలయమేగ!

ప్రశాంతినిలయం తెల్లవారురుఝామున ఓంకార సుప్రభాతా లతో, నగర సంకీర్తనలతో,ఉదయ,సాయంకాలాల్లో వేదపఠ నం, భజనతో పవిత్ర వాతావరణం నెలకొని మనస్సులను పవిత్రంగా ప్రశాం తంగా ఉంచి శాంతి లోకాకు తీసుకెళు తుంటుంది. అనేక మంది సాయిసేవకులు ఉచిత సేవలను అందిస్తూ మానవసేవ ద్వారా సాయిని మనస్సులో నిల్పు కుంటూ తమ జీవితాలను ధన్యపరచుకుంటున్నారు. స్వామివారి 96 వ పుట్టుపండుగ సందర్భంగా అనేకానేక కార్యక్రమాలు నెలకొంటున్నాయి. భజనలు, ప్రముఖుల ఉపన్యాసాలు, మహిళాది నోత్స వం,. విద్యార్థులచే నాట కాలూ, సంగీత విభావరులతోపాటుగా రెండుపూటలా ఉచిత భోజన వసతి అందరికీ ఏర్పాటుచేసి సాయి సేవకులు తమ భక్తి ప్రపత్తులను చాటుకుంటున్నారు, ప్రశాంతినిలయమంతా చక్కని విద్యూద్దీప కాంతుల తో మెరిసి పోతూ చూసేవారి కళ్ళకు స్వర్గాన్ని తలపిస్తుంది. దేశ విదేశీభక్తులతో ప్రశాంతినిలయం కనువిందుగా కళకళ లాడు తుంది.

పిలిచిన పలికెడు దేవుడు

చిలికించును ప్రేమధార శ్రీకృష్ణుండై

కలిదోష హరము చేయును

మలిజన్మము లేనిమంచి మార్గము చూపున్.

★★★

# మన ఆరోగ్యం మన చేతుల్లో – మన ఆహారపు అలవాట్లు జీవన శైలి

**మధు బుడమగుంట**

పీచు పదార్థాలు మన శరీరానికి ఎంత ముఖ్యమో మనకు తెలుసు. ఘన ఆహార పదార్థాల లోని అణువుల మధ్యన బంధాలను విడగొట్టి జీర్ణప్రక్రియ సులభతరం చేస్తాయి. మనం రోజూ తినే అన్ని రకాల పండ్ల మీద ఉన్న తొక్కులో ఎంతో పీచు వుంటుంది అందుకే తీయటి పండుకైనా దాని తొక్కు కొంచెం వగరుగా చేదుగా ఉంటుంది.
అయితే ప్రస్తుత కాలంలో వాడుతున్న కృత్రిమ ఎరువుల వలన రసాయనాలు అన్నీ తొక్కులో ఉండిపోయి అనేక రుగ్మతలు కలిగిస్తున్నాయి. అందుకే అందరూ ఆర్గానిక్ అనే పదంతో బాగా పరిచయం పెంచుకొంటున్నారు. అందులో తప్పులేదు. కానీ మనలో ఉన్న రోగనిరోధక సాంద్రతను పెంచుకొనే విధంగా మనం ప్రయత్నిస్తే బాగుంటుందని నా అభిప్రాయం. శరీరానికి భౌతిక శ్రమను కలిగించడం మంచిదే. కొంచెం కష్టపడే మనస్తత్వాన్ని పిల్లలకు చిన్నప్పటి నుండి అలవాటు చేయాలి. అలాగే విపరీతమైన వత్తిడిని కూడా కలిగించకూడదు. ఒక చిన్న ఉదాహరణ నాకు స్ఫురించింది.
ఒక చెక్క ముక్క (వుడ్ స్ట్రిప్) ను గోడకు బిగిస్తున్నప్పుడు మాలెట్ వాడి సున్నితంగా కొట్టాలి అంతేకాని లోహ సుత్తితో గట్టిగా కొడితే చెక్క ముక్క విరిగిపోతుంది లేకుంటే దాని ఆకృతి చెడిపోతుంది. మన ఇమ్యూనిటి సిస్టం కూడా అంతే. మనం కొంచెం సుతిమెత్తంగా దానిని ఇబ్బంది పెడుతుంటే దాని సాంద్రత పెరిగి తద్వారా మన శరీరంలో రోగనిరోధక శక్తి పెంపొందుతుంది.
మన జీర్ణ ప్రక్రియ వ్యవస్థ ఒక యంత్రం వంటిది. ఇంకా చెప్పాలంటే మనం నిత్యం ఉపయోగించే వాషింగ్ మెషిన్ లాంటిది. అందులో గుడ్డలు ఎక్కువైతే పనితనం తగ్గుతుంది. ఏ యంత్రమూ సంవత్సరాల తరబడి ఒకేవిధమైన ప్రమాణాలను (పెర్ఫార్మన్స్) చూపించవు. కాలంతో పాటు వాటి నైపుణ్యం కూడా తగ్గుతూ వస్తుంది. మన శరీరంలోని అన్ని వ్యవస్థలూ కూడా అంతే. ఇరవై ఏళ్ళ వయసులో ఉన్న దేహ ధారుడ్యం, మన జీర్ణ వ్యవస్థలో విడుదల అయ్యే ఆమ్లాల సాంద్రత అరవై ఏళ్ళ వయసులో ఉండదు (అయితే మనసుకు ఇందులో మినహాయింపు ఉంది). కనుక మన స్థితిని బట్టి తీసుకునే ఆహారం యొక్క పరిమాణం, ఘాడత మారాలి. పాతదైన వాషింగ్ మెషిన్ లో బాగా గ్రీసు అంటుకున్న బట్టలు వేస్తే ఏమౌతుంది? ఆ గ్రీసు లోపలి గొట్టాలలో పేరుకుపోతుంది లేదా గుడ్డలతోనే అంటుకొని ఉంటుంది. దానిని వదిలించడం ఆ వయసు మళ్ళిన యంత్రానికి అంత సులువు కాదు. అలాగే మనం తీసుకునే ఆహారం లో కూడా సంతృప్త కొవ్వు (saturated fat) కూడా మన రక్త నాళాలలో పేరుకుపోయి తగిన శారీరక శ్రమ లేకుంటే అది కరగక అన్ని రకాల రుగ్మతలకు
హేతువౌతుంది. ఇటువంటి పరిస్థితులలో పీచు పదార్థాలు తమ వంతు కృషి చేసి ఆ క్రొవ్వు ను విడగొట్టి కరిగించే ప్రయత్నం చేస్తాయి. అందుకే మనం పీచు పదార్థాలు ఎక్కువగా తినవలసిన అవసరం ఉంది. ఒక ఆపిల్ మనలను వైద్యుడికి దూరంగా ఉంచుతుంది అనే నానుడి ఉంది. కారణం ఆపిల్ లో ఉన్న అత్యధిక పీచు పదార్థ ప్రభావం. ఆపిల్ లో ఉన్న antioxidants మన శరీరం లోని free radicals యొక్క ప్రభావాన్ని నియంత్రించేందుకు ఎంతగానో సహాయపడతాయి. కనుకనే రోజుకో ఆపిల్ తినమని వైద్యులు, పెద్దవారు సలహా ఇస్తుంటారు. శరీర బరువు తగ్గడానికి కూడా ఆపిల్స్ సహకరిస్తాయి.

. . . సశేషం

గ్రేటర్ శాక్రమెంటో తెలుగు సంఘం
TELUGU ASSOCIATION OF GREATER SACRAMENTO
A 501(C)(3) Certified Non-Profit Organization; Federal Tax ID: 92-0189840

# కథాకదంబం



# ఏ స్వీట్ మెమరీ ఇన్ మై హార్ట్. . .

**--అన్నపూర్ణ బులుసు**

అది శాండీయాగో నగరం లోని ఒక కాలేజీ. ముప్పై మంది దేశ విదేశాల విద్యార్థులు వున్నా క్లాసులో స్టార్లీన్ విద్యా బోధనా చేస్తోంది. ఇక్కడ వింటర్ -ఫాల్ అని ఏడాదికి రెండు సెమిస్టర్లు ఉంటాయి. సమ్మర్ ఒకనెల వెకేషన్. అమెరికా వచ్చినవారు అమెరికన్ స్లాంగ్ నేర్చుకోడానికి ఇంగిలీషు క్లాసులు ఇవి. . ఇందులో ఫోర్ లెవెల్స్లో బోధనా జరుగుతుంది. ఒకటిలో కేవలం పక్షులు జంతువులూ వస్తువులు నగరాలూ స్టేట్స్ దేశాల పేర్లను ఎలా పలుకుతారో చెబుతారు. ఆతరువాత వాక్యాలు రాయడం వాటిలో గ్రామరు సరి చేయడం విద్యార్థి చేత బోర్డు మీద రాయిన్చడంగ్రూప్ డిస్కషన్ 2 వ లెవెల్ లో ఉంటాయి. ఈ ఇంగిలీషు క్లాసులు ఫ్రీ. ఫీజు లేదు. ఇతర దేశాల ఇంగిలీషుకి అమెరికాలో ఇంగిలీషు పలకడానికి చాలా తేడా ఉంటుంది. కనుక తప్పకుండా నేర్చుకోవడం మంచిది. అయితే అదంతా సులువుగా పట్టుబడదు. నిరంతరం అమెరికన్స్ తో మాటాడుతూ ఉండాలి. శ్రద్ధగా నేనేర్చుకోవాలి. అందుకు సహకరించే వారు ఉండాలి. మిగిలిన క్లాసులు వేరే కాలేజీ బ్రాంచ్ లో వున్నాయి. ఇవి రోజువారీ క్లాసులు వారానికి మూడు క్లాసులు వీకెండ్ క్లాసులు ఈవినింగ్ క్లాసులు ఇలా ఎవరి వీలును బట్టి వాళ్ళు చేరవచ్చు. వీటికి ఫీజు కట్టాలి. సుమారు 50 కోర్సులు వున్నా కమ్యూనిటీ కాలేజీలకు ఉద్యోగాలలో చేరడానికి యూనివర్సిటీలలో ఉన్నత విద్య చదవడానికి గుర్తింపు ఉంటుంది. ఇవి ఎందరికో ఉపయోగ పడతాయి. అమెరికాలో స్థిరపడేవారికి చాలా ఉపయోగం. రేణుకి ఆమెరికాలోవున్న కూతురు డెలివరీకి వచ్చేసరికే గ్రీన్ కార్డు వుంది. అందువలన చాలా కాలం ఉండటానికి వీలు కుదిరింది. పాపకి మూడేళ్లు వచ్చాయి. కిండర్ గార్టెన్ లో వేశారు. దాంతో రేణుకి చాలా ఖాళీ దొరికింది. ఇక ఎలాగా అమెరికాలో స్థిరపడతాం కదాని ఇంటర్ నెట్లో తెలుసుకుని కమ్యూనిటీ కాలేజీలో చేరింది ఉత్సాహంగా. యూకే చైనా జపాన్ ఫిలిప్పియన్స్ కోరియన్స్ మెక్సికన్స్ ఇలా ఎందరో విదేశీయులు ఆక్లా సులో వున్నారు. గ్రూప్ డిస్కషన్స్లో కలవడం తప్ప పెద్దగా కలవక వారి దేశాలవారితోనే ఫ్రెండ్ షిప్ చేసేవారు.

కానీ పత్రీషా లీసా మేరియో అనే ముగ్గురు మెక్సికన్స్ మాత్రం రోజు హలో చెబుతూ ఫ్రెండ్స్ అయ్యారు. ఆరోజు స్టార్లీన్ కొత్తగా వచ్చిన ఇండియన్ అమ్మాయిని పరిచయం చేసుకోమని చెప్పింది. ఆ అమ్మాయి తనగురించి చెప్పి కూర్చుంది.

"మేరియో నిన్ను ఎప్పుడు అడగలేదు. నీ గురించి చెప్పు" అంటూ అడిగింది.

"మేము పదహారుమంది బ్రదర్స్ మి. నేను ఫోర్త్. చిన్న జాబ్ చేస్తున్న. మా బ్రదర్స్ ని నేనే చూడాలి. " అన్నాడు అమాయకంగా.

"ఓఒహ్ మైగాడ్ !అంటూ కళ్ళు తిరిగి పడి పోతున్నట్టు అభినయం చేసింది స్టార్లిన్.

ఆవిడ స్వభావం అది. కొంచెం హేళన చేసినట్టు మాటాడుతుంది. కానీ మనిషి చెడ్డది కాదు.

మారియో చిన్నబుచ్చుకున్నాడు.

ఆవిడకు భర్త లేడు. పిల్లలూ లేరు. కానీ బాయి ఫ్రెండ్ వున్నాడు. ఈవిడకంటే చిన్నవాడు.

రోజూ ఆవిడకు కాలేజీ నుంచి ఇంటికి రైడ్ ఇచ్చేవాడు. ఆయన పని వుంది రాకపోతే స్టూడేంట్స్ని రైడ్ అడిగేది.

ప్రతీ సమ్మర్ వెకేషన్కి ఏదో ఒక ప్లేసుకి ఇద్దరు ట్రిప్కి వెళ్లేవారు. వెళ్ళింది ఊరుకోక క్లాసులో ఆముచ్చటలు వర్ణిస్తూ చెప్పేది.

రేణు పత్రీషా లీసా దదాపు ఒకే ఏజ్ వాళ్ళు.

"మాకంటే నువ్వే నయం. ఎక్కడికీ వద్దు మనీ వేష్టు. టీవీలో ట్రావెల్ ఛానల్ చూద్దాం చాలు "

అంటాడు. . . . మా ఆయన. అనేది సరదాగా పత్రీషా.

లీసా రేణు కనిపించకుండా నవ్వేవారు.

కొత్తగా చేరిన అమ్మాయి చాలా అసహ్యంగా డ్రస్ చేసుకుంది.

చిన్న షార్ట్ పైన దదాపు బ్రాలాటి వేర్. ముప్పై మందిలో ఆపిల్ల "చీప్గా"వుంది.

పొట్టిగా నల్లగా లావుగా వుంది.

క్లాసు అయిపోయాక ముగ్గురూ ఆ అమ్మాయికి బుద్ధి చెప్పాలని అనుకున్నారు.

" ఏ బేబీ ఏఊరు నీది? అంటూ అడిగింది. . . . . . రేణు.

ఏదో ఇండియాలో పేరు చెప్పింది.

"వీసా వుందా? అడిగింది లీసా.

"లేదు. రెండు నెలల్లో వెళ్ళిపోవాలి. " అంది ఆ అమ్మాయి.

"మరి ఈ క్లాసులో ఏమి నేర్చుకోవాలని వచ్చావ్?' 'అడిగింది పత్రీష.

"టైంపాసుకి అంతే. . . . కాస్త భయపడుతూ చెప్పింది.

"ఈ వేళా క్లాసులో నీలా ఎవరైనా డ్రెస్ చేసుకున్నారా? కళ్ళు ఉరిమి చూసింది రేణు.

"లే. . . . దు. . . " వొళ్ళంతా చమటలు పట్టాయి. . . ఆపిల్లకి.

"చూసి నేర్చుకో. . . . . . మర్యాదగా ఉండాలి. ఎవ్వరూ కూడా నీలా వేసుకోరు. ఎప్పుడూ ఇలా రావద్దు. మైండిట్". అంది రేణు.

అంతే తరువాత ఆపిల్ల వొళ్ళంతా కప్పుకున్న డ్రెస్సుతో రావడం మొదలు పెట్టింది.

"బుద్ధివచ్చింది బాగా. . . . " అనుకున్నారు ముగ్గురూ.

స్టార్లిన్ ఎప్పుడైనా లీవు తీసుకున్నప్పుడు " మీ ముగ్గురు మానేజ్ చేయండి" అని క్లాసు అప్పగించి ట్రయినింగ్ కూడా ఇచ్చేది.

వాళ్ళని మెచ్చుకునేది. (ఆవిడ ఎవరినీ మెచ్చుకోదు. ) ఇంగిలీషులో అర్ధాలు

స్పెలింగ్ బీ. . కాంపిటీషన్స్లో ఎక్కువ సార్లు విన్ అయినా వాళ్ళు ఈ ముగ్గురు.

కాంపిటీషన్స్ పెట్టి గిఫ్ట్ ఇచ్చేది.

అయిదేళ్ళు సరదాగా గడిపేశారు. డిగ్రీ పూర్తి చేసారు.

ఇక విడిపో వాల్సిన రోజు వచ్చింది.

పార్టీ చేసుకున్నారు బోలెడు ఫోటోలు వీడియోలు తీసుకున్నారు స్టార్ లీన్ తో ను క్లాస్ అందరితోనూ.

మారియో వచ్చి "రేణు నీతో పర్సనల్గా మాటాడాలి "అన్నాడు.

రేణు ఆశ్చర్యంగా "ఏమిటో చెప్పు మారియో. . . అంది.

"మీ ఇల్లు ఎక్కడ?' చెప్పింది రేణు.

" ఓ చాలా రిచ్ ప్లేస్. వెరీ ఎక్సపెన్సివ్ టూ. ఓన్ హవుసా. . . . అన్నాడు.

"అపార్ట్మెంట్.... అంది రేణు. ఇన్ని వివరాలు ఎందుకు అడుగుతున్నాడు? అనుకుంటూ.

"నీకు ఫ్యామిలీ ఉందా...? ఊహించని ప్రశ్న అడుగుతూ.

"యా.... మై హస్బెండ్ డాటర్ సన్......... మై సన్ అల్సో లివ్ హియర్ శాండియాగో. చెప్పింది రేణు.

"ఒకే..... బాయ్ బాయ్... అని చెప్పి వెళ్ళిపోయాడు మారియో.

"ఏ మంటున్నాడు మై సన్... అన్నారు పత్రీషా లీసా.

వాళ్ళు అతన్ని "సన్ మారియో "అనిపిలుస్తారు సరదాగా.

జరిగిందంతా చెప్పి... వాడు ఎందుకలా అడిగాడు? నాకు అర్థం కాలేదు.. అంది రేణు.

"ఎందుకంటే నువ్వు అమెరికన్ సిటిజెన్ వి కదా... నీతో కలిసి వుండాలని అడిగాడు. వాడి పదిహేనుమంది బ్రదర్స్ నీ అమెరికా తీసుకు రావచ్చని ప్లాను... అయ్యుంటుంది... నవ్వింది పత్రీషా.

"వారి రాస్కెల్.. అందుకా మీ ఇండియన్స్ మా మెక్సికేన్స్ ఒకేలా ఉంటాం. కాష్ &క్యారీ గ్రోసరీ స్టోర్లో హెన్నా మెహిందీ ఎంబ్రాయిడరీ డిజైన్స్ నాకు చాలా ఇష్టం నేరుచుకున్న... ఐ లవ్ ఇండియన్స్ ఐ లైక్ ఇండియాన్స్ అంటూ.... బోరు కొట్టేవాడు.

నా వయసు ఏమిటీ వాడివయసు ఏమిటీ...... నాకు తెలిసి ఉంటే వాడిపని పట్టేదాన్ని... అంటూ రేణు కోపం తెచ్చుకుంది.

"ఇదంతా ఇక్కడ తప్పుకాదు. అమెరికన్స్ కూడా ఆలా వయసుతో పనిలేకుండా అడుగుతారు.

పూర్ ఫెలో.... వాడి ఫాదర్ మొదటి భార్య కి పన్నెండు మంది సంతానం. ఆవిడ చనిపోతే రెండో పెళ్లి చేసుకున్నాడు. ఆవిడకి నలుగురు పిల్లలు. ఇప్పుడు ఈ ఆస్తిని(పిల్లలను) మారియాకి అప్పగించి పైకి పోయాడు.

వీడు వాళ్ళని పోషించాలి. అదీ కథ. ఈ మధ్య ఇల్లీగల్ మెక్సికన్స్ని పంపేస్తున్నారుగా... ఇంతవరకూ పెళ్లి కానీ మారియో నీకు ఫామిలీ లేకపోతె చేసుకుందామని ఆశ పడ్డాడు. "అంది లీసా.

"ఇదేంటీ... మా ఇండియా జనాభాయే ఎక్కువ అని సిగ్గుపడేదాన్ని. మీ దేశంలోనూ ఉన్నారా?అంది రేణు.

"ఆహా ఎందుకు లేరూ... సౌత్ ఆఫ్రికాలో వున్నారు... బీద దేశాల్లో జనాభా అభివృద్ధికి లోటులేదు. అదే దౌర్భాగ్యం. "అంది పత్రీషా.

" మనం ఇంతదాకా నలుగురమూ మంచి ఫ్రెండ్సమి కదా.... మేరియో ఇలా మాటాడినందుకు బాధగా వుంది. " అంది రేణు.

"టేక్ ఇట్ ఈజీ రేణు! వాడు నీతో అయిదేళ్ళ ఫ్రెండ్ షిప్ చేసింది ఇందుకేనేమో... ఏ క్సస్యూజ్ హిం. "అంది లీసా.

ఇరవై అయిదేళ్ళ తర్వాత రేణు డైరీ చదువుతుంటే గతం కళ్ళముందు కనబడింది.

పత్రీషా లీసా ఫోను చేస్తూనే వుంటారు ఇప్పటికీ కల్సుకో లేదుకానీ. వాళ్ళు వృద్ధులైన భర్తలు పిల్లలు మనుమలతో తీరిక లేకుండా వున్నారు.

"మన ముగ్గురి స్నేహం "మరువరాని అనుభూతి "అనుకుంది రేణు... సంతోషంగా.

# సహాయానికి మించిన మంచి కార్యం మరొకటి లేదు

**-- రవి కుమార్ పిశుపాటి**

ఒక నిర్మానుష్యప్రాంతంలో సడన్‌గా ఒక ఖరీదైన కారు రోడ్డుపై ఆగిపోయింది. అందులోంచి దిగిన ఆమెకు దాదాపు ఒక ముప్పై నుంచి నలభై సంవత్సరాల మధ్యఉంటాయి. కారు దిగి చూస్తే టైర్ పంక్చరై ఉంది. కారులో స్టెఫినీ ఉంది కానీ తనకు టైర్ మార్చడం రాదు. కారును రోడ్డు పక్కకు తీసి సహాయం కోసం ఎదురు చూస్తోంది. సమయం చూస్తే సాయంత్రం ఆరు దాటుతోంది. నెమ్మదిగా చీకట్లు కమ్ముకుంటున్నాయి. మనసులో ఒకటే ఆందోళన. ఒక్కతే ఉంది. తోడు ఎవరూ లేరు. చలి కూడా పెరుగుతోంది. చీకటి పడితే ఎలా? చూద్దామన్నా దగ్గరలో ఒక కిలోమీటర్ దాక ఇళ్ళ జాడే లేదు. వీటన్నిటికి తోడు మొబైల్ సిగ్నల్స్ లేక సెల్ ఫోన్ పనిచేయడం లేదు. అందరూ ఆమెని చూసుకుంటూ వెళుతున్నారే కానీ ఒక్కనరమానవుడు కూడా కారుని ఆపి ఆమెకి సాయం చేద్దామని అనుకోవడంలేదు. అప్పటికే దాదాపు ఒక గంట గడిచింది. భగవంతుడా అని బిక్కుబిక్కుమంటూ కారు పక్కనే నిలబడి ఎవరైనా సహాయం చేస్తే బాగుణ్ణు అని మనసులో దేవుడ్ని ప్రార్థించుకుంటోంది.

అంతలో అటుగా వెడుతున్న ఒక బైకు ముందుకు వెళ్లి పక్కకు తిప్పి వెనక్కు వచ్చింది. ఒక వ్యక్తి బైకు స్టాండ్ వేసి, ఆమె దగ్గరకు వస్తుండటంతో. . . ఆమె సహజంగా భయపడుతుంది. . . . . ఎవరతను?

ఎందుకు వస్తున్నాడు? ఏమి చేస్తాడు? ఆందోళన మొదలైంది! అతను దగ్గరకి నవ్వుతూ వచ్చాడు? టైర్ లో గాలి లేదని గ్రహించాడు. ఆమె బెదిరిపోతోందని అతగాడికి అర్థమైంది. "భయపడకండి. నేను మీకు సహాయం చెయ్యడానికి వచ్చాను. బాగా చలిగా ఉంది కదా! మీరు కాసేపు కారులో కూర్చోండి. నేను స్టేఫినీతో టైర్ మారుస్తాను" అన్నాడు. ఆమె భయపడుతూనే ఉంది.

"నా పేరు కుమార్. నేను ఇక్కడ దగ్గరలోఒక చిన్నమెకానిక్ షాప్ లో కార్లు బాగుచేస్తూ ఉంటాను" అన్నాడు. అతను డిక్కీ తెరిచి కావలసిన సామాను తీసుకుని కారు కిందకి దూరి జాకీ బిగించి టైరు తీసి టైర్ మార్చాడు. సామాన్లు తిరిగి కారులో పెట్టాడు. ఆమె డబ్బులు తీసి ఇవ్వబోయింది. "వద్దండీ" అన్నాడు.

"మీరు కాదనకండి. మీరు ఈ సహాయం చెయ్యక పోతే నా పరిస్థితిని తలుచుకుంటే నాకు భయం వేస్తోంది" అంది.

"ఒకప్పుడు నేను కష్టాల్లో ఉన్నప్పుడు ఎవరో ఒకరు సహాయ పడ్డారు. మీకు సహాయం చెయ్యాలనిపిస్తే. . వేరెవరైనాకష్టాల్లో ఉన్నారనిపిస్తే. . . నా పేరు తలచుకుని వారికి సహాయం చెయ్యండి" అని వెళ్లి పోయాడు.

మనసులోనే కృతజ్ఞతలు చెప్పుకుంటూ ఆమె కారు నడుపుకుంటూ వెళుతుంటే ఆకలి వేయడం మొదలెట్టింది. తను వెళ్ళవలసిన ప్రాంతం చాలా దూరం ఉంది. ఆకలి, చలీ ఆమెను రోడ్డుపక్కన ఉన్న హోటల్ కి వెళ్ళేలా చేశాయి.

అదొక చిన్నహోటల్. ఒక గర్భిణీ మహిళ కస్టమర్ల టేబుల్స్ దగ్గరకి వెళ్ళి సర్వ్ చేస్తోంది. ఆమెను చూస్తుంటే నిండు గర్భిణీ అనిపించింది. డెలివరీ రోజులు దగ్గరకి వచ్చేసి ఉంటాయనిపించింది.

పాపం!! భారంగా నడుస్తూ అన్ని టేబుల్స్ దగ్గరకీ వెళ్ళి కావలసిన ఆర్డర్ తీసుకోవడం, సర్వ్ చెయ్యడం, బిల్ తీసుకుని చిల్లర ఇవ్వడం వంటి మొదలైన పనుల్ని చెక్కుచెదరని చిరునవ్వుతో, ప్రశాంతంగా నిర్వహిస్తోంది.

ఆమె తన టేబుల్ దగ్గరకి వచ్చి చిరునవ్వుతో "ఏం కావాలండీ?" అని అడిగింది. అంత శ్రమ పడుతూ కూడా చెరిగిపోని చిరునవ్వు ఆమె ముఖంలో ఎలా ఉందో? అని తన మనసులో ఆశ్చర్య పడుతోంది. భోజనం ఆర్డర్ ఇచ్చింది. భోజనం చేసి ఆమెకు ఒక పెద్ద నోటు ఇచ్చింది. ఆమె చిల్లర తేవడానికి వెళ్ళింది. తిరిగి వచ్చేటప్పటికి ఈమె కనబడలేదు. . ఈమె కూర్చున్న టేబుల్ మీద ఉన్న గ్లాసు క్రింద ఒక కాగితమూ దానికింద మరో నాలుగు పెద్ద నోట్లున్నాయి. ఆ కాగితం చదివిన హోటల్ మెయిడ్ కి కన్నీళ్లు ఆగలేదు.

అందులో ఇలా ఉంది. . .

"చిరునవ్వుతో ఉన్న నీ ముఖం నీకు బాధలు లేవేమో అన్నట్టుగా ఉంది. నువ్వు నిండు నెలలతో పని చేస్తున్నావు అంటే నీకు డబ్బు అవసరం అని అనిపిస్తోంది. నాకు ఒక మిత్రుడు సహాయ పడినట్టే అతడిని తలచుకుంటూ నేను నీకు సహాయపడుతున్నాను. నువ్వూ ఇలాగే ఇతరులకు సహాయపడు. " అని రాసి ఉంది.

హోటల్ మూసేశాక గర్భిణీ మహిళ ఇంటికి వచ్చింది. అలసిపోయి ఇంటికి వచ్చి పడుకున్న భర్త చేతి కేసి చూసింది. గీసుకు పోయిన చేతులు రక్తపు చారలతో ఉంది. మంచం మీద అతడి పక్కన కూర్చొని "డెలివరీకి డబ్బులెలాగా అని మనం దిగులుపడుతున్నాం కదా. . ఇక ఆ బెంగ తీరిపోయిందిలేండి! భగవంతుడే మనకు సహాయం చేశాడు. ఆయనకి కృతజ్ఞతలు" అంది ప్రశాంతంగా.

"మనం ఎవరికయినా మనస్ఫూర్తిగా సహాయం చేస్తే అది ఎక్కడికి వెళ్ళదు. ఆపదల్లో ఉన్న మనకు ఎలాగోలా తప్పకుండా వచ్చి చేరుతుంది" అన్నది ఈ కథ యొక్క పరమార్థం. అలానే మనం ఇతరులకు చేసిన చెడు కూడా అంతే. "ఒకటికి వందింతలై మనల్ని వెదుక్కుంటూ వస్తుంది" అందుకే మనం ఎల్లప్పుడూ మంచే చేద్దాం.

🙏🙏🙏 సర్వేజనా సుఖినో భవంతు 🙏🙏🙏🙏

# విచక్షణ

--రాజ్యలక్ష్మి. బి

నళిని ,మెసేజ్ మళ్లీ మళ్లీ చదువుకుంది. ఏదో కంగారు భయం

"నళినీ!!నువ్వు మీ అమ్మగారు చడీచప్పుడు లేకుండా కనీసం మొబైల్ నంబర్ కూడా యివ్వకుండావెళ్లిపోయారు ,నువ్వంటే నాకు పిచ్చిప్రేమ కానీ నువ్వసలు నన్ను పట్టించుకోవు ,మీ అమ్మగారు చనిపోయారని నీ ఫ్రెండ్ నీరజ చెప్పింది. నీరజ ను యెదోవిధం గా మాయచేసి నంబర్ సంపాదించాను ,నువ్వు పనిచేసే ఆఫీసుకూడా తెలుసుకున్నాను. పాపం ఒక్కదానివే అయ్యావు ,వారం రోజుల్లో వచ్చి నిన్ను పెళ్లి చేసుకుంటాను.

కృష్ణ మెసేజ్ చదువుతున్నకొద్దీ దుఃఖం ముంచుకొస్తోంది నళినీ కి. తండ్రి చిన్నప్పుడే చనిపోయాడు సీతమ్మ తన నెలల బిడ్డ నళినీని అపురూపం గా పెంచింది. పుట్టింటి ,అత్తింటి ఆధారం తీసుకోకుండా ఆత్మాభిమానం తో కుట్టుమిషన్ పెట్టుకుని ఆ ఆదాయం తో నళినీని చదివించింది నళిని అమ్మకష్టం చూస్తూ అర్థం చేసుకుంటూ పెరిగింది. తను పెద్దయ్యాక వుద్యోగం చేసి అమ్మను సుఖపెట్టాలి అదే తన ధ్యేయం ,చదువు తప్ప మరో ఆలోచన లేదు ,అలా అనీ సరదాలు చంపుకోలేదు ,ఫ్రెండ్స్ , ఆటలు చలాకీతనం అన్నీ వుండేవి. సీతమ్మ అంటే ఆ వూళ్లో గౌరవం ,మర్యాద వుండేవి. కృష్ణ జులాయి గా తిరిగే బాధ్యతలు తెలియకుండా పెరిగాడు అందుకు తోడు దుర్వ్యసనాలు. నళిని ని యెలాగైనా పెళ్లి చేసుకోవాలని ప్రయత్నిస్తున్నాడు. అందుకే అతను వస్తున్నాడంటే నళినికి భయం పట్టుకుంది. నళిని వుద్యోగం వచ్చిన తర్వాత అమ్మను తనతో తెచ్చేసుకుంది. పదిహేను రోజుల క్రిందట అమ్మ గుండెపోటుతో చనిపోయింది. తన సంపాదనతో అమ్మను సుఖపెట్టాలనుకుంది కానీ ఆవిడ కూతురి సంపాదన అనుభవించకుండానే చనిపోయింది నళిని తనపెళ్లి యెప్పుడూ ఆలోచించలేదు. ఆఫీసులో యెవరితో అతిచనువు లేదు. సాటి వుద్యోగులు శివ ,మధు అప్పుడప్పుడు తనల్ని పలకరిస్తారు. మధు హుందాగా వుంటాడు. మితభాషి. ఆడవాళ్లతో రిజర్వ్ గా వుంటాడు. శివ. మాత్రం నవ్వుతూ తనల్ని చూస్తూవుంటాడు నళినికి చిరాగ్గా వుంటుంది.

తలుపు చప్పుడయ్యింది ,తలెత్తిచూసింది నళిని.

శివ వచ్చాడు ,"నళిని గారూ యెలావున్నారు? నేను మా వూరినించి యివాళ వచ్చాను ,మీ అమ్మ చనిపోయారని తెలిసింది ,ఏదైనా సాయం కావాలంటే చెప్పండి "అన్నాడు శివ.

"శివ గారూ నాకు మీ సాయం అవసరం లేదు ,యిలా యెప్పుడూ మా యింటికి రాకండి ,అనవసరం గా అపోహలకు తావివ్వయకండి "అంటూ అతన్ని కోపం గా చూసింది.

"మీరు చిరాకు లో వున్నట్టున్నారు , నేనున్నాని మర్చిపోవద్దు "అంటూ శివ వెళ్లిపోయాడు. నళిని కి మధు గుర్తుకొచ్చాడు మనసు శివ స్నేహం కోరడం లేదు ,మధు స్నేహాన్ని కోరుతున్నది. కృష్ణ వచ్చేలోగా తనకు మగతోడుకావాలి , మధు సాయం అడగాలి అనుకుంది

మర్నాడు ఆఫీస్ లో లంచ్ టైం లో మధు ని తానే పలకరించింది. మధు వచ్చి కుర్చీ జరుపుకుని కూర్చున్నాడు.

"మధు గారూ మీ సాయం కావాలి. మనసంతా కంగారు గా వుంది "అంటూ నళిని అటుగా వెళ్తున్న శివ ను చూస్తూ మొహం తిప్పేసుకుంది. శివ వాళ్లిద్దరినీ చూస్తూ వెళ్లిపోయాడు.

"నళినీ ,తప్పకుండా సాయం చేస్తాను ,"అన్నాడు. సాయంకాలం యిద్దరూ పార్కు కి వెళ్లారు. నళిని కృష్ణ గురించి తన భయం ,ఒంటరితనం గురించి చెప్పాలనుకుంది. ఇంతలో ఆఫీసులో వుద్యోగి రాజా మధును చూసి రమ్మని సైగ చేసాడు. మధు కొంచెం దూరం గా నిల్చున్న రా జా దగ్గరికి వెళ్లాడు

"అబ్బో ఘటికుడవే ,పిట్ట వల్లో పడింది ,నీలిమ ,రేఖ ,రవళి ,రాధ యిప్పుడు నళిని ఏం అదృష్టం" అంటూ కన్ను గీటాడు. మధు "ఉష్ పెద్దగా అనకు ,పిచ్చిది వల్లో పిట్టను నెమ్మదిగా వొళ్లో పడేలా చేసుకోవాలి ,తర్వాత పిట్టను రెక్కలు కోసితోసెయ్యాలి "చాలా చిన్న గొంతు తో నవ్వుతూ అన్నాడు.

నళినికి వాళ్ల సంభాషణ వినపడింది. దిమ్మతిరిగింది. మధు యింత నీచుడా !యింకా నయం పూర్తిగా నమ్మకముందే అతని గుణం తెలిసింది. ఆమ్మో యెంత ప్లాన్ వేసాడు అనుకుంటూ రివ్వున లేచేసి మధును అసహ్యం గా చూస్తూ ముందుకు నడుస్తుంటే మట్టిలో పిచ్చిగీతలు గీసుకుంటున్న శివ కనిపించాడు. అనవసరం శివ ను అపార్థం చేసుకుంది. . అతని ప్రక్కన కూర్చుంది. శివ ఠక్కున లేవబోయాడు. నళిని చొరవగా అతని చేయి పట్టుకుంది. శివ నిశ్రేష్టుడయ్యాడు. "శివ గారూ మీ చేయి జీవితాంతం నాకు ఆధారం ,ఆప్యాయత ,ఆలంబనం కావాలి "కళ్ళనిండా నీళ్లతో అతన్ని చూసింది.

శివ తన్ను తాను గిల్లుకున్నాడు. కల కాదు నిజం ! "నళినీ "అంటూ తన హృదయానికి హత్తుకుంటూ నుదిటిని ముద్దెట్టుకున్నాడు. నళిని జీవనం గమ్యం యిప్పుడు శివ జీవనం గమ్యం. లో కలిసిపోయి విరితావులను విరజిమ్మింది ! కృష్ణ అనే ముల్లు చీపిరితో విసురుగా గాల్లో కొట్టుకుపోయింది.

★★★★★

# మొహమాటం

--లక్ష్మీశర్మ త్రిగుళ్ళ

"రాధ ... నాకు సెలవులు దొరికాయి నేను ఇండియాకు వెళుతున్నాను," ఆఫీసు నుండి వస్తూనే చెప్పాడు శరత్ సంతోషంతో. మూతి ముడుచుకుని మాట్లాడకుండా కూర్చుంది రాధ.

" రాధ... విన్నావా నేను చెప్పింది ఏం మాట్లాడవేంటి? ఓహో నేను ఒక్కడినే వెళుతున్నానే కోపమా, మరేం చెయ్యను చెప్పు! నేను వెళ్ళక ఎన్ని సంవత్సరాలైంది, కరోనా వచ్చినప్పటినుండి ఇండియాకు వెళ్ళలేకపోయాను, నిన్ను పిల్లలను తీసుకవెళదామంటే మీకు వీసా ప్రాబ్లమ్ ఉంది, స్టాంపింగ్ కు స్లాట్లు దొరుకుతులేవు ఒకటి కుదిరితే ఒకటి కుదరడంలేదు, నాకన్నా అవకాశం దొరికింది కాబట్టి వెళ్ళి వస్తాను, నువ్వు అలా కోపంగా ఉంటే ఎలా చెప్పు," రాధను తన వైపు తిప్పుకుంటూ లాలనగా అడిగాడు.

" అదికాదండి ... మీరు లేకుండా పిల్లలను పెట్టుకుని ఒక్కదాన్ని ఎలా ఉండాలో భయంగా ఉంది, మీరు ఎన్ని రోజులు వెళుతున్నారు, మీకేం మీరు హాయిగానే ఉంటారు మీ వాళ్ళతో , మాకిక్కడ ఏమి తోచక పిచ్చిలేస్తుంది," అతని ఎదమీద తలపెట్టి బాధపడుతూ అన్నది.

" రాధ ... మరీ చిన్నపిల్లలాగా చేస్తున్నావు? చదువుకున్నదానివి పైగా ఉద్యోగం చేస్తున్నావు అయినా భయపడుతున్నావెందుకు? ఎలాగు వర్క్ ఫ్రం హోం కదా ! నీకు కారు డ్రైవింగ్ వచ్చు, పిల్లలను స్కూల్ కు పంపించి నువ్వు వర్క్ చేసుకుంటే సరిపోతుంది, అయినా ఎన్నిరోజులు వెళుతున్నాను రాధ... రెండువారాలే కదా! ఎంతలో గడిచిపోతాయి చెప్పు," అన్నాడు ప్రేమగా తలనిమురుతూ.

" మీకేం మీరలానే చెబుతారు, పెళ్ళై ఇన్నాళ్ళనుండి మనిద్దరం విడిచిపెట్టి ఎన్నడన్నా ఉన్నామా చెప్పండి, ఇంత తొందరేమొచ్చింది కొన్నాళ్ళాగితే అందరం కలిసి వెళ్ళి వచ్చేవాళ్ళం , మా కోసం ఆగిపోవచ్చు కదా! అంది బుంగమూతి పెడుతూ.

" అదికాదు రాధ ... నాకు మాత్రం మిమ్మల్ని విడిచి వెళ్ళాలంటే బాధ లేదనుకున్నావా? కానీ తప్పదు మా అమ్మకు కరోనా వచ్చి మనిషి బతకదనే చెప్పారట డాక్టర్లు, ఏదో మా అదృష్టం బాగుండి మా అమ్మ ఆ గండనుండి బయటపడింది , అప్పటినుండి నా మీదనే మనసు పెట్టుకుంది , నువ్వే చెప్పు మా అమ్మకోసం నేను వెళ్ళాలా వద్దా?," అడిగాడు తల్లి గుర్తుకురాగానే బాధపడుతూ.

" సరే లెండి... అత్తయ్య కోసం వెళ్ళొద్దని నేను మాత్రం ఎందుకు చెబుతాను వెళ్ళిరండి," అంది.

" అదీ ...మా మంచి రాధ," అంటూ "ఓరేయ్ పిల్లలు మీకోసం ఇండియా నుండి ఏమేం కావాలో ఒక లిస్టు తయారుచేసుకుని నాకు చెప్పండి, రాధ ... నువ్వు కూడా మనకు ఏమి తీసుకరావాలో ఆలోచించి తొందరగా రాసి పంపించు, ఎందుకంటే బరువెంతుంటుందో చూసుకోవాలి కదా ! దాన్ని బట్టి అవసరమున్నవన్నీ తెస్తాను, ఓకే మరి టాటా బాయ్ పిల్లలు," పిల్లలిద్దరిని దగ్గరకు తీసుకుని ముద్దుపెట్టుకుని వెళ్ళిపోయాడు శరత్.

" హలో శరత్ ... ఇండియాకు వెళ్ళవట కదా! ఆఫీసులో నువ్వు కనపడకపోతే అజయ్ ను అడిగితే చెప్పాడు, నాకొక చిన్న హెల్ప్ చెయ్యాలి, మా అవిడ కడుపుతో ఉంది వాళ్ళు వద్దామంటే వీసాలు దొరకడంలేదు, ఏదో సామాను పంపిద్దమనుకున్నారు కొరియర్ చెయ్యండి డబ్బులకోసం ఇబ్బందిలేదని అన్నాను, కాకపోతే ఆ మురుకులు చక్కిలాలు సున్ని ఉండలు , కొరియర్లో పంపితే విరిగిపోతాయని అంటున్నారు, ఎలాగు నువ్వు వస్తున్నావని తెలిసి మా అత్తగారి వాళ్ళకు చెప్పాను తీసుకరాగలవా," అడిగాడు సురేశ్.

" అలాగలాగే... తప్పకుండా తీసుకువస్తాను నాకేం ఇబ్బందిలేదు, మీ వాళ్ళను తెచ్చివ్వమని చెప్పు ఓకే ఉంటా," చెప్పాడు శరత్.

" హలో రాధ... పిల్లలు నువ్వు బాగున్నారు కదా! పిల్లలు పడుకున్నారా? నువ్వింకా లిస్టు పంపలేదు ఏం తేవాలో," అడిగాడు.

" అయ్యో మరిచిపోయానండి... మీకు ఒక విషయం చెప్పాలి అనుకుంటూనే మరిచిపోతున్నాను అదేనండి మా స్నేహితురాలు విరజ వాళ్ళమ్మాయి పెద్ద మనిషి అయిందట, పాపం వాళ్ళెవరూ రాలేకపోతున్నారట అందుకని... మీరు వచ్చేటప్పుడు వాళ్ళమ్మగారు వాళ్ళు, పట్టుచీర ఇంకా బంగారు నగలేవో ఇస్తారట తీసుకరండి, పాపం విరజకు ఏడుపొకటే తక్కువ, అమ్మాయికి ఫంక్షన్ ఎలా చెయ్యాలి అని మొన్న మనింటికి వచ్చినప్పుడు బాధపడుతుంటే నేనే చెప్పాను మీరు తెస్తారని మరిచిపోకండి," అంది.

" సరే మరి మనకేం తీసుకరావాలి చెప్పు షాపింగ్ కు వెళదామనుకున్నాను," అడిగాడు శరత్.

" మా అమ్మకు చెప్పాను, మన తాన్వికి పట్టులంగాలు కుట్టించిందట , అలాగే నాకు ఏవో పట్టుచీరలు తీసిందట, మన బాబుకు మీకు డబ్బులిస్తారట డ్రెస్సులు కొనుక్కోండి, ఇంకా ఏం కావాలో రేపు చెబుతాలేండి నిద్ర వస్తుంది పడుకుంటాను," అంది.

"బాబు --- ఎప్పుడొచ్చావు? మీ నాన్న నిన్న కలిసారు చెప్పలేదు నువ్వొచ్చినట్టు, ఉంటావా ఓ నెలరోజులు," అడిగాడు అతను. షాపులో బాబుకోసమని బట్టలుకొంటుంటే కలిసాడు శరత్ చిన్నప్పటి స్నేహితుడి తండ్రి.

" ఆ బాగున్నానంకుల్ --- నేనొచ్చి వారం అయిపోయింది వచ్చే వారం వెళుతున్నా, రాజు ఎలా ఉన్నాడు ఒకసారి రమ్మని చెప్పండి వాణ్ణి," చెప్పాడు శరత్.

" అలాగే బాబు --- బాబు నువ్వు వెళ్ళే ముందు మా అమ్మాయి కోసం కొత్తగా పెట్టిన పచ్చళ్ళు ఇస్తాను తీసుకపోగలవా? మా అల్లుడికి మాగాయ చాలా ఇష్టం మా వాడితో పంపిస్తాను," అన్నాడు.

" అలాగే పంపించండి, కాకపోతే మరీ ఎక్కువ కాకుండా చూడండంకుల్," చెప్పాడు. ఏమిటో మొహమాటానికి పోయి ఎవ్వరేమిచ్చిన కాదనలేకపోతున్నాను. కరోనా వచ్చినప్పటినుండి విమానంలో సూట్ కేసుల బరువుతగ్గించారు, నాకున్న సూట్ కేసులు చిన్నదొకటి పెద్దదొకటి వీళ్ళందరిచ్చేవాటితోనే నిండిపోతే. పిల్లలకు ఏం తీసుకవెళతానో ఏంటో అర్ధంకావడంలేదు అనుకున్నాడు మనసులో.

" ఓరేయ్. అన్నయ్యా--- మా ఫ్రెండ్ వాళ్ళు వాళ్ళన్నయ్య కోసం ఏదో ఇస్తారంటా, నువ్వేం ఇబ్బంది పడనవసరంలేదట, వాళ్ళు ఏయిర్ పోర్ట్ దగ్గరకే వచ్చి తీసుకుంటారట," చెప్పింది శరత్ చెల్లెలు వసుధ కాలేజి నుంచి వస్తూనే.

" అబ్బా ఏంటి చెల్లి--- చూసిన వాళ్ళందరి సామాను పట్టుకుపోవాలంటే నేనేమన్నా కొరియర్ సర్వర్ నా చెప్పు, వాళ్ళంతగా పంపించాలంటే కొరియర్ చేసుకోమ్మను నాకు కుదరదని చెప్పు," అన్నాడు కోపంగా.

" చూసావా అమ్మా --- అన్నయ్య నామీద ఎలా కోపానికి వస్తున్నాడో," ముఖం చిన్నబుచ్చుకొని తల్లికి పిర్యాదు చేసింది.

" అదేంటిరా పాపం దానిమీదకు అంతలా అరిచావు, ఏదో పిల్లలకోసం వాళ్ళు ఏమైనా ఇస్తున్నారేమో కాదనలేము కదా! పాపం దాన్ని చూడు ఎలా బాధపడుతుందో నువ్వు దానిమీదకు గట్టిగా అరిచావని," అంది శరత్ వాళ్ళమ్మగారు.

" సారీ రా వసూ--- మా బంగారు తల్లి కదా! మీ ఫ్రెండ్ వాళ్ళను తెచ్చివ్వమను తీసుకవెళతానని చెప్పు సరేనా," అంటూ చెల్లిని బుజ్జగించాడు.

" బాబు --- రేపు మనం పెళ్లికి వెళుతున్నాం , అక్కడికి మనవాళ్ళందరూ వస్తారు అందరిని కలిసినట్టుంటుంది," అన్నాడు శరత్ తండ్రి.

" అలాగే నాన్న వెళదాం చాలా ఏళ్ళైంది అందరిని కలిసి, ఒక్కొక్కరింటికి వెళ్ళి కలిసే టైంలేదు పెళ్లిలో అయితే అందరిని ఒకే దగ్గరకలవచ్చు," అన్నాడు శరత్.

అయ్య బాబోయ్ ఈ పెళ్లికి ఎందుకొచ్చానా అని తలపట్టుకుని కూర్చొన్నాడు శరత్. మా వాడికి ఇదిస్తాము తీసుకవెళతావా, మా మనవరాలికోసం అదిస్తాము, మా అమ్మాయికి బంగారం ఇస్తాము ఇస్తావా? మా కోడలు కడుపుతో ఉంది కొన్ని కజ్జికాయలు అరిసెలు చేసిస్తా అందిస్తావా అని ఒకరుకాకపోతే ఒకరు అడుగుతుంటే, వాళ్ళకు కాదని చెప్పలేకపోతున్నాడు.

" అదేమిట్రా అబ్బాయ్ అలా ఉలుకుపలుకు లేకుండా కూర్చున్నావు? ఏదో మనవాడివి కదా అని కొంచెం సామాను తీసుకవెళతావేమోనని అడిగాను , ఆ మాత్రం దానికే ఇలా తలపట్టుకుంటే ఎలాగబ్బాయ్, అయినా నువ్వేం మోసుకోపోవు కదా! ఆ విమానంలో నీ సూట్ కేసు పడేశావంటే అదే మోసుకపోతుంది, దానికే నువ్వేదో బరువుమోస్తున్నట్టు బాధపడుతున్నావు," అంది బామ్మ వరుసవుతున్న శాంతమ్మ.

సుర్రుమంది శరత్ కు ఆవిడ మాట్లాడేమాటలకు. పల్లెటూరి మనుషులు ఏం తెలుసు వీళ్ళకు అనుకున్నాడు మనసులో. పైకి మాత్రం నవ్వలేక నవ్వాడు తప్పదన్నట్టుగా. బయలుదేరే రోజు రానేవచ్చింది సామానంతా ముందేసుకుని సర్దడం మొదలుపెట్టాడు శరత్. ముందు అందరూ ఇచ్చిన వస్తువులన్ని సర్దేసరికి పెద్ద సూట్ కేసు నిండిపోయింది. చిన్న సూట్ కేసులో తను వచ్చేటప్పుడు తెచ్చుకున్న బట్టలు సర్ధేశాడు. అయిపోయింది ఇక పిల్లలకోసం తీసుకున్న బట్టలు, అత్తగారు వాళ్ళిచ్చిన బట్టలు, స్వీట్సు ఇంటికి కావలసినవన్ని అలానే ఉండిపోయాయి ఏం చెయ్యాలో ఎలా తీసుకవెళ్ళాలో తోచక చూస్తూ కూర్చున్నాడు.

" ఒరేయ్ ఏంట్రా అలా కూర్చుండిపోయావు, త్వరగా సర్ధరా మళ్ళీ వాళ్ళో వీళ్ళో వస్తుంటారు, భోజనాలు అవి కానిస్తే కాసేపు అలా నడుం వాల్చుదుగానీ," అంది శరత్ తల్లి.

" అమ్మో అమ్మా... ఇంకా ఎవరిని రావద్దని చెప్పవే, వాళ్ళు వచ్చి ఇంకా ఏమైన ఇచ్చారంటే చాలా కష్టం, చూడమ్మా... వద్దంటే అందరికి కోపాలు వస్తాయి, ఇప్పుడు నా సామాను తీసుకపోవడానికే దిక్కులేదు, వెధవ మొహమాటనికిపోయి అందరు ఇచ్చినవన్ని తీసుకున్నాము, మన సామానుకు బోలేడు డబ్బులు కట్టి తీసుకపోవాలి తెలుసా," గుర్రుగా చెల్లెలి వైపు చూస్తూ అన్నాడు.

" పోనిలేరా ... పాపం వాళ్ళు ఏమంత ఇచ్చారురా? కిలో రెండుకిలోల కంటే ఎక్కువేం ఇవ్వలేదు కదా!

మంచితనంతో నువ్వు తీసుకవెళుతున్నావు, అక్కడ వాళ్ళు ఎంత సంతోషపడతారో ఇవి చూసి, నువ్వు వెళ్ళాక మళ్ళీ అందరు వచ్చి నాకు చెబుతుంటారు సంతోషంతో, అప్పుడు నాకెంత ఆనందమేస్తుందో తెలుసా," నవ్వుతూ కొడుకు తలను చేతులతో రాస్తూ అంది.

అయ్యో అమ్మా మీకర్థం కాదు నా పరిస్థితి , మీరు అందరి సంతోషం చూసి మురిసిపోతారు. సరేలే ఏం చేస్తాం తీసుకున్నాక తప్పుతుందా అనవసరంగా అనుకోవడం తప్పితే లోపలే అనుకుంటూ నవ్వుతూ తల్లిని చూసాడు.

" ఏమండోయ్ శ్రీవారు--- ఏంటి--- పైస పైసకు లెక్కచూసే మారాజులు , మాకోసం చాలానే తెచ్చినట్టున్నారు ఏం తెచ్చారేంటి ? పరవాలేదే నేను రాకున్నా కూడా మీకు తెలిసిందన్నమాట, ఇంటికి అవసరమైనవన్ని తీసుకొచ్చుకోవాలని ," అంది సంతోషం పట్టలేక. శరత్ తెచ్చిన సూట్ కేసులు కాక ఎక్సట్రా అట్టడబ్బాలని చూసి.

" ఆ ఆ --- తెచ్చాను తెచ్చాను చూద్దువుగానీ తీరికగా, ముందు నాకు ఆకలిగా ఉంది కాఫీ ఇవ్వు రాధ,". ఒక్కొక్కటి బయటకు తీసి వాళ్ళపేర్లు చదువుతూ జరిగిందంతా చెబుతుంటే రాధకు కోపం నశాళానికి అంటింది.

" ఏంటండీ మీరు --- మాకు ఏదైనా కొనమంటే డబ్బులుదండగా అంటారు, ఇప్పుడు ఉత్తపుణ్యానికి వంద డాలర్లు ఖర్చుపెట్టారు, మొహమాటనికి పోతే ఇలాగే ఉంటుంది , మాకోసం ఇంకా ఏమేమో తెచ్చారని మురిసిపోయాను, అంతేలెండి దేనికైనా రాసిపెట్టి ఉండాలేండి," నసుగుతూ విసుక్కుంటూ తన కోసం తెచ్చిన సామాను చూస్తూ ముక్కున వేలువేసుకుంది రాధ. రాధను చూస్తూ మారు మాట్లాడకుండా చూస్తూ నిలుచున్నాడు శరత్.

***** **** ***** ***** ****** ***** ******* *****

# ఉపవాసి

**శ్రీ పెయ్యేటి రంగారావు, నార్త్ కెరోలినా**

వాగీశ్వరేశ్వరరావుకి అరవై ఏళ్ళు నిండాయి. మొన్న జనవరి నెలలోనే పదవీవిరమణ చేసాడు. ఆయన తండ్రిగారు దిగువ మధ్యతరగతికి చెందిన ఆసామీ. అందువల్ల వాగీశానికి తన తదనంతరం ఆస్తిపాస్తులేమీ ఇవ్వలేక పోయారు. ఐతే వంశపారంపర్యంగా దక్కిన ఆస్తి అంటూ రేపు వాగీశ్వరేశ్వరరావు నలుగురికీ చెప్పుకోడానికైనా కావాలి కనక మధుమేహాన్ని ఇచ్చి కాలం చేసారు. వాగీశం భార్య పేరు లలితాంబ. ఆవిడ తెలుగులో ఎం. ఏ. చేసారు. పెయ్యేటి శ్రీదేవిగారి 'బియ్యంలో రాళ్ళు ' అన్న కథల పుస్తకం మీద పరిశోధన చేసి తెలుగు విశ్వవిద్యాలయం నుంచి పి. హెచ్. డి. తీసుకున్నారు. ఆవిడకి సాహిత్యం అంటే విపరీతమైన పిపాస. ప్రాచీనాంధ్ర సాహిత్యం నించీ, ఆధునిక సాహిత్యం దాకా అన్నిటినీ కాచి వడపోసేసారు. ఇంకా వడ పోస్తున్నారు కూడాను. ఆమధ్యన తన భర్తతో కలిసి లీవ్ ట్రావెల్ కన్సెషను మీద ఢిల్లీ, ఆగ్రా, చండీఘర్ వెళ్ళడం జరిగింది. చండీఘర్ లో ఒక సూపర్ మార్కెట్ లో సరుకులు కొంటుండగా ఒకావిడెవరో పంజాబీడ్రస్సులో కాకుండా అచ్చంగాతెలుగింటి ఆడపడుచా అనిపించేలా నిండుగా చీర కట్టుకుని షాపింగ్ చేస్తోంది. ఆవిడ కేసి దీక్షగా చూస్తూంటే, ఉన్నట్లుండి ఆవిడ కూడా లలితాంబ కేసి చూడడం జరిగింది. ఇద్దరి చూపులూ ఒక్క క్షణం కలుసుకున్నాయి. ఆవిడ చకచకా లలితాంబ దగ్గిరకి వచ్చి, 'మిమ్మల్ని ఇక్కడ ఎప్పుడూ చూడలేదే? కొత్తగా వచ్చారా? ఎక్కడుంటున్నారు?' అని అడిగేసరికి లలితాంబ గారికి ప్రాణం లేచొచ్చింది. ఊరు కాని ఊర్లో ఒక తెలుగావిడ ప్రేమగా దగ్గరకొచ్చి పలకరించేసరికి సంతోష పడిపోతూ అంది, 'నా పేరు లలితాంబ అమ్మా. మేము లీవ్ ట్రావెల్ కన్సెషన్ మీద ఇటువైపు వచ్చాం. మాది హైదరాబాద్. ' అంది.

ఆవిడ లలిత గారి చేతిలో వున్న పుస్తకం కేసి చూస్తూ 'ఆ పుస్తకం ఏమిటండీ?' అని అడిగింది.

లలితగారు గర్వంగా అంది, 'ఇదా? 'బియ్యంలో రాళ్ళు' అని పెయ్యేటి శ్రీదేవిగారి కథల సంపుటి. ఆవిడ మంచి రచయిత్రండి. '

'అలాగా? ఆవిడని మీరెరుగుదురా?'

'ఓ. తెలియకేం? ఈ పుస్తకాన్ని ఆవిడే నాకు ప్రజెంట్ చేసారు. '

'ఓహో, అలాగా? ఈ పుస్తకాన్ని చదివారా?'

'ఇంకా లేదండీ. ప్రయాణంలో చదువుదామని తెచ్చుకున్నాను. '

'బాగుందండీ. ఐతే ఒక్కసారి చివరి అట్ట చూడండి. ' ఆవిడ చిరునవ్వుతో అంది.

లలితాంబ పుస్తకం తిరగేసి చూసింది. చివరి అట్టమీద రచయిత్రి ఫొటో వుంది.

ఆ ఫొటో చూసేసరికి లలితాంబ కంగారు పడిపోయింది. ఐనా వెంటనే తేరుకుని నవ్వేస్తూ అంది, 'నా ఖర్మ. తెలుగు రాష్ట్రాలకి ఇంత దూరంగా వచ్చాను కదా, సొరకాయలు కోసేద్దామనుకున్నాను. కాని ఈ పుస్తకం రాసిన రచయిత్రి తోనే నేను ముఖాముఖి మాట్లాడుతున్నానని గమనించలేక పోయాను. పుస్తకం కొనగానే కాస్త ముందు పేజి, చివరి పేజీ చూసినా నాకీ అవస్థ తప్పేది కదా?

శ్రీదేవిగారు ఆవిడ చేతులు పట్టుకుని అంది, 'అయ్యో, అలా అనుకోకండి లలితాంబ గారూ. కొన్నివేల మైళ్ళపాటు ఇంత బరువైన పుస్తకాన్ని మోసుకుంటూ వచ్చారంటే నాకెంత ఆనందంగా వుంటుందో ఆలోచించండి. రండి, కాస్త కాఫీ తాగుదాం.'

కాఫీ తాగుతూ పెయ్యేటి శ్రీదేవిగారు, లలితాంబగారు చాలా హాయిగా మాట్లాడుకున్నారు. ఆప్యాయతను ఇచ్చి పుచ్చుకున్నారు.

శ్రీదేవిగారు అన్నారు, 'రేపు మీరు మీ శ్రీవారితో కలిసి మా ఇంటికి భోజనానికి రండి.'

'అయ్యో లేదండీ, మేము రేపు తిరిగి వెళ్ళిపోతున్నాం. మిమ్మల్ని కలుసుకున్నందుకు నాకు చాలా సంతోషంగా వుంది. ఈ పుస్తకం మీద మీ ఆటోగ్రాఫ్ ఇవ్వండి.'

శ్రీదేవిగారు 'ఆ పుస్తకం ఉంచండి. మీకు ఇంకో పుస్తకం కూడా ఇస్తాను.' అని సంతోషంగా హేండ్ బ్యాగ్ లోంచి పెన్ను, 'శివరాత్రి మాహాత్మ్యం' అన్న పుస్తకం తీసి, ఆ పుస్తకం మీద 'కలుసుకున్న ఆరు క్షణాలలోనే అత్యంత ఆప్తురాలిగా మారిపోయిన లలితాంబ గారికి ప్రేమతో' అని రాసి సంతకం పెట్టి ఇచ్చింది.

లలితాంబగారు సంతోషంగా ఆ పుస్తకం తీసుకుని పద్మినిగారి నుంచి శలవు తీసుకుంది.

కాని ఆ పుస్తకం తన భర్తను చిత్రహింసలకి గురి చేస్తుందని పాపం, ఆవిడ ఆ క్షణంలో ఊహించలేదు!

★★★★★★★★★★★★★★★★★★★★★★★★★★★★★

వాగీశంగారు మంచి పుష్టిగా వుంటాడు. అందమైన పొన్నకాయ లాంటి బొజ్జ. అవును మరి! బొజ్జ వుండకేం చేస్తుంది? మంచం మీంచి లేవకుండానే అతడి ఆలోచనలు తిండి మీదకు వెళ్తాయి.

'ఇవాళ లలిత టిఫిను ఏం చేస్తోంది చెప్మా? ఉప్మా కాకూడదు. హిరణ్యకశిపుడికి శ్రీహరి వైరి అయినట్లు, తనకు ఆజన్మ శత్రువైన ఉప్మా చెయ్యకుండా వుంటే చాలు. అసలు ఈ ఆడవాళ్ళ మనస్తత్వం మగాళ్ళకి చచ్చినా అర్థం కాదు. తనకి ఇష్టం లేదు మొర్రో అన్నా, వారానికి ఒక్కసారైనా ఉప్మా చెయ్యకుండా వుండదు. ఐనా ఏ మాటకామాటే చెప్పుకోవాలి. ఆవిడది

అమృతహస్తం. ఉప్మా చేసిందంటే చివరి బొంబాయి రవ్వ పిసరు కూడా ప్లేటులో ఉంచకుండా నాకెయ్యాల్సిందే. తను పూరీ, కూర చెయ్యమని అడుగుతాడు. ఆవిడ ఇడ్లీ ఎదర పెడుతుంది. తను పెసరట్టు కాస్త అల్లం, జీలకర్ర, పచ్చిమిరపకాయలు దట్టించి చెయ్యమని అడుగుతాడు. అసలు పెసరట్టు మీద ఆరారగా అవన్నీ చల్లాలి. అంతేగాని పిండిలోనే అల్లం, పచ్చిమిర్చి కలిపేసి రుబ్బెయ్యకూడదు. ఐనా ఆవిడ వినదు. అలాగే పూరీకూర అంటే ఆలూగడ్డలు, ఉల్లిపాయలు సమపాళ్లలో వుండి, కూర పసుపు రంగులో వుండాలి. ఊహు! అది ఆవిడకి గిట్టదు. కూరనిండా క్యారెట్టు ముక్కలు, బఠాణీలు గుప్పిస్తుంది. నాకీ ఇంగ్లీషు కూరలు వద్దు మొర్రో అంటే వినదు. ఆరోగ్యానికి మంచిదట. అలాగే పవిత్రమైన, మల్లెపూల లాంటి ఇడ్డెన్లు కావాలి నాయనోయ్ అంటే, రాగిపిండి కలిపి తామస ప్రవృత్తితో రగిలిపోతున్న తామ్రవర్ణపు ఇడ్లీలు మొహాన పడేస్తుంది. ఏమంటే, బలమట! ఏం చేస్తాడు? వంటిల్లు ఆవిడ సామ్రాజ్యం! అందుకని ఆవిడ ఏం వండినా తినాల్సిందే. '

ఇలా ఆలోచించుకుంటూ మంచం మీంచి లేస్తాడు. ఇంక మొహం కడుక్కోవడం తరువాయి, ఉపవాసం బద్దలుకొట్టాలంటూ (బ్రేక్ ఫాస్ట్), ఉపాహారం మీద దండయాత్ర చేస్తాడు. లలితగారికి వాగీశం పిచ్చలన్నీ తెలుసు. అందుకని, ఆయన మొహం కడుక్కుని వచ్చేలోపే, హాల్లో టేబుల్ మేట్ మీద టిఫిన్ ప్లేటు వుంచి, టి. వి. ఆన్ చేసి, రిమోట్ అక్కడే వుంచి, మిగిలిన పనులు చూసుకుంటుంది. ఆయనకి ఆవురావురుమంటూ టిఫిను తినడం ఇష్టం వుండదు. చక్కగా టి. వి. లో ఛానెల్సు మార్చుకుంటూ, కాస్త కాస్తగా టిఫిను తింటాడు. ఆ రుచిని ఆస్వాదించాలట! అందుకని టిఫినులోకి టి. వి. కార్యక్రమాలని నంచుకోవాలట. !

అటువంటి వాగీశంగారు యాత్రలన్నీ ముగించుకుని ఇంటికి వచ్చిన మర్నాడు పొద్దున్న టిఫిను తింటూండగా, పక్కన కుర్చీలో పడివున్న 'శివరాత్రి మాహాత్మ్యం' అన్న పుస్తకాన్ని చూసాడు. ఏమిటా అని పేజీలు తిరగేస్తుంటే అందులో పెయ్యేటి రంగారావు గారు రాసిన 'శివరాత్రి వ్రతం ' అన్న వ్యాసం కనిపించింది. యాధాలాపంగా ఆ వ్యాసం చదివాడు. కొంచెం ఆసక్తికరంగా అనిపించింది.

ఒక బోయవాడు అడవికి వేటకు వెళ్ళాడట. వేట ఏమీ దొరక్కపోవడంతో రోజంతా తిండి లేకుండా గడిపాడట. రాత్రి ఐపోయే సరికి క్రూరమృగాలుంటాయని చెట్టు మీద కూర్చున్నాడట. రాత్రంతా నిద్ర లేకుండా గడిపాడట. అతడు శివరాత్రినాడు ఏమీ తినకుండా వుండడం వలన ఉపవాస ఫలాన్ని, రాత్రంతా మేలుకుని వుండడం వలన జాగరణ ఫలాన్ని, అతడు రాత్రి ఎక్కిన చెట్టు మారేడు చెట్టు కావడం వలన, అతడి చేతిని తాకుతూ కిందకు రాలిన ఆకులు కింద భూగర్భంలో ఎన్ని కాలాలనించో వున్న శివలింగం మీద పడడం వలన, శివుడికి మారేడు దళాలతో పూజ చేసిన ఫలాన్ని పొందాడట. శివుడు అల్పసంతోషి కాబట్టి, ఆ మాత్రానికే అతడికి కైవల్యాన్ని అనుగ్రహించాడట. !

వాగీశం జీవితంలో ఇంతవరకు ఉపవాసం వుండలేదు. చిన్నప్పుడు ఇంట్లో ఎవరైనా ఉపవాసం వుంటుంటే, ఉబలాటంగా తనుకూడా ఉపవాసం వుంటానని గొడవ పెట్టేవాడు. అప్పుడు పెద్దవాళ్ళు, 'చిన్నపిల్లాడివి, నీకు ఇప్పటినించీ ఉపవాసాలెందుకురా? పెద్దయ్యాక వుండచ్చులే. ఇది హాయిగా తిని అరాయించుకోవలసిన వయసు. ' అని బలవంతంగా

తినిపించేవారు. ఇహ ఇప్పుడు పదవీవిరమణ చేసిన తర్వాత, కొంచెమన్నా పరలోక చింతన వుండాలి కదా అన్న ఆలోచనతో ఎప్పుడన్నా ఉపవాసం వుండాలని ప్రయత్నిస్తే, ఇంటిల్లిపాదీ ఆయనకి బద్ధశత్రువుల్లా మారేవారు.

లలితాంబ గారు ఆయన్ని ఎప్పుడూ ఉపవాసం వుండనివ్వదు. ఎందుకంటే ఆయన ఆకలిని తట్టుకోలేడట. అంతేకాదు, ఆయనకి మధుమేహం వుండడం వలన ఆకలితో వుండకూడదట. ఆవిడ మాత్రం శనివారాలు, ఏకాదశులు, శివరాత్రులు కటిక ఉపవాసం వుంటుంది. ఆయన ఒక ఏకాదశి నాడు, 'ఏమైనా సరే, నేను ఇవాళ ఉపవాసం వుండితీరతాను.' అని పత్రికా ప్రకటన ఇచ్చేస్తే, పిల్లలు వచ్చి, 'నాన్నా! వయసైపోయిన వాళ్ళు ఉపవాసాలుండకూడదు. దానివల్ల లేనిపోని ఇబ్బందులెదురౌతాయి. నువ్వు ఉండదల్చుకుంటే, చిన్నప్పుడు ఉపవాసాలుండి టన్నులకొద్దీ పుణ్యం సంపాదించుకుని వుండవలసింది. ఇప్పుడు సమయం మించిపోయింది నాన్నా. అందుకని వేళ తప్పకుండా భోంచేసెయ్యి. అంతేగాని ఆత్మారాముణ్ణి ఆరళ్ళు పెట్టకు.' అని సన్న సన్నగా మందలిస్తూ, 'మామిడికాయపప్పు అన్నంలో కలిపి, అందులో చారెడు నెయ్యి పోసి, పక్కనే నాలుగు ఊరుమిరపకాయలు, రెండు గుమ్మడి వడియాలు పెట్టి, ఆ కంచాన్ని చేతులో బలవంతంగా పెట్టేవారు. ఇంకేముంది? హతోస్మి! మేనకను చూసిన విశ్వామిత్రుడిలా, కంచాన్ని ఒడిసి పట్టుకుని, నాలుగంటే నాలుగు ముద్దలు చేసి గుటుక్కు గుటుక్కున మింగి, కంచం ఖాళీ చేసేసేవాడు.

మళ్ళీ మరో ఏకాదశి వస్తే, 'అన్నపూర్ణ మీద ఆన! ఇవాళ నా నిశ్చయాన్ని ఎవరూ మార్చలేరు. ఇది నిజం, ఇది నిజం, ఇది నిజంగా నిజం, ఇది మాత్రమే నిజం. నేను ఇవాళ చాలా ఖచ్చితంగా ఉపవాస దీక్షలో వుంటున్నానహో!' అని కళ్ళు మూసుకుని, గగ్గోలు పెడుతుంటే, పిల్లలు ఏమీ మాట్లాడకుండా, కంచం నిండుగా కందిపచ్చడి కలిపి, పక్కన గిన్నెలో ఉల్లిపాయ పులుసు పెట్టి, మళ్ళీ దుష్టబుద్ధితో వడియాలు, అప్పడాలు వేసి, ఆయన చేతిలో కుక్కి పక్కకు తప్పుకునే వారు. 'హా, హతవిధీ, ముక్కుపుటాలు అదిరిపోతున్నాయి! నేనేం చేతున్రో దేవుడో! నాకింత జిహ్వాచాపల్యం పెట్టేవేమిట్రా భగవంతుడా?' అని మధనపడిపోతూ, కళ్ళు తెరిచి, చుట్టూ పరకాయించి చూసి, ఎవరూ తనని గమనించటల్లేదులే అని స్తిమితపడి, రెండంటే రెండు క్షణాల్లో కంచాన్ని అప్పుడే కడిగిన కంచంలా చేసేసి, సిగ్గుగా గదిలోకి వెళిపోయి నడుం వాల్చేసేవాడు.

ఇప్పుడీ శివరాత్రివ్రతం చదివాక వాగీశంలో పట్టుదల విపరీతంగా పెరిగిపోయింది. రేపు ఏమైనా సరే జన్మానికో శివరాత్రి అన్నట్లు ఉపవాసం ఉండి తీరాలనుకున్నాడు. అనుకోవడమేమిటి, మంత్రిగారు ప్రెస్ మీట్ పెట్టి, 'నేను దేశసేవ చెయ్యడానికే మంత్రినయ్యానహో! 2030 నాటికి దేశాన్ని స్వర్ణదేశం, రాష్ట్రాన్ని వజ్రరాష్ట్రం చేసేదాకా నేను నిద్రపోనహో! (ఆ మంత్రిగారికి ఇప్పటికే డెబ్భై అయిదు సంవత్సరాలు. అంటే హిరణ్యకశిపుడిలా చావు లేకుండా వరమేమన్నా పొందాడేమో!)' అని గగ్గోలు పెట్టినట్టు, ఒక గావుకేక వేసాడు. 'ఇదుగో లలితా! వింటున్నావా? రేపు నాకు టిఫిను ఏమీ చెయ్యకు. రేపు మహాశివరాత్రి కదా? నేను కూడా ఉపవాసం వుండదలుచుకున్నాను.' అని పబ్లిగ్గా ప్రకటన ఇచ్చేసాడు. ఇంకో అదృష్టమేమంటే అప్పుడు పిల్లలు ఊళ్ళో లేరు. స్నేహితులతో కలిసి శ్రీశైలం వెళ్ళారు. అందువల్ల సగం విజయం తనకి దక్కినట్లే అని సంబరపడ్డాడు.

తెల్లవారింది. వాగీశం బద్ధకంగా లేచి కాలకృత్యాలు తీర్చుకున్నాడు. లలితాంబ ఏం చేస్తోందో ఎక్కడా అలికిడి లేదు. ఈపాటికే తనకి టేబుల్ మేట్ మీదకి టిఫిను రావాలే! ఇంకా రాలేదేమిటి చెప్మా? అని ఆలోచించుకుంటూ గదులన్నీ కలియదిరిగాడు. లలితాంబ దేవుడి గదిలో దీపం వెలిగించుకుని, శ్రద్ధగా స్తోత్రాలు చదువుకుంటోంది. అప్పుడు వాగీశానికి లైటు వెలిగింది. అవునూ, ఇవాళ మహాశివరాత్రి కదా? తను ఉపవాసం వుంటానని చెప్పేసాడు కదా? ఎప్పుడూ లేనిది ఇవాళ అప్పుడే ఆకలి కరకర మంటున్నట్లుందే? మరి ఉపవాసం వుండాలా వద్దా? ఆలోచించుకుంటూ హాల్లోకి వచ్చి కుర్చీలో కూలబడ్డాడు. ఎదురుగా నిన్న తిరగేసిన 'శివరాత్రి మాహాత్మ్యం' పుస్తకం కనిపించింది. 'ఉరేయ్, వాగీశం! మన కడుపు మనం చెప్పినట్లే వింటుందిరా. రోజూ నువ్వు ఆరింటికే పెసరట్లు, పూరీలు, మసాలా దోశలు కూరడం అలవాటు చేసావనుకో, అది ప్రతిరోజూ ఆరింటికే ఆవురావురుమంటూ నువ్వు చేసే పూజ కోసం ఎదురు చూస్తుందిరా. అల్లా కాక రోజూ నువ్వు కాఫీతోనే సరిపెట్టావనుకో. అది అలాగే సరిపెట్టేసుకుంటుందిరా. అంతా మన అలవాట్లలోనే వుంటుంది. అందుకని ఓ నా పాణకంత చిచ్చిబొజ్జా! ఇవాళ్టికి కాఫీతోనే సరిపెట్టుకో సుమా!' అని తనకి తనే పాఠం చెప్పుకున్నాడు.

లలితాంబ పూజ పూర్తి అయినట్లుంది. హాల్లోకి వచ్చి, 'ఏమండీ, టిఫిను చెయ్యమంటారా, వద్దా?' అని అడిగింది.

వాగీశంలో అహం బుస్సున పైకి ఎగదన్నుకొచ్చింది. 'A hungry man is an angry man. ' అని ఆంగ్లంలో సామెత వుందిగా? 'ఏమిటి? ఈవిడ తనని కవ్వించి తన నిగ్రహశక్తిని పరీక్షించదలుచుకుందా? అసలు తనంటే ఏమిటనుకుంటోంది? అవసరమైతే నిరవధిక నిరాహార దీక్ష కూడా పట్టెయ్యగలడు. ఆ. ,,,,,,' అని మనసులో అనుకుంటూ, ఆవిడ మీద గయ్యిమన్నాడు.

'ఏం, గుర్తు లేదా? నిన్ననే చెప్పాను కదా, ఇవాళ ఉపవాసం వుంటున్నానని? మళ్ళీ టిఫిను చెయ్యమంటారా అని అడుగుతావేమిటి? నువ్వు మాట్లాడితే ఏదో పేరు చెప్పి ఉపవాసాలుంటూంటావే? నేను కనీసం మహాశివరాత్రి నాడు కూడా భోజనం మానెయ్యకూడదా?'

లలితాంబ గారు ఆయన అరుపులు పట్టించుకోకుండా అడిగింది, 'సరే, అలాగే ఉపవాసం వుండండి. ఎవరు వద్దన్నారు? పోనీ కాఫీ తాగుతారా, అదీ వద్దా?'

వాగీశానికి గాబరా వచ్చేసింది. 'అమ్మో, ఇప్పుడు పౌరుషం చూపిస్తే కొంప మునుగుతుంది. ఆవిడంటే ఏం తీసుకోకుండా కటిక వుపవాసం వుంటుంది. మరి తనకెల్లా కుదురుతుంది? కనీసం కాఫీ అన్నా తాగకుండా రోజంతా వుండడమా?' అని మనసులో అనుకుంటూ, డీప్ ఫ్రిజ్ లా చల్లబడిపోయి అన్నాడు, 'ఫరవాలేదులే, కాఫీకి నిషేధం లేదుగా? అందుకని ఆరారగా కాఫీ ఇస్తూండు. '

లలిత మౌనంగా లోపలికి వెళ్ళి, ఎప్పుడూ ఆయన తాగే చిన్నగ్లాసులో కాఫీ పోసి తీసుకువచ్చి ఇచ్చింది.

వాగీశం, భక్తుడు గుళ్ళో ప్రసాదం స్వీకరించినంత అర్పిత భావంతో ఆ గ్లాసు అందుకున్నాడు. 'హు, రోజూ లాంటిది కాదు కదా, ఇవాళ? తను ఉపవాసం వుంటున్నాడు కదా? ఈ చిన్నగ్లాసెడు కాఫీ ఏ మూలకి? కాస్త పెద్దగ్లాసుతో ఇస్తే ఆవిడ

సొమ్మేం పోతుందట? ఆ మాట పైకంటే తనని ఎగతాళిగా చూస్తుందేమో? అమ్మో, ఆ చూపులు తను భరించలేడు. తన పురుషాహంకారం దెబ్బ తింటుంది. పోనీలే, ఇందాకే ఆవిడకి ఒక సజెషను ఇచ్చేసాడుగా, ఆరారగా కాఫీ ఇస్తూ వుండమని? అందుకని మళ్ళీ ఏ గంటకో, రెండు గంటలకో ఒకసారి కాఫీ ఇస్తూనే వుంటుందిగా?' అనుకుంటూ ఆకలితో వున్న కార్మికుడు గంజి తాగుతున్నంత తన్మయత్వంతో కాఫీ చప్పరించడం మొదలు పెట్టాడు. ఎప్పుడూ లేనిది, ఆరోజు కాఫీ మరింత రుచిగా అనిపించింది ఆయనకి.

అతి కష్టం మీద అపరాహ్ణం అయింది. వాగీశం నీరసంగా మంచం మీద కళ్ళు మూసుకుని పడుకున్నాడు. లలితాంబ నెమ్మదిగా వచ్చి పక్కన కూర్చుంది. లాలనగా అడిగింది, 'ఏమండీ, ఆకలేస్తోందా? అన్నం వండెయ్యనా?'

వాగీశానికి తన భార్యమీద ఎప్పుడూ లేనంత ప్రేమ ఎగదన్నుకొచ్చింది. ఈవిడకి ఎప్పుడూ నా గురించిన ధ్యాసేనా? అసలెప్పుడూ తన గురించి ఏమీ ఆలోచనలుండవా? తనకి ఆరింటికల్లా టిఫిను పడిపోవాలని తెలుసు. అందుకని తనకి ఆరింటికి టేబుల్ మేట్ మీద వేడిగా ఏదో ఒక ఉపాహారం సిద్ధం చేసేస్తూ వుంటుంది. కాని ఆవిడ ఇవన్నీ ఏర్పాటు చెయ్యడానికి, ఎన్నింటికి లేస్తోందో, ఎప్పుడు స్నానం చేస్తోందో, ఎప్పుడు దేవుడి దగ్గర దీపం వెలిగిస్తుందో, ఎప్పుడు ఇల్లంతా శుభ్రం చేస్తుందో తనెప్పుడూ ఆలోచించలేదు. పైగా ఆవిడ వేడివేడిగా ప్లేటులో పూరీ, కూర వడ్డిస్తే, ఈ పూరీలో నూనె ఎక్కువైందని, ఆ కూరలో బంగాళాదుంపలు తక్కువయ్యాయని, ఈ మసాలా దోశ మరీ రోస్ట్ ఎక్కువైందని, పచ్చడిలో ఉప్పు కాస్త తక్కువైందని రోజూ ఏవో సన్నాయి నొక్కులు నొక్కుతూ వుంటాడే కాని, ఏ రోజూ ఆవిడ వంటని మెచ్చుకోడు.

అతడు ప్రేమగా ఆవిడ చేతిని తన చేతిలోకి తీసుకుని నిమురుతూ అన్నాడు, 'వద్దు లలితా, ఎలాగూ మధ్యాన్నం అయిపోయింది కదా, కాస్త నక్షత్రాలు కనపడగానే ఏదన్నా పెడుదువు గానిలే. వీలయితే ఇప్పుడు మళ్ళీ కాస్త కాఫీ ఇయ్యి. '

ఒక రౌండు కాఫీ వేసేసరికి వాగీశానికి కాస్త ఓపిక వచ్చింది. హుషారుగా ఆలోచించడం మొదలుపెట్టాడు. ఉపవాసం వుండడం తను భయపడ్డంత కష్టమైన విషయమేం కాదు. ఈ లెక్కన అడపా తడపా ఉపవాసాలుంటే కాస్త బొజ్జ కూడా తగ్గి చురుకుదనం వస్తుందేమో. ఇంకనించీ ఆ పని చెయ్యాలి. కాస్త ఉదయాన టిఫిన్లు మానేసి ఓ రెండు కిలోమీటర్లు నడిచి వస్తే ఒళ్ళు ఇంకా తేలిక పడుతుంది. ఈ విషయం మీద కాస్త గట్టిగానే దృష్టి సారించాలి అని నిశ్చయించుకున్నాడు. కొంచెం ఓపిక వచ్చేసరికి లేచి హాల్లోకి వెళ్ళి కుర్చీలో కూర్చుని టి. వి. చూడడం మొదలుపెట్టాడు.

సాయంత్రం నాలుగైంది. మళ్ళీ అతడి ధ్యాస తిండి మీదకి మళ్ళింది. ఎంతెంత దూరం? కోసెడు కోసెడు దూరం! వచ్చేసాం, వచ్చేసాం. ఇంక రెండు, రెండున్నర గంటల్లో చీకటి పడిపోవచ్చును. అప్పుడు గట్టిగా టిఫిను లాగించెయ్యచ్చు. ఇవాళ లలిత ఏం టిఫిను చేస్తుందో? నిన్ననే కిరాణాషాపు నించి సరుకులు తెప్పించింది కదా! బహుశా పూరీలు చేస్తుందేమో. లేకపోతే మసాలా దోశలు చేస్తుందో. పూరీలైనా పరవాలేదు, మసాలాదోశలైనా పరవాలేదు. అన్నట్టు ఇంట్లో బంగాళాదుంపలు వున్నాయో లేదో, కూర చెయ్యడానికి. నెమ్మదిగా లలిత చూడకుండా వంటింట్లోకి వెళ్ళి ఫ్రిజ్ తెరిచి చూసాడు. అమ్మయ్య! ఆలూగడ్డలు వున్నాయి. ఐతే ఖాయంగా పూరీలు గాని, దోశలు గాని చేసితీరుతుంది. ఫ్రిజ్ ముయ్యబోతుంటే అందులో జీడిపప్పులు కనిపించాయి. నాలుగు పలుకులు నోట్లో వేసుకుందామని మనసు లాగేసింది.

మళ్ళీ సందేహం వచ్చింది. జీడిపప్పులు తింటే ఉపవాసం భంగమవుతుందేమో? ఎందుకొచ్చిన గోల? ఇన్ని గంటలు ఉగ్గబట్టుకున్నాడు కదా! ఇంక రెండు మూడు గంటలు నిలదొక్కుకుంటే శివుడు సంతోషిస్తాడు. నీరసంగా మళ్ళీ గదిలోకి వెళ్ళి నడుం వాల్చాడు. నీరసంగా వుండడం వల్ల మాగన్నుగా నిద్ర పట్టింది.

లలితాంబ తట్టి లేపుతోంటే మెలకువ వచ్చింది వాగీశానికి. బద్ధకంగా లేచి ఆవులిస్తూ, 'టైమెంతయింది లలితా?' అని అడిగాడు.

'ఎనిమిది దాటుతోంది.'

'అబ్బా! ఏడింటికే లేపలేక పోయావా?'

'లేపుదామనే వచ్చాను. మీరు గాఢనిద్రలో వున్నారు. లేపాలనిపించలేదు. టిఫిను పెట్టమంటారా?'

'అలాగే.' అంటూ లేచి బాత్ రూములోకి వెళ్ళి చన్నీళ్ళతో హాయిగా మొహం కడుక్కుని ఆవురావురుమంటూ డైనింగ్ టేబుల్ దగ్గరకు వచ్చి కూర్చున్నాడు. లలితాంబ ప్లేట్లో ఉప్మా పెట్టి తీసుకువచ్చింది. వాగీశానికి ఎక్కడ లేని కోపం వచ్చింది. తనకి ఉప్మా అంటే ఇష్టం లేదని ఆవిడకి తెలుసు. పైగా ఇవాళ తను ఉపవాసం వున్నాడని కూడా ఆవిడకి తెలుసు. ఐనా పంతంగా ఉప్మా చేసి తేవడంలో అర్థం ఏమిటి?' కోపంగా టేబులు దగ్గర్నించి లేచిపోయాడు.

లలిత గాబరాగా అడిగింది, 'అదేమిటండీ, లేచిపోయారేమిటి?'

'మరేం చెయ్యను లలితా? నాకు ఉప్మా అంటే ఇష్టం లేదని తెలుసు. ఐనా అదే చేసి నా మొహాన్న తగలేసావంటే అర్థం ఏమిటి?'

'అయ్యో, అదేం కాదండీ. అసలే ఉపవాసం మీద వున్నారు కదా, దోశలైతే మీకు కడుపు నిండదేమో అని ఉప్మా చేసానండీ. అందులో మీకు కాస్త హితవుగా వుండాలని. . . . '

'కేరెట్టు ముక్కలు, వంకాయముక్కలు, బఠానీలు, కొత్తిమీర కట్టలు, సింగినాదం, జీలకఱ్ఱ, తుక్కు, దూగర, గాడిదగుడ్డు, కంకరపాసు అన్నీ తగలేసావు. నేను బైటికి వెళ్ళి హాయిగా ఊతప్పం తిని వస్తాలే. ఆ ఉప్మా మొత్తం నువ్వే సుష్టుగా లాగించు.' అంటూ విసురుగా వెళ్ళి బట్టలేసుకుని, ఆవిడ బతిమాలుతున్నా వినకుండా బైటికి వెళిపోయాడు.

బైటకి వచ్చేసాడు గాని, దగ్గిరలో హోటళ్ళు ఎక్కడున్నాయి? తనుండేది శేరీలింగంపల్లి సివారులో. కనీసం చందానగర్ వెళ్తేగాని మంచి హోటలు దొరకదు. సరే అనుకుని బస్ స్టాప్ దగ్గర నుంచున్నాడు. వాగీశం అదృష్టమో, దురదృష్టమో తెలీదు గాని అప్పుడే అటువైపు మోటారుసైకిలు మీద వెళ్తున్న ఆయన బాల్యమిత్రుడు సీతాకుమార్ ఆయన్ని చూసాడు. గబుక్కున స్కూటరు ఆపి ఆయన దగ్గరకి వచ్చాడు.

'ఏం బాసూ! ఇంత రాత్రివేళ సిటీబస్సు కోసం వెయిట్ చేస్తున్నావేమిటి? ఎక్కడెకెళ్ళాలి?'

వాగీశం మొహమాటంగా అన్నాడు, 'ఏం లేదు, ఇక్కడికే, చందానగర్ దాకా వెళ్ళాలి. '

'చందానగరా? ఎందుకూ?'

వాగీశానికి అబద్ధం చెప్పడం తెలీలేదు. అందుకని నిజం చెప్పేసాడు, 'ఇవాళ శివరాత్రి కదా! ఉపవాసం వున్నాను. ఇంట్లో కొంచెం ఇబ్బంది అయింది. అందుకని హోటలుకెళ్ళి ఏమన్నా తిని వద్దామని బయలుదేరాను. '

సీతాకుమార్ అన్నాడు, 'అయ్యో! మహాశివరాత్రి పూటా ఉపవాసం వుండి, హోటల్లో గడ్డి తింటావా? నువ్వేమనుకోకుండా వుంటే నా బండి వెనకాల కూర్చో. మా ఇంట్లో కూడా ఇవాళ నేనూ, మీ చెల్లాయీ ఉపవాసం వున్నాం. అందుకని మాతో పాటే నువ్వు కూడా కొద్దిగా టిఫిను చేద్దాగాని. మళ్ళీ నిన్ను మీ యింటిదగ్గర నేనే దిగబెట్టేస్తాను. '

వాగీశానికి ఇదేదో బాగానే వుందే అనిపించింది. ఆ పరమశివుడే వీడ్ని ఈ సమయంలో ఇల్లా పంపించి వుంటాడు అని సంతోషం కలిగింది. కాని పైకి బెట్టుగా అన్నాడు, వద్దులేవోయ్, మళ్ళీ మీకు ఇబ్బంది కలిగించడం నాకిష్టం లేదు. '

సీతాకుమార్ అన్నాడు, 'నోనో, వాగీశం! నువ్వల్లా ఏమీ ఫీలవకు. నువ్వొస్తే మీ చెల్లాయి కూడా సంతోషపడుతుంది. సాక్షాత్తూ ఆ పరమేశ్వరుడే అతిథిగా వచ్చాడని ఆనందపడుతుంది. ఇంకేం ఆలోచించకుండా వెనకాల కూర్చో. '

వాగీశం ఇంకే మాట్లాడకుండా ఆయన మోటారుసైకిలు మీద కూర్చున్నాడు. సీతాకుమార్ రివ్వున మోటారుసైకిలు పోనిచ్చాడు. సరిగ్గా పది నిమిషాల్లో ఇంటికి చేరుకున్నారు. సీతాకుమార్ బండి ఇంటిముందు పార్క్ చేసి, వాగీశాన్ని తీసుకుని ఇంట్లోకి వెళ్తూ అరిచాడు, 'ఏమేవ్! చూడు, చూడు! మనింటికి ఎవరొచ్చారో?'

ఆవిడ, పేరు వైదేహి, వంటింట్లోంచి తడిచేతులు కొంగుకి తుడుచుకుంటూ హాల్లోకి వచ్చి, వాగీశాన్ని చూడగానే సంతోషంగా అంది, 'రండి, రండి అన్నయ్యగారూ.! బహుకాల దర్శనం! ఇంట్లో వదినగారు కులాసాగా వున్నారా?'

వాగీశం అన్నాడు, 'ఆ. కులాసాగానే వుందమ్మా. మీరు బాగున్నారా?'

'ఏదో ఇలా వున్నాను. కూచోండి. మంచినీళ్ళు తెస్తాను. '

'మంచినీళ్ళు కాదోయ్! ఇవాళ మన అదృష్టం బాగుండి, ఇతను బస్టాప్ దగ్గర దొరికాడు. ఇవాళ మనలానే ఉపవాసం వున్నాడట. ఇంట్లో ఏదో ఇబ్బంది వచ్చి, టిఫిను చెయ్యడానికి హోటలుకెళ్ళబోతుంటే, వల్లకాదని మనింటికి లాక్కొచ్చాను. మన ముగ్గురికీ వడ్డించెయ్. మేమిద్దరం కాళ్ళు కడుక్కుని వచ్చేస్తాం. '

'అయ్యో! అంతకన్నానా? మీరు కాళ్ళు కడుక్కు రండి అన్నయ్యగారూ. ఇప్పుడే వడ్డించేస్తాను.'

వాగీశం, సీతాకుమార్ కాళ్ళు కడుక్కుని వంటింట్లోకి వెళ్ళి డైనింగ్ టేబుల్ దగ్గర కూర్చున్నారు. టేబులు మీద రెండు వెండిపళ్ళాల్లో వైదేహి గారు చక్కగా టిఫిను వడ్డించి, రెండు వెండి గ్లాసుల్లో మంచినీళ్ళు తెచ్చి అక్కడ పెట్టారు. వాగీశానికి ఆ పళ్ళాల్లో వున్నది చూడగానే పై ప్రాణాలు పైకే ఎగిరిపోయాయి. రెండు ప్లేట్లలోనూ నిండుగా ఉప్మా వడ్డించబడివుంది.! ఉప్మా అంటే సీదా సాదా ఉప్మా కాదు. చక్కగా కేబేజి ముక్కలు, టొమేటో ముక్కలు, బఠానీలు, కొత్తిమీర, కేరెట్టు ముక్కలు, ఇంకా ఇందాక వాగీశం తన భార్యమీద అరిచినట్టు, తుక్కు, దూగర, చెత్త, చెదారం, గాడిదగుడ్డు, కంకరపాసు అన్నీ కలిపి వండిన ఉప్మా! వాగీశానికి ఎక్కడ లేని నీరసం వచ్చేసింది.

'అయ్యో, చెల్లెమ్మా! మీరేమనుకోకండి. నేను గయలో ఉప్మా వదిలేసాను. అందుకని ఉప్మా తినకూడదు. వెరీ వెరీ సారీ. మీరేం బాధ పడకండి. నేను వస్తాను.' అంటూ లేచాడు.

వెంటనే సీతాకుమార్, 'అయ్యో బాసూ, వెరీ సారీ, నాకీ విషయం తెలీదు. ఏమే, ఇంకేమన్నా టిఫిను చేస్తావా?' అని అడిగాడు.

ఆవిడేమన్నా అనేలోపుగానే, వాగీశం కంగారుగా అన్నాడు, 'వద్దు, వద్దు, మీరేం చెయ్యకండి. నేను హోటలుకెళ్ళి ఏదో ఒకటి తినేసి ఇంటికెళ్తాను.'

'ఐతే వుండు బాసూ, నిన్ను చందానగర్ లో దిగబెడతాను.'

వాగీశం అన్నాడు, 'వద్దు వద్దు, నువ్వు టిఫిను దగ్గరనించి లేచావంటే నా మీద ఒట్టే. మీ ఇంటిదగ్గర ఆటోలు బాగానే దొరుకుతాయి కదా. నేను ఏదో ఆటో చేసుకుని వెళిపోతానులే. ఏమనుకోకు. యూ కేరీ ఆన్. వస్తాను చెల్లెమ్మా.' అంటూ హడావిడిగా బైట పడ్డాడు.

బైటకొచ్చి చూసేసరికి ఎక్కడా ఆటోలు దొరకలేదు. ఎవరిని పిలిచినా ఆగకుండా వెళిపోతున్నారు. ఇంకేం చెయ్యలేక నడుచుకుంటూ కిలోమీటరు దూరం వెళ్ళి బస్టాప్ దగ్గర నిలుచున్నాడు. అప్పటికి టైము రాత్రి పది దాటుతోంది. ఏదో బస్ వస్తే ఆదరా బాదరాగా ఎక్కేసాడు. చందానగర్ చేరుకునేసరికి రాత్రి పదిన్నర అయింది. ఆవురావురుమంటూ హోటలుకి పరిగెత్తాడు. ఇంక హోటలు ఇంచుమించు కట్టేసే సమయం అయింది. గబగబా లోపలికి వెళ్ళి కూర్చున్నాడు. కాసేపట్లో వెయిటర్ వచ్చి అడిగాడు. 'సార్! ఏం కావాలి?'

వాగీశం మనసులో పూరీ చెప్పనా, ఊతప్పం చెప్పనా, మసాలాదోశ చెప్పనా, ఎమ్. ఎల్. ఏ. పెసరట్టు చెప్పనా అని తర్కించుకుంటూ అడిగాడు, 'ఏమున్నాయోయ్?'

'ఏం లేవండి. ఇంక కట్టేసే టైమయింది కదా? వెజిటబుల్ ఉప్మా ఒకటే వుందండి. అది కూడా చల్లగా వుంటుంది. ముందే చెప్పేస్తున్నాను.' అన్నాడు సర్వర్.

వాగీశానికి జీవితమంటేనే విరక్తి వచ్చేసింది. నీరసంగా నవ్వి, 'ఏం వద్దులే.' అనేసి బైటికి వచ్చేసాడు. టైము పదకొండు. కడుపులో నకనకలాడి పోతోంది. బస్సులు కూడా రావటల్లేదు. ఇంక విసుగేసి, ఒక ఆటోని కేకేసాడు. వాడు శేరీలింగంపల్లి వెళ్ళడానికి వందరూపాయలు అడిగాడు. చేసేదేం లేక అలాగే అని చెప్పి ఆటో ఎక్కి ఇంటికి చేరుకున్నాడు.

ఇంటికి వెళ్ళి బెల్ కొట్టగానే లలితాంబ వచ్చి తలుపు తీసి ముభావంగా వెళిపోయి పడుకుంది. వాగీశానికి ఆకలి కరకరలాడిపోతోంది. పోనీ ఆ ఉప్మాయే తిందామని నిశ్చయించుకున్నాడు. సిగ్గు విడిచి లలిత దగ్గరకు వెళ్ళి చేత్తో తట్టి లేపుతూ, 'లలితా! ఆకలేస్తోంది. ఆ ఉప్మా అన్నా పెట్టవూ?' అని అడిగాడు.

లలిత దిగ్గున లేచింది. 'అదేమిటీ? హోటల్లో ఏమీ తినలేదా?'' అని అడిగింది.

వాగీశం జరిగినదంతా చెబుతూ అన్నాడు, 'మా అమ్మ నా చిన్నప్పుడు నేను కోపం వచ్చి అన్నం మానేస్తుంటే, 'ఒరేయి నాయనా, అన్నం పరబ్రహ్మ స్వరూపంరా. అన్నం మీద ఎప్పుడూ అలగకూడదురా. అల్లా అలిగి అన్నం మానేస్తే, ఇంక ఆరోజు నీకు అన్నం దొరకదురా.' అనేది. ఆ మాటల్లో నిజం నాకిన్నాళ్ళకి తెలిసింది లలితా. ఇంకెప్పుడూ తిండిమీద అలగను. ఆ ఉప్మా తెచ్చిపెట్టవూ?'

లలితాంబకి కళ్ళలో నీళ్ళు గిర్రున తిరిగాయి. 'అయ్యో, పాపిష్టిదాన్ని. మీరు అలిగి వెళిపోయేసరికి కోపం వచ్చి, నేను కూడా తినకుండా మొత్తం వండిన ఉప్మా అంతా ముష్టిదానికి వేసేసానండీ. ఇప్పుడేం చెయ్యడం? మళ్ళీ ఉప్మా చేద్దామన్నా ఇంక ఇంట్లో బొంబాయిరవ్వ కూడా లేదు. పోనీ, అన్నం వండెయ్యనా?'

వాగీశం శివతత్త్వం అర్థమైన మహాజ్ఞానిలా చిరునవ్వు నవ్వి అన్నాడు. 'వద్దులే లలితా. ఇన్నాళ్ళకి నాకు జ్ఞానోదయమైంది. ఇంక ఎప్పుడూ తిండి విషయంలో నిన్ను బాధ పెట్టను. నువ్వు ఏం పెడితే అదే బుద్ధిగా తింటాను. ఇది నిజం. నన్ను క్షమించు. ఒక గ్లాసులో కాస్త మజ్జిగ తీసుకురా. ఇద్దరం శోభనం గదిలో పాలు పంచుకు తాగినట్లు, ఆ మజ్జిగ పంచుకుని ఆనందంగా తాగుదాం.'

లలితాంబ మజ్జిగ తేవడానికి వంటింట్లోకి వెళ్ళింది.

# గమ్యం

**శ్రీమతి విజయ గొల్లపూడి, సిడ్నీ**

సుందరమ్మగారి ఇల్లంతా మనవలు, మనవరాళ్ళతో కోలాహలంగా ఉంది. ఆదివారం జరుగబోయే సీతారామయ్యగారి షష్ఠిపూర్తి మహోత్సవానికి అమెరికా, ఆస్ట్రేలియా, కెనడా దేశాలలో స్థిరపడి, పేరు, ప్రతిష్ఠలు సంపాదించి, విజయకేతనం ఎగురవేస్తున్న కొడుకులు, కూతుళ్ళు, తల్లి, తండ్రి మీద ఉన్న ప్రేమాభిమానాలతో షష్ఠిపూర్తి తంతుని వేడుకగా భావించి, అందరూ ఆ శాంతినివాసంలో చేరారు.

తోడికోడళ్ళు అంతా ఒకచోట చేరి, వంటలూ, వార్పులు, పూజలు, ఆచారాలు ఒకటేమిటి అన్ని విషయాలు ముచ్చటించుకుంటూ,ఛలోక్తులు విసురుకుంటున్నారు. ఇక మగవారు తండ్రితో కలసి కార్యక్రమానికి కావలసిన ఏర్పాట్లు, పిలువవలసిన అతిథుల గురించి పట్టిక తయారుచేయటంలో నిమగ్నులై ఉన్నారు.

ఇక పిల్లలంతా బామ్మ చుట్టూ చేరి తమకి కనిపించిన రంగుల బొమ్మల పుస్తకం 'చందమామా లోని కథ చెప్పమంటూ కోరస్ పాడారు. పిల్లలటీంకి బంటీ నాయకుడు. వాడిమాట మిగతా పిల్లలంతా వింటారు. బంటీ పెద్దమనవడు. ఒక ఏడాది బామ్మ దగ్గర పెరగటంతో, ఇటు భారతదేశ సంస్కృతికి, అటు పాశ్చాత్య నాగరికతకు రెండింటికీ అలవాటు పడిన మనస్తత్వం. తెలుగు బాగానే మాట్లాడగలడు. పిల్లలందరి మాట కాదనలేక బామ్మ కథ చెప్పటం మొదలుపెట్టింది.

"అనగనగా కోసలదేశంలో ఒక రాజు ఉండేవాడు. ఆ దేశ రాజకుమారుడు విద్యాభ్యాసానికై గురుకులం చేరటం, చదువు ముగించుకుని దేశాటనకు బయలుదేరటం" ఇలా కథలోకి అందరూ వెళ్ళిపోయి, బామ్మ చెప్పే కథను అందరూ శ్రద్ధగా వినసాగారు. "రాజకుమారుడు విదర్భదేశంలోకి ప్రవేశించి, అక్కడ దండోరాను ఆలకించాడు. దండోరా ఏమంటే, ఒక్కగానొక్క రాజకుమార్తెను వరించి, రాజ్యాన్ని పాలించడానికి, రాజు శూరసేనుడు దేశప్రజలకు, ఇతర రాజులకు పంపిన వర్తమానం అది. రాజకుమార్తె మరియు రాజ్యం దక్కాలంటే, సప్త సముద్రాలు దాటి, రాక్షస గుహలో ప్రవేశించి, రాక్షసుడ్ని ఛేదించి రావాలి. రాక్షసుడు సృష్టించే భీభత్సాలు, మాయలు, మంత్రాలతో దేశానికి ముప్పు వాటిల్లడంతో రాజు ఈ ప్రకటన చేసాడు. రాజకుమారుడు ఆ దండోరా విని, వివరాలు తెలుసుకుని సాహసయాత్ర ప్రారంభిస్తాడు. మార్గమధ్యంలో ఎదురయ్యే ఆటంకాలు, రాజకుమారుడు చేసే సాహసకృత్యాలు" అన్నీ బామ్మ కళ్ళకు కట్టినట్లుగా వర్ణించి చెప్పసాగింది.

“అతి భయంకరమైన కౄరమృగం జ్వాలలు వెదజల్లుతూ రాజకుమారుడు మీదకు రావడం, దాన్ని ఇంద్రవర్మ ఖడ్గంతో ఎదుర్కొని వధించడం,ఆ కౄరమృగం ఒక్కసారిగా పెద్దపెట్టున గర్జన చేస్తూ ప్రాణాలు వదలటం,ఆశ్చర్యం! ఆ ప్రదేశంలో మృగం మాయమై, గంధర్వుడు ప్రత్యక్షమై ఒక తివాచీని,మంత్రదండాన్ని ప్రసాదిస్తాడు. గంధర్వుడు మంత్రాన్ని పఠించే విధానం,తివాచీ,మంత్రదండంలోని మహిమల గురించి చెప్పి అదృశ్యమవుతాడు. మంత్రాన్ని పఠించగానే రాకుమారుడు చేరుకోవలసిన గమ్యం గురించి రహస్యాలు ఆకాశవాణి తెలియచేస్తుంది.

కథ వింటూ బంటీ తన సందేహాన్ని వెలిబుచ్చాడు. "బామ్మా! ఇపుడే గనుక అటువంటి మాయలు, మంత్రాలు, తివాచీల్లాంటివి ఉంటే ఎంత బాగుండేది. " అన్నాడు. చంటి, బుజ్జీ మిగతా అందరూ కూడా అవును, అవును అంటూ బంటీ

సందేహాన్ని బలపరచారు.

బామ్మ మళ్ళీ చెప్పటం మొదలుపెట్టింది.

"బంటీ,చిట్టీ, బుజ్జీ"

**కాలానికి,కాలానికి మధ్య ఎంతో అంతరం ఎపుడూ ఉంటూనే ఉంటుంది. మార్పు ప్రకృతిసహజం. దేశ, కాలమాన పరిస్థితులకనుగుణంగా ఎప్పటికపుడు అభివృద్ధి అన్నివిషయాలలో కొనసాగుతూనే ఉంటుంది.** ఇంకా మీకు బాగా అర్థం కావటానికి కొన్ని ఉదాహరణలు చెపుతాను వినండి.

ఆ రాకుమారుడు చదువుకోసం గురుకులానికి వెళ్ళాడు. తర్వాత లోకజ్ఞానం కోసమై దేశాటనకు బయలుదేరాడు. ఇక్కడ మీ నాన్ననే చూడు. గతంలో డిగ్రీ చదవడానికి సిటీలో హాస్టల్ లో ఉండి, చదివాడు. అది అవగానే పోస్ట్ గ్రాడ్యుయేషన్ అంటూ అమెరికా వెళ్ళాడు. అమెరికా ఎలా వెళ్ళాడనుకున్నారు? అక్కడ యూనివర్సిటీ వాళ్ళు మీ నాన్నకు పరీక్షలో వచ్చిన హైయ్యెస్ట్ స్కోర్, ఇంటర్వ్యూలో కనబరచిన ప్రతిభ చూసి ముగ్ధులై, వాళ్ళే రమ్మంటూ స్పోన్సర్ లెటర్ పంపారు. ఫ్లైట్ టికెట్స్ కూడా వాళ్ళే పంపారు. అలా మీ నాన్న తన కన్న రంగుల కలలను నిజం చేసుకుంటూ విహంగంలా ఎగురుకుంటూ అమెరికా వెళ్ళిపోయాడు. కథలో చెప్పినట్టు, పూర్వకాలంలో తివాచీ మరేమిటో కాదు. పోల్చి చూస్తే అదే ఇప్పటి విమానం. గాలిలో విమానం ఎక్కడకు కావాలంటే అక్కడకు ఒకటి, రెండు రోజుల్లో గమ్యానికి చేరుస్తోంది. మరి ఇక మంత్రదండాన్నే తీసుకో! అదే ఈ కాలంలోని ఇంటర్నెట్. మీకు ఏ విషయం గురించి సమాచారం కావాలన్నా క్షణాల్లో మన ముందుంచుతోంది. ఇదంతా ఏమనుకున్నావ్? మానవుడు తనలోని మేధాశక్తిని వృద్ధి చేసుకుంటూ, అభివృద్ధిపథంలోకి పయనిస్తున్నాడు. సృష్టికే ప్రతిసృష్టి చేస్తూ,భగవంతుడితో సవాల్ చేస్తున్నాడు. ఇంత అభివృద్ధి సాధించాలంటే, పూర్వకాలంలోనైతే తపస్సు చేసి, యజ్ఞయాగాదులు చేసి మహిమలు, వరాలు పొందేవారు. అదే ఈ కాలంలో చదువునే ఒక తపస్సుగా భావించి, తనకు ఇష్టమైన వృత్తిలో ఎవరికి వారు ప్రవేశించటానికి అవకాశాలున్నాయి. మనసులో వచ్చే చెడు ఆలోచనలను తరిమివేస్తూ, మెదడును నియంత్రించాలి. ఇక అప్పటి రాక్షసమాయలతో పోలిస్తే ఈ కాలంలో చెడుసినిమాలు, టివిలో వచ్చే వ్యర్థమైన కార్యక్రమాలు, డ్రగ్స్, ఆవేశకావేషాలు, మూమెంటరీ థాట్స్,క్షణికావేశాన్ని అదుపు చేసుకోగల్గితే, ప్రతి విద్యార్థి మొగ్గ ఎన్నో అద్భుతాలు సృష్టించి పువ్వువలె ప్రతిభాపాటవాలతో సువాసనలు వెదజల్లగలడు.

"బామ్మా!ఇన్ని విషయాలు, ఈ కాలంలో ఉండే కంప్యూటర్, ఇంటర్నెట్ ఇవన్నీ నీకు ఎలా తెలుసు?"

"ఓ చిట్టి తండ్రీ! కాలానికి తగ్గట్టు మనమూ ఎదగాలికదా! లేదంటే మరి బామ్మానీకేం తెలీదు పో! అంటారు మీరంతా. అన్నీ తెలుసుకోవాలనే జిజ్ఞాసయే నన్నింకా ఇలా ముందుకు నడిపిస్తోంది. "

బామ్మా! నువ్వు చెప్పే విషయాలు వింటుంటే, నాకూ జీవితంలో ధ్యేయం పెట్టుకుని ఏదో సాధించి తీరాలన్న గట్టి పట్టుదల, తపన నాలో కల్గుతున్నాయి. ఇంకా నాకో సందేహం బామ్మా!"

"ఏమిటి! అడగరా నా వరాల తండ్రీ! నా దగ్గిర నీకు మొహమాటమెందుకు?"

"మరి,మరే మన పనులు మనమే చేసుకుంటున్నప్పుడు ఇంకా దేవుడిని ఎందుకు పూజించాలి?"

"చాలా మంచి ప్రశ్నే వేసావు!"

"దేముడు అంటే ఒక అద్భుతమైన ఊహాతీతశక్తి. 'ఉన్నాడూ అని నమ్మితే తప్పకుండా మనతోనే ఉన్నాడు. రోజూ ఎదురయ్యే కష్ట నష్టాలను ఓర్చుకోవాలన్నా, మానవసంబంధాలలో ఎదురయ్యే ఇబ్బందుల్ని ధైర్యంతో ఎదుర్కోవాలనా ఇట్ ఈస్ ఎ

డ్రైవింగ్ ఫోర్స్. జీవితాల్ని నడిపించే ఒక అపూర్వ శక్తి. నేను చెప్పే విషయాలు నీకు ఇప్పుడు అర్థం చేసుకునే స్థాయి లేకపోవచ్చు. కానీ ఈ విషయలు నీ అనుభవంద్వారా తెలుసుకుంటావు, నిజమే అని నీకు తర్వాత అర్థమవుతుంది. అనుభవాలే జీవిత పాఠాలు నేర్పుతాయి. ఎక్స్పీరియన్స్ ఈస్ ద బెస్ట్ టీచర్ ఇన్ అవర్ లైఫ్. ఒకవేళ తప్పు చేసినా అనుభవంద్వారా దాన్ని సరిదిద్దుకునే అవకాశం మనకు కల్గుతుంది.

పిల్లలూ సరే! ఇక బాగా రాత్రవుతోంది. ఇప్పటికే అందరూ బాగా ప్రయాణ బడలికతో అలసిపోయారు,పడుకోండి మరి. "

కళ్ళు మూతలు పడుతూ ఉండటంతో పిల్లలంతా ప్రక్కల మీదకు వెళ్ళిపోయారు.

బంటీ బామ్మ చెప్పిన విషయాలన్నింటినీ మనసులో దాచుకునే ప్రయత్నం చేస్తూ, జీవితంలో ఒక లక్ష్యాన్ని ఏర్పరుచుకుని, గమ్యం చేరుకోవాలనుకుంటూ నిద్రలోకి జారుకున్నాడు.

★★★★★★★★★★★★★★★★★★★★★★★★★

గ్రేటర్ శాక్రమెంటో తెలుగు సంఘం

TELUGU ASSOCIATION OF GREATER SACRAMENTO

A 501(C)(3) Certified Non-Profit Organization; Federal Tax ID: 92-0189840

# కవితాకదంబం



# సిపాయి

**రచన: రాజేష్ తోలేటి**

**(2022లో టాగ్స్ నిర్వహించిన "శ్రీ UAN మూర్తి స్మారక రచనల పోటీ"లో ప్రశంశాపత్రం పొందిన కవిత)**

వాడని వీడి వీధిని వీడి

ఇంటిని వదిలి ఇంతిని వదిలి

నిప్పుని తొక్కి మంచుని ఎక్కి

కన్నీటి బొట్టుని తూటా చేసి

శత్రు గుండెల్లో నిలువుగా దింపి

ఆ రుధిరం భారతమాత నుదుటి దిద్ది

కన్న వారి కోసం ఉన్న ఊరి తోవ పట్టి

చిన్ని పాప బోసి నవ్వు

చిన్న నాటి దోస్తు పలకరింపు

వేచి ఉన్న వీర నారి జ్ఞాపకాలు

నీరదాలై  నీ గుండెలనిండా వర్షిస్తుంటే

అప్పుడు. . . . .

మత రక్కసుల కరాళ నృత్యం కాల రాయటానికి పిలుపాస్తుంది

మాతృభూమి పరిరక్షణకి బంధాలు తెంచుకొని

మరల కత్తి బట్టి, దేశద్రోహుల తలలు కొట్టి

నువ్వు తిరిగి వస్తావు

జెండా పట్టుకొని వస్తావో, చుట్టబెట్టుకొని వస్తావో

ఒక్క తుపాకీ చేబూని వేంచేస్తావో, వంద తుపాకులు గర్జిస్తుంటే అంబరం నుండి వందనం చేస్తావో

ఆ వీర గాధల విజయ గురుతులతో వస్తావో నీవే తీపి గుర్తుగా ఉండిపోతావో!

# నేస్తం

**రచన: ఇందు నిట్ల**

**(2022లో టాగ్స్ నిర్వహించిన "శ్రీ UAN మూర్తి స్మారక రచనల పోటీ"లో ప్రశంసాపత్రం పొందిన కవిత)**

వంటరి చినుకై, నేనే నేల చేరినా

జంటగ వచ్చే, నీవే పిల్ల గాలిలా

ఉప్పటి నీరే, నా చెంప తడపగా

ఆనకట్ట తీరై, నీ చేయి చేరగా

అనురాగాన్ని పెంచే ఆ నామం

ఎళ్ళలెరుగని ఓ అనుబంధం

గుండె లోతుల్లో బాధ ఏదో

చెప్పకనే నీ చెవిని తాకే

పెదవిపై చిరునవ్వులు ఎన్నో

నీ వల్లనే నా తోడు నిలిచే

మనసు కోరదే మరో బంధం

నీ స్నేహమే మహా ఆనందం

యుగములతో మొదలైనా

చుక్కలతో కొనసాగినా

సప్త సంద్రాలు దాటినా

ఎన్నెన్ని వర్ణాలు చూసినా

నిన్ను దాటి సాగిన వారెవ్వరే ఓ స్నేహం

నిజమైన అనాధేగా లేకుంటే ఓ నేస్తం.

# కాల ధర్మ చక్రం

**శ్రీతేజ కలం – రచయిత: శశికాంత్ మెంచు**

ఆగని కాలముతో పరుగులు వద్దు

సదా నేర్చుకున్న క్రమశిక్షణ ముద్దు !!

ఆశ పడిన దానికోసం వినాశనం వద్దు

ఆ ఆశయం కోసం పోరాటం ఆపవద్దు !!

నాలుగు దిక్కుల మాటున ఆగవద్దు

నలుగురితో పంచుకునే ఆనందమే హద్దు !!

దేహ సౌందర్యం కోసం తిప్పలు వద్దు

దేశ సౌభాగ్యం కోసం ధర్మ యుద్ధం మానవద్దు !!

చీకటి మత్తులో గమ్మత్తుగా నిదురించవద్దు

చీకటి నిండినదని పట్టుదల మార్గం విడువవద్దు !!

బంధం బంధనములా పెనవేసుకోవద్దు

అనుబంధాల అనురాగమును మరచిపోవద్దు !!

భ్రమతో పోలిన భయమునకు వెనకడుగు వేయవద్దు

బ్రహ్మజ్ఞానం వెలుగులో అంధకారమునకు చోటివ్వవద్దు !!

చుట్టుముట్టే చీకటి మబ్బుల అసూయను దరిచేరనీయవద్దు

అంతరాత్మలో నున్న పరమాత్మను దేహము నుండి విడదీయవద్దు !!

అక్షర జ్ఞానమే ఆర్జనగా

ధర్మమే నడిచే మార్గముగా

ప్రకృతిని పరమాత్మగా పూజింపగా

తల్లిదండ్రుల ఆశీస్సులు తోడుండగా

కలియుగ కర్మయోగం నిత్య సాక్షాత్కారం

అంతిమ మోక్షమార్గం కాగలదు రాజమార్గం !!!

గ్రేటర్ శాక్రమెంటో తెలుగు సంఘం

TELUGU ASSOCIATION OF GREATER SACRAMENTO

A 501(C)(3) Certified Non-Profit Organization; Federal Tax ID: 92-0189840

# బాలకదంబం




# పిల్లల కోసం ఒక పుస్తకం

**G. S. S. కళ్యాణి**

హలో పిల్లలూ. . . !

మీకు కథలంటే ఇష్టం కదూ? శాక్రమెంటోలో ఉంటున్న ఎనిమిదేళ్ల శ్రీరామ్ కి కూడా కథలంటే చాలా ఇష్టం. కొత్తకొత్త కథలను ఊహించి చెప్పడం నాలుగేళ్ల వయసులోనే మొదలుపెట్టాడు శ్రీరామ్. గత ఏడాది శ్రీరామ్ రాసిన పది చిట్టి చిట్టి కథలను 'Ten Stories For Kids' అనే పేరుతో ఒక పుస్తకంగా ప్రచురించడం జరిగింది. ఈ కథలలో కొన్ని మిమ్మల్ని నవ్విస్తాయి. మరికొన్ని మిమ్మల్ని ఆశ్చర్యపరుస్తాయి. ఇంకొన్ని మీకు మంచి సందేశాలను ఇస్తాయి. 'Ten Stories For Kids' పుస్తకం ఇప్పుడు BN. Com website ద్వారా e-book ఫార్మాట్లో అందరికీ అందుబాటులో ఉంది. మీరు ఈ పుస్తకంలోని కథలు చదివి మీ అభిప్రాయాన్ని రచయితతో పంచుకుని, మరిన్ని కథలు రాయడానికి చిన్నారి శ్రీరామ్ కు చక్కటి ప్రోత్సాహాన్ని ఇస్తారని ఆశిస్తున్నాను.




పుస్తకం పేరు : Ten Stories For Kids

రచయిత పేరు : శ్రీరామ్ వి. గుండమరాజు

వెల : $ 0. 99

లంకె :


https://www. barnesandnoble. com/w/ten-stories-for-kids-sriram-gundamaraju/1142507282?ean=2940186775621

లేదా https://tinyurl. com/GundamarajuBook

మరిన్ని వివరాలకు సంప్రదించండి: SriramGundamaraju@gmail. com

# శాక్రమెంటోలో మనబడి తరగతులు

--నాగ్ దొండపాటి



శాక్రమెంటో పరిసరప్రాంతాలలో ఉన్న మనబడి సెంటర్లకు తోడు ఎల్క్ గ్రోవ్ నగరంలో మరో మనబడి సెంటర్ నెలకొల్పాలని మనబడి కార్యవర్గం వారు కృషి చేస్తున్నారు. మనందరం తలో చెయ్యి వేసి వారికి సాయపడదామా?



2021-2022 వ విద్య సంవత్సరానికి శాక్రమెంటో పరిసర నగరాల లో మనబడి బాలబడి, ప్రవేశం, ప్రసూనాం, ప్రకాశం, ప్రమోదం, ప్రభాసం తరగతుల్లో పిల్లలను చేర్పించదలచుకున్నవారు మరింత సమాచారం కోసం ఇక్కడ తమ పేరు నమోదు చేసుకోగలరు: http://tinyurl. com/manabadi123. టాగ్స్ సమన్వయకర్త నాగ్ దొండపాటిని ఇ-మెయిలు telugusac. manabadi@gmail. com లో సంప్రదించగలరు.

# సిలికానాంధ్ర మనబడి

భాషాసేవయే భావితరాల సేవ




సిలికానాంధ్ర మనబడి తెలుగును తరగతులలోనే కాకుండా పిల్లలకు తెలుగు మరింత దగ్గరయ్యేందుకు, బాలానందం రేడియో, "తెలుగు మాట్లాట" ఆటల పోటీలు, పిల్లల పండుగ, నాటకోత్సవాలు, ఇలా ఎన్నో కార్యక్రమాలు చేబడుతోంది. శాక్రమెంటో లో సెప్టెంబర్ 8, 2021 నుంచి ప్రారంభమయ్యే 2021-2022 విద్యాసంవత్సరంలో పిల్లలను http://manabadi. siliconandhra. org/ ద్వారా నమోదు చేసుకోవచ్చు. సిలికానాంధ్ర మనబడి ఒక దశాబ్ది ప్రయాణంలో తెలుగును ప్రాచీన భాష నుంచి ప్రపంచ భాష చెయ్యడంలో తనవంతు కృషి చేస్తోంది. ఈ సందర్భంగా భాషాసేవయే భావితరాల సేవ అన్న నినాదంతో శాక్రమెంటో లో ఉన్న తెలుగు వారినందరినీ చెయ్యి కలపమని టాగ్స్ అహ్వానిస్తోంది.

ooo

# ప్రతిభావంతులైన స్థానిక పిల్లలు 2023

కరోనా నేపధ్యంలో 2021-22 సంవత్సరానికి ప్రతిభావంతులైన పిల్లలను పురస్కారాలతో ప్రోత్సహించే సంప్రదాయాన్ని టాగ్స్ వాయిదావేయక తప్పలేదు. సంక్రాంతి 2023 సంబరాల సందర్భంగా ప్రతిభావంతులైన స్థానిక పిల్లలు 2023 గూర్చి ఒక ప్రకటన టాగ్స్ నుండి వచ్చే అవకాశం ఉంది. కాబట్టి పిల్లలూ టాగ్స్ ప్రకటన కోసం వేచి ఉండండి!

--మనోహర్ మందడి.

★★★★★

# జ్ఞానానందమయం – 9

**శ్రీ శేష కళ్యాణి గుండమరాజు**

***పుట్టినరోజు – పండుగరోజు***

కృష్ణానంద ఒకరోజు తన స్నేహితుడు బంటీ పుట్టినరోజు వేడుకకు వెళ్లి వచ్చాడు.

ఇంటికి వస్తూనే, "వేడుక ఎలా జరిగిందిరా?", కృష్ణానందను అడిగింది ప్రసూనాంబ.

"ఓ! చాలా బాగా చేశారు బామ్మా! మా స్నేహితులందరూ వచ్చారు. బంటీ వాళ్ళ ఇంటిని రంగురంగుల కాగితాలతో అలంకరించారు. బంటీ కొవ్వొత్తులు ఊది కేకును కోశాడు. మా అందరికీ ఆడుకునేందుకు చిన్న చిన్న బుడగలిచ్చారు. ఊదడానికి బూరాలు కూడా ఇచ్చారు. కొన్ని చిరుతిళ్ళు పెట్టారు. కానీ వాటిలో నూనె, కారం ఎక్కువగా ఉండేసరికి మాలో కొందరికి దగ్గు వచ్చింది. వేడుక పూర్తి అవ్వగానే ఆ బుడగల్ని మేము పేల్చేశాం!", అన్నాడు కృష్ణానంద.

"సరే. కాళ్ళూ, చేతులూ కడుక్కుని రా! నీకోసం అమ్మ పులిహోర చేసింది. తిందువుగాని!", అంది ప్రసూనాంబ. మీనాక్షి కృష్ణానందకు పులిహోర పెట్టింది.

అది తింటున్న కృష్ణానంద, "అమ్మా! ఈసారి బంటీ పుట్టినరోజులాగా నా పుట్టినరోజు వేడుక కూడా ఘనంగా చెయ్యాలి. మా స్నేహితులందరినీ పిలిచి నేను కూడా కొవ్వొత్తులూది కేకును కోస్తా!", అన్నాడు కృష్ణానంద.

"మనం పుట్టినరోజును జరుపుకునే పద్ధతి వేరు కదా!", అంది మీనాక్షి.

"అదేమీ కుదరదు. నా పుట్టినరోజు వేడుక నేను చెప్పినట్లు ఘనంగా చెయ్యాల్సిందే!", అంటూ మారాం చేశాడు కృష్ణానంద.

మీనాక్షి కృష్ణానందను ఊరుకోపెట్టేందుకు ప్రయత్నించి అది కుదరక, "అత్తయ్యగారూ! మనం పుట్టినరోజు జరుపుకునే పద్ధతి గురించి వీడికి మీరే చెప్పాలి! ", అంది.

అప్పుడు ప్రసూనాంబ కృష్ణానందను దగ్గరకు పిలిచి, "ఒరేయ్ కృష్ణా! ఈసారి నీ పుట్టినరోజు ఎప్పటికన్నా ఘనంగా జరుపుతాం. అలా జరిపే పూచీ నాది!", అంది.

ప్రసూనాంబ సమాధానంతో కృష్ణానంద తృప్తి చెంది చదువుకోవడానికి తన గదిలోకి వెళ్ళిపోయాడు. కొద్దినెలలు గడిచాయి. కృష్ణానంద పుట్టినరోజు వచ్చింది.

ఆ రోజు తెల్లవారుతూనే,"బామ్మా! మనం వెళ్లి కేకును కొనుక్కొద్దాం. రా!", అన్నాడు కృష్ణానంద.

"ఓ! అలాగే! కేకు సిద్ధంగా ఉంచమని నేను షాపువాడికి నిన్ననే చెప్పాను. కానీ వాడు కేకులు సాయంత్రం చేస్తాడట. ముందే చేస్తే బాగుండదని చెప్పాడు. కాబట్టి కేకు తెచ్చుకోవడానికి మనం సాయంత్రం వెడదాం. ఇప్పుడు నువ్వు త్వరగా తలస్నానం చెయ్యి. సాయంత్రంలోపు పనులన్నీ గబగబా పూర్తి చేసేసుకుందాం", అంటూ కృష్ణానందకు తలంటు పోసింది ప్రసూనాంబ.

ఆ తర్వాత మీనాక్షి, ప్రసూనాంబలు కృష్ణానందకు హారతినిచ్చి సుందరం, సదాశివలతో కలిసి వాడిని ఆశీర్వదించారు. కృష్ణానంద కొత్తబట్టలు వేసుకుని సుందరం, ప్రసూనాంబలతో వారి ఊళ్లోని శివాలయానికి వెళ్ళాడు. శివార్చన తర్వాత కృష్ణానంద చేత ఆ గుళ్లోని పురోహితులవారికి దక్షిణ ఇప్పించి ఆయనకు దణ్ణం పెట్టించింది ప్రసూనాంబ. కృష్ణానంద ఇంటికొచ్చేసరికి మీనాక్షి కృష్ణానందకు ఇష్టమైన చక్రపొంగలి చేసి దేవుడికి నైవేద్యం పెట్టి భోజనాలు వడ్డించింది. సాయంత్రం ఎప్పుడవుతుందా అని ఎదురు చూడసాగాడు కృష్ణానంద. అంతలో కృష్ణానంద ఇంట్లో పని చేసే వాళ్ళందరూ వచ్చారు. వారికి కృష్ణానంద చేత బట్టలూ, కానుకలూ ఇప్పించింది ప్రసూనాంబ. వాళ్లంతా వాటిని ఎంతో సంతోషంగా తీసుకుని కృష్ణానందను మనస్ఫూర్తిగా దీవించి వెళ్లారు. కేకు తీసుకురావడానికి మరికాస్త సమయముందని ప్రసూనాంబ చెప్పడంతో వాకిట్లో ఆడుకోవడానికి వెళ్ళాడు కృష్ణానంద. అప్పుడు ఒక బిచ్చగాడు ఇంటి ముందుకు వచ్చి, తనకు ఆకలేస్తోందంటూ తినడానికి ఏదైనా ఇవ్వమని కృష్ణానందను బతిమలాడుతున్నట్లుగా అడిగాడు. చిరిగిన బట్టలు వేసుకుని దీనంగా, నీరసంగా కనపడుతున్న ఆ బిచ్చగాడిని చూసేసరికి కృష్ణానందకు అతడిపై జాలి వేసింది.

వెంటనే కృష్ణానంద ప్రసూనాంబ దగ్గరకు వెళ్లి, "బామ్మా!మన భోజనాలయ్యాక అన్నం మిగిలిందా?", అని అడిగాడు.

"మిగిలిందిరా! ఎందుకూ?", అడిగింది ప్రసూనాంబ.

"బయట ఒక బిచ్చగాడు వచ్చాడు. అతనికి ఆకలి వేస్తోందట. అన్నం పెడదాం!", అన్నాడు కృష్ణానంద.

"సరే. అతడిని పెరట్లోకి రమ్మను!,",అంది ప్రసూనాంబ. మీనాక్షి విస్తరి వేసి బిచ్చగాడికి భోజనం వడ్డించింది. బిచ్చగాడు మంచి ఆకలిమీద ఉన్నాడేమో క్షణంలో వడ్డించినవన్నీ తినేశాడు.

"బామ్మా! అతనికి మంచి బట్టలు ఇద్దామా?", గుసగుసలాడుతూ అడిగాడు కృష్ణానంద.

"ఓ! తప్పకుండా", అంది ప్రసూనాంబ. విషయం తెలుసుకున్న సుందరం మంచి బట్టలతోపాటూ కొంత డబ్బును కూడా బిచ్చగాడికి ఇచ్చి అతడికి తగిన పని ఎక్కడ దొరుకుతుందో కూడా చెప్పాడు.

బిచ్చగాడికి చాలా ఆనందం కలిగింది. అతడు చెమర్చిన తన కళ్ళను తుడుచుకుంటూ కృష్ణానంద వంక చూసి,"నువ్వు వెయ్యేళ్ళు చల్లగా వర్ధిల్లు బాబూ! నీ మంచి మనసు ఎప్పటికీ ఇలాగే ఉండాలి!", అన్నాడు.

కృష్ణానందకు ఒక మంచి పని చేశానన్న తృప్తి కలిగింది. సాయంత్రం సుందరం,

సదాశివలు వెళ్లి కేకును, మిఠాయిలనూ పట్టుకొచ్చారు. కృష్ణానంద స్నేహితులందరూ వచ్చారు.

"బామ్మా! మరి కొవ్వొత్తులూ?", ప్రసూనాంబను అడిగాడు కృష్ణానంద.

"అయ్యో! అవి తీసుకురాలేదు!", అంది ప్రసూనాంబ.

కేకు చూసి పిల్లలందరికీ నోరూరుతూ ఉండటంతో వాళ్ళు ముందు కేకును కొయ్యమని కృష్ణానందను తొందర పెట్టారు. కృష్ణానంద కేకును కోసి, దానిని మిఠాయిలతో సహా తన స్నేహితులతో పంచుకున్నాడు. వేడుకకు వచ్చినవారంతా కేకును, మిఠాయిలనూ ఎంతో ఇష్టంగా తిని వెళ్లిపోయారు.

ఆ రాత్రి కృష్ణానంద ప్రసూనాంబతో, " బామ్మా! ఇవాళ నా పుట్టినరోజు బాగా జరిగింది కదూ? ఏదో పండుగ వచ్చినట్లుగా అనిపించింది. నువ్వు కొవ్వొత్తులు కూడా తెస్తే ఇంకా బాగుండేది", అన్నాడు.



అందుకు ప్రసూనాంబ,"కృష్ణా! నేను కొవ్వొత్తులను కావాలనే తీసుకుని రాలేదురా. ఎందుకంటే, పుట్టినరోజు నిజంగా మనకు పండుగ రోజే! పండుగనాడు మనకు శుభం కలగాలని కోరుతూ మనం దేవుడి సన్నిధిలో దీపాలను వెలిగిస్తాము. అంతేకానీ వాటిని ఊది ఆర్పమురా! అలా ఆర్పకూడదు కూడా! ఎవరికీ ఉపయోగపడని అలంకరణలకు డబ్బు ఖర్చు చేసే బదులు అవసరంలో ఉన్నవారికి కావలసినవి దానం చేయడంవల్ల మనకు మంచి జరుగుతుంది. బంటీగాడి వేడుకలో పిల్లలందరూ ఆ కాసేపూ సరదాగా గడిపారు. ఆ తర్వాత ఎవరో కొద్దిమంది మాత్రమే అక్కడ జరిగినవన్నీ గుర్తుపెట్టుకుని ఉంటారు. ఇవాళ నువ్వు పిలిచి భోజనం పెట్టిన బిచ్చగాడు ఆ విషయం తన జీవితాంతం గుర్తుపెట్టుకున్నా ఆశ్చర్యం లేదు! అతడికి తాతయ్య చెప్పిన చోట పని దొరికితే మనకు అంతకన్నా ఆనందం ఏముంటుంది? మన పుట్టినరోజును పది మంది పండుగరోజుగా జరుపుకుంటేనే కదా మన జన్మకు సార్ధకత!", అంది.

"నిజమే బామ్మా! ఇకనుండీ నా పుట్టినరోజునాడు ఇలాగే ఎవరికైనా సహాయం చేసి ఒక మంచి పని చేస్తా!", అన్నాడు కృష్ణానంద.

"నా బంగారు కొండ!", అంటూ కృష్ణానంద నుదుటిపై ప్రేమగా ముద్దు పెట్టుకుంది ప్రసూనాంబ.

గ్రేటర్ శాక్రమెంటో తెలుగు సంఘం

TELUGU ASSOCIATION OF GREATER SACRAMENTO

A 501(C)(3) Certified Non-Profit Organization; Federal Tax ID: 92-0189840

# చిత్ర కదంబం



1. మృగ "రాణి" – చి. శ్రీరామ్(శాక్రమెంటో) తీసిన చిత్రం



గ్రేటర్ శాక్రమెంటో తెలుగు సంఘం

TELUGU ASSOCIATION OF GREATER SACRAMENTO

A 501(C)(3) Certified Non-Profit Organization; Federal Tax ID: 92-0189840

# ప్రత్యేక శీర్షికలు



# బహుముఖ ప్రజ్ఞాశాలి – తాపీ ధర్మారావు

శ్యామసుందర్ అంబడిపూడి



'తాతాజీ' తాపీ ధర్మారావు గారు

ఆధునిక ఆంధ్ర యుగకర్తలు కందుకూరి, గురజాడ గిడుగు వారసులను గురించి ప్రస్తావిస్తున్నప్పుడు అగ్రస్థానం అలంకరించే మహామేధావి, మనిషి, పండితుడు, సంపాదకుడు, మహారచయిత అన్నింటికీ మించి అభ్యుదయ భావ సంపన్నుడు తాపీ ధర్మారావు గారు. శ్రీశ్రీ లాంటి అనేక అభ్యుదయ సాహిత్య ఉద్యమకారులకు పూజ్యుడు ధర్మారావు గారు. "తాతాజీ" గా తెలుగువారికి సుపరిచితులైన తాపీ ధర్మారావు గారి అసలు పేరు బండారు ధర్మారావు ఈయన పూర్వీకులు సైన్యములో పని చేసేవారట ఆ వంశములోని లక్ష్మన్న అనే వ్యక్తి సైన్యములోనుండి బయటకు వచ్చి తాపీ పనిలో స్థిరపడ్డాడుట అప్పటినుండి ఆయనను తాపీ లక్ష్మయ్య అనే పిలిచేవారట ఆ లక్ష్మయ్యకు అప్పన్న అనే మనవడు పుట్టినాక లక్ష్మయ్య కొడుకు కోడలు మరణించటంతో అప్పన్న శ్రీకాకుళములో లక్ష్మయ్య దగ్గరే పెరిగాడు లక్ష్మయ్యకు అప్పన్నను బాగా చదివించాలని కోరిక కానీ అప్పన్నకు 5 ఏళ్ల వయస్సులో ఉన్నప్పుడే తాత లక్ష్మన్న చనిపోవటంతో అప్పన్న సంరక్షణా భారము అంతా లక్ష్మయ్య భార్య మీద పడింది. అప్పన్నను స్కూల్లో చేర్పించినప్పుడు "తాపీ లక్ష్మయ్య మనుమడు అప్పన్న" అని వ్రాశారుట దానితో అసలు ఇంటి పేరు బండారు అనే పేరు మరుగున పడిపోయి తాపీ అని స్థిరపడింది. అప్పన్న శ్రీకాకుళములో లో మెట్రిక్ పూర్తిచేసి మద్రాసులో వైద్య విద్యను అభ్యసించి డాక్టరుగా శ్రీకాకుళము తిరిగి వచ్చాడు. అప్పన్న భార్య పేరు నరసమ్మ వీరి సంతానము ముగ్గురు మగ పిల్లలు ఇద్దరు ఆడపిల్లలు. వారిలో రెండవ మగ పిల్లవాడే తాపీ ధర్మారావు. ధర్మారావు 1887,సెప్టెంబర్ 19 న ఒరిస్సాలోని బరంపురంలో జన్మించాడు. చిన్నప్పుడు ఈయనను "ఢిల్లీ రావు" అని పిలిచేవారు. ప్రాధమిక విద్య విజయనగరంలో ముగించుకొని పర్లాకిమిడిలో ఎఫ్. ఏ వరకు చదివాడు మెట్రిక్ పాస్ అయ్యేనాటికి అంటే 1904 లోనే దూరపు బంధువు అయిన అన్నపూర్ణమ్మగారితో వివాహము అయింది. పర్లాకిమిడి లో చదివే రోజుల్లోనే ఈయనకు గిడుగు రామ్మూర్తిగారు గురువు. అలాగే కోడి రామ్మూర్తి నాయుడు గారు ఈయనకు వ్యాయమ గురువు గారు. గణితము మీద ఉన్న ఆసక్తితో కల్లికోట రాజావారి కళాశాలలో గణిత ఉపాధ్యాయుడిగా పని చేసాడు.

1910లో కొందరి మిత్రులతో కలిసి బరంపురంలో వేగుచుక్క గ్రంధమాలను స్థాపించి మిత్రులతో ఒక సంఘముగా ఏర్పడి అభ్యుదయ వాదము, ప్రజాసమస్యలపై చర్చలు జరిపేవారు చిత్రకళా నాటకాల నిర్వహణ వేషధారణ వంటి పనులను మిత్రులతో చేస్తుండేవాడు. మ్యాజిక్ కూడా నేర్చుకొని అప్పుడప్పుడు ప్రదర్శనలు ఇస్తూండేవాడు. ఆర్థిక ఇబ్బందులవల్ల కొన్ని

చిరు ఉద్యోగాలు చేయవలసి వచ్చేది. ఆర్థిక పరిస్థితి బాగుపడ్డాక రాజమండ్రి వెళ్లి చదువు కొనసాగిద్దామనుకున్నాడు కానీ అప్పుడే మద్రాసు పచ్చయప్ప కాలేజీలో సీట్ వచ్చిందని తండ్రి తెలియజేయటంతో అక్కడికివెళ్ళి ఆ కాలేజీలో చేరి 1909 లో బీ ఏ చేరి ప్రథమ శ్రేణిలో ఉట్టెర్ణుడైనాడు. అక్కడ ఉన్నప్పుడే తమిళము మీద ఆసక్తి పెంచుకొని తమిళ కావ్యాలను అధ్యాయనము చేసాడు. 1911 లో ఈయన "ఆంధ్రుల కొక మనవి " అనే. పేరుతో తోలి రచన వెలువడింది అయన రచనలలో అయన స్వేచ్ఛాప్రియత్వము, స్వతంత్ర భావాలు ప్రస్ఫుటంగా కనిపిస్తాయి,అయన తన జీవితములో ఎన్నో ఇబ్బందులకు గురి అయినా స్వతంత్ర భావాలను వదులుకోలేదు. మద్రాసు ఆంధ్ర సాహిత్య సమాజ స్థాపనకు విశేషముగా కృషి చేసిన వ్యక్తి దర్మారావు గారు. ఆంధ్ర రాష్ట్రఅభ్యుదయ రచయితల ప్రధమ మహాసభలకు ఆంధ్ర రాష్ట్ర పత్రికా సంపాదకుల మహాసభకు అయన అధ్యక్షత వహించారు. భారత జాతీయ భావాలను వెదజల్లుతూ సమకాలీన రాజకీయాలకు అద్దము పడుతూ "కొండెగాడు,సందర్శిని, జనవాణి, కాగడా," వంటి పత్రికలను అయన నిర్వహించారు. 1936 లో దేవాలయాలపై బూతు బొమ్మలు ఎందుకు ? అనే విమర్శనాత్మక గ్రంధాన్ని అలాగే 1960 లో పెళ్లి దాని పుట్టుపూర్వోత్తరాలు అనే పరిశోధనాత్మక గ్రంధాన్నిరచించారు ఈ రెండు కూడా ఆయనకు మంచి పేరు తెచ్చి పెట్టాయి ఈ రెండు ప్రతివారు చదవ తగ్గ పుస్తకాలు. తెలుగు పత్రికారంగానికి సినిమా రంగానికి మొదటిసారిగా వ్యావహారిక భాషను ప్రతిపాదించిన వ్యక్తి ఈయనే. 1936లోనే తెలుగు చలన చిత్ర రంగములోకి ప్రవేశించి 40కి పైగా చిత్రాలకు మాటలు వ్రాయటం చేపట్టారు. తెలుగు సినిమాల స్క్రిప్ట్ రచనలో అయన చేసిన ప్రయోగాలు అపూర్వములైనవి గా కీర్తించబడ్డాయి. మాలపిల్ల, రైతు బిడ్డలాంటి చిత్రాలు అభ్యుదయ భావాలను, వ్యావహారిక భాషను పురోగమింపచేయటానికి తోడ్పడ్డాయి. పత్రికలను రచనలను సినిమాలను శక్తివంతమైన సాధనాలుగా ఉపయోగించిన ఆధునిక ఋషి తాతాజీ. అయన వ్రాసిన ఖండకావ్యాలు "పాతపాళీ, ఆంధ్ర తేజము," అలాగే నాటకాలు "విలాసార్జునము, అవన్నీ కన్నీళ్లేనా?" తెలుగు వారికి చిరస్మరణనీయాలు.

శృంగేరి పీఠాధిపతులు జగద్గురు చంద్రశేఖర భారతీ శంకరాచార్యుల వారి నుండి 1926లో 'ఆంధ్రవిశారద' బిరుదు అందుకున్నారు. చేమకూరి వెంకటకవి రచించిన 'విజయవిలాసం' కావ్యానికి చేసిన 'హృదయోల్లాస వ్యాఖ్య'కు 1971లో కేంద్రసాహిత్య అకాడమీ పురస్కారము. లభించింది. ఉమ్మడి రాష్ట్రంగా వున్న రోజుల్లో బొబ్బిలి రాజా వారు ముఖ్యమంత్రి స్థానంలో ఉన్నప్పుడు- ధర్మారావుగారు ఆయన దగ్గర కార్యదర్శిగా పనిచేశారు. జమీందారుల కొలువులో ఉన్నా జనకోటి శ్రేయస్సుకోసము తపించిన త్యాగధనుడు ధర్మారావు గారు. తెలుగు సినిమా దర్శకులు తాపీ చాణక్య ఈయన కుమారుడే. కవి పండితుడు, విమర్శకుడు,నాటక కర్త, వ్యాఖ్యాత, బహుముఖ ప్రజ్ఞాశాలి అయిన తాపీ ధర్మారావు గారు 1973 మే 8న మరణించారు.

★★★★★

# దిగ్విజయంగా ముగిసిన 8వ ప్రపంచ తెలుగు సాహితీ సదస్సు

మిత్రులారా,

"8వ ప్రపంచ తెలుగు సాహితీ సదస్సు" 3వ రోజు కార్యక్రమం, అక్టోబర్ 2, 2022, ఆదివారం అంతర్జాలం ద్వారా 14 గంటల పాటు దిగ్విజయవంతంగా నిర్వహించబడింది. ఈ నాటి కార్యక్రమంలో ప్రముఖ సినీ నటులు, రచయిత తనికెళ్ల భరణి ముఖ్య అతిథిగా పాల్గొనగా, పారిస్ నుండి డా. డేనియల్ నేజర్స్ సదస్సు సమాపన సమావేశంలో పాల్గొని స్వచ్ఛమైన తెలుగులో ప్రసంగించారు. అంతకు ముందు సెప్టెంబర్ 17-18, 2022 తేదీలలో మొదటి రెండు రోజుల సాహిత్య ప్రసంగాలూ న్యూజీలాండ్ లో ప్రత్యక్ష వేదిక మరియు అంతర్జాలం లోనూ 24 గంటలు నిర్విరామంగా జరిగిన సంగతి తెలిసినదే.

సింగపూర్ నుండి కవుటూరు రత్నకుమార్, రాధాకృష్ణ గణేశ్న ప్రధాన సాంకేతిక నిర్వాహకులుగా ప్రపంచవ్యాప్తంగా ప్రత్యక్ష ప్రసారం చేయబడిన ఈ నాటి సదస్సులో సుమారు 75 మంది భారతదేశ వక్తలు తమ వైవిధ్యభరితమైన సాహిత్య ప్రసంగాలను అందించారు.

రాధిక మంగిపూడి (ముంబై), సుబ్బు పాలకుర్తి (సింగపూర్), గౌతమ్ లింగా (జొహానెస్ బర్గ్), జయ పీసపాటి (హాంగ్ కాంగ్), రాధిక నోరి (అమెరికా), శ్రీసుధ (ఖతర్) ఈ సదస్సులోని ఆరు వేదికలను సమర్థవంతంగా నిర్వహించగా డా. ఎస్ ఆర్ ఎస్ కొల్లూరి(అమలాపురం) నిర్వహణలో ఒక ప్రత్యేక కవి సమ్మేళన వేదిక, కథా పఠనాలు, శారద కాశీవజ్ఝల (అమెరికా) నిర్వహణలో సాహిత్యం క్విజ్ మొదలైన ఆసక్తికరమైన అంశాలతో ఈ సదస్సు అందరినీ ఆకట్టుకుంది.
'వసంతవల్లరి' అయ్యగారి వసంతలక్ష్మి గళంలో "వంగూరి చిట్టెన్ రాజు చెప్పిన అమెరికామెడీ కథలు" ఆడియో పుస్తకాన్ని తనికెళ్ళ భరణి ఆవిష్కరించగా, "డయాస్పోరా తెలుగు కథ, సాహిత్యం అంటే ఏమిటి?" అనే వ్యాస సంకలనాన్ని సంపాదకులు వంగూరి చిట్టెన్ రాజు పరిచయం చేశారు. వంశీ రామరాజు, రామ చంద్రమౌళి, గంటి భానుమతి, చిత్తర్వు మధు మొదలయిన లబ్దప్రతిష్ఠులు, సిరిలిక, అనఘ దత్త మొదలయిన చిన్నారుల ప్రసంగాలతో సదస్సు ఆసాంతం ఆసక్తికరంగా సాగింది.

ముగింపు వేదికలో మూడు రోజుల సదస్సు విశేషాలను సమీక్షిస్తూ సుమారు 35 దేశవిదేశాల వక్తలకీ, 18 మంది వేదిక నిర్వాహకులకీ, 30 మంది సాంకేతిక నిర్వాహకులకీ, ఆర్థిక సహకారం అందజేసిన దాతలకీ, మీడియా ప్రతినిధులకీ నిర్వాహకులు తమ ధన్యవాదాలని తెలియజేశారు.

వచ్చే ఏడు జూన్ 22, 23, 24 తేదీలలో ఫ్రాన్స్ లోని పారిస్ మహా నగరంలో INALCO University ఆధ్వర్యం లో వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా, తదితరుల సహకారంతో తెలుగు భాష, సాహిత్యం, కళా రూపాలు, జానపదాలని ఫ్రాన్స్ దేశవాసులకి పరిచయం చేయడానికి ఒక సమగ్రమైన కార్యక్రమానికి రూప కల్పన జరుగుతోంది అనీ ఆ సాంస్కృతిక

కార్యక్రమానికి అందరికీ స్వాగతం పలుకుతున్నాం అని ప్రొఫెసర్ డేనియల్ నెజెర్స్ (యూనివర్శిటీ ఆఫ్ పారిస్), వంగూరి చిట్టెన్ రాజు తమ సంయుక్త ప్రకటనలో తెలియ జేశారు.

8వ ప్రపంచ తెలుగు సాహితీ సదస్సు లో జరిగిన 18 వేదికలనీ ఈ క్రింది యూట్యూబ్ లింక్ లోనూ, ఇతర మాధ్యమాలలోనూ వీక్షించి ఆనందించ వచ్చును.

https://www. youtube. com/channel/UCX9tl92zikUSpHp0MuNTiLQ

భవదీయులు,

8వ ప్రపంచ తెలుగు సాహితీ సదస్సు కార్యనిర్వాహక వర్గం

వంగూరి చిట్టెన్ రాజు (vangurifoundation@gmail. com; WhatsApp: 1 832 594 9054)
శ్రీలత మగతల (న్యూజీలాండ్) (+64 210 275 0346):
శాయి రాచకొండ (హ్యూస్టన్, టెక్సాస్), , రావు కొంచాడ (ఆస్ట్రేలియా), రత్నకుమార్ కవుటూరు (సింగపూర్), డా. వెంకట ప్రతాప్ (మలేషియా), రాపోలు సీతారామరాజు (జోహానెస్ బర్గ్), రాధిక మంగిపూడి (భారత దేశం, సింగపూర్): వంశీ రామరాజు (భారత దేశం), వెంకట్ తరిగోపుల (ఆస్లో, నార్వే), లక్ష్మి రాయవరపు:(టొరంటో, కెనడా), రాధాకృష్ణ గణేశ్న (సింగపూర్) మధు చెరుకూరి (ఆర్లాండో, ఫ్లోరిడా)


★★★★★

# సరదాగా కాసేపు

**సంకలనం – ఉమా**

1. **ఇది నిజం**




బ్రిటిష్ ప్రధాని రిషి సునక్ మన టీమ్ ఇండియా క్రికెట్ ఆడాడు, అంతే కాదు కోహ్లీ కి బహుమతి కూడా ఇచ్చాడు. ఈ రెండు ఫోటోలు చూస్తే మీకు అవును అనిపిస్తుంది కదా? అంతా ఉత్తదేనండి , కంగారు పడవద్దు, ఫోటో లో సూట్లో ఉంది మాత్రం బ్రిటిష్ ప్రధాని రిషి సునక్, కానీ బ్లూ డ్రెస్ లో, తెల్లని కుర్తాలో ఉంది మాత్రం టీమ్ ఇండియా క్రికెటర్ ఆశిష్ నెహ్రా.

అచ్చు బ్రిటిష్ ప్రధాని రిషి సునక్ ఉన్నాడు కదా ఆశిష్ నెహ్రా? ఈ ప్రపంచంలో మనిషి నీ పోలిన మనుషులు 7 గురు ఉంటారు అంటారు అది నిజమేనా? ఈ ఫోటోలు చూస్తే ఎవరికైనా అలాగే అనిపిస్తుంది మరి, ఇంతకీ ఎక్కడ ఉన్నారో, ఆ మిగిలిన 5 గురు మహానుభావులు. అదృష్టవంతులు! బ్రిటిష్ ప్రధాని రిషి సునక్ పోలికలు ఉండడం మాటలు కాదుగదా?

2. **తొందరపాటు**




తొందరపాటు ఖర్చు అక్షరాలా 2 లక్షలు, అవసరమా? ఇకనుండి ఎవరైనా విరుచుకు పడిపోతే పల్స్, బీపీ వగైరా తో పాటూ కాస్త అదేదో "వాట్స్ ఆప్" ఉందో పోయిందో కూడా కాస్త చెక్ చెయ్యండి మరి! సరదాకే నండి !

# వీనుల విందైన తియ్యటి తెలుగు పాట – కుంకుమలా

**సంకలనం : ఉమా**



**పాట : కుంకుమలా**

**చిత్రం: బ్రహ్మాస్త్ర**

**సంగీత దర్శకుడు : సైమన్ ఫ్రాంగ్లెన్, ప్రీతమ్**

**సాహిత్యం : చంద్రబోస్**

**గాయకుడు: సిద్ శ్రీరామ్**

పెదాల్లో ఒక చిన్ని ప్రశ్నే ఉంది
నీకై క్షణాల్లో
పడిపోని మనసే ఏది
ఆ బ్రహ్మే నిను చెయ్యడానికే

తన ఆస్తి మొత్తాన్నే
ఖర్చే పెట్టుంటాడే
అందాల నీ కంటి కాటుకతో
రాసే ఉంటాడే
నా నుదిటి రాతలనే
కుంకుమలా  నువ్వే చేరగా ప్రియా
కోటి వర్ణాలయ్యా నేను ఇలాగా
వేకువలా నువ్వే చూడగా ప్రియా
వెండి వర్షనయ్యా వేడుకలాగా

కుంకుమల నువ్వే చేరగా ప్రియా
కోటి వర్ణాలయ్యా నేను ఇలాగా
వేకువలా నువ్వే చూడగా ప్రియా
వెండి వర్షనయ్యా వేడుకలాగా

ఓ మౌనంగా మనసే మీటే
మధురాలా వీణవు నువ్వే
ప్రతి ఋతువున పూలే పూసే
అరుదైన కొమ్మవు నువ్వే ఆ...
బ్రతుకంతా చీకటి చిందే
అమావాస్సై నేనే ఉంటె
కలిశావే కలిగించావే
దీపావళి కలనే
జాబిల్లే నీ వెనకే నడిచేనే
నీ వెన్నెలనడిగేనే నీ వన్నెలనడిగేనే
అందాల నీ కంటి కాటుకతో
పై వాడే రాసే నా నుదిటి రాతలనె
కుంకుమల నువ్వే చేరగా ప్రియా
కోటి వర్ణాలయ్యా నేను ఇలాగా
వేకువలా నువ్వే చూడగా ప్రియా
వెండివర్షానయ్యా వేడుకలాగా

బాలీవుడ్ చరిత్రలోనే అత్యధిక బడ్జెట్లో తెరకెక్కిన భారీ చిత్రం. . బ్రహ్మాస్త్ర. రణబీర్ కపూర్-ఆలియా భట్ జంటగా అయాన్ ముఖర్జీ రూపొందించిన ఈ చిత్రం బహు భాషల్లో భారీ అంచనాల మధ్య ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ చిత్రంలో ప్రీతమ్ కూర్చిన కుంకుమలా పాట చాలా బాగుంది. కుంకుమలా  సాంగ్ ప్రత్యేకంగా అనిపిస్తుంది. మిగతా పాటలు కూడా ఓకే. ఈ చిత్రానికి సంగీత దర్శకులు: సైమన్ ఫ్రాంగ్లెన్, ప్రీతమ్. కుంకుమల పాట రాసింది చంద్రబోస్.  మళ్ళీ మళ్ళీ వినాలనిపించేలా వుంది ఈ పాట. నేపథ్య సంగీతం సైమన్ ఫ్రాంగ్లెన్ కూర్చినట్లు వినికిడి.

ఈ సందర్భంగా  కుంకుమలా పాట గురించి మాట్లాడదాం. స్త్రీలు సుమంగళిగా ఉండడానికి గాజులు, కుంకుమ, పసుపు, బట్టలు వంటివి ముత్త్యదువులకు సహజంగా ఏదైనా పండుగ సందర్భంగా ఇస్తారు.  లక్ష్మీ దేవిగా పూజించే గోమాతను పసుపు కుంకుమతో అలంకరించి పూజించే సాంప్రదాయం మనలో ఉంది. ఇంక గుడికి వెళ్ళితే మగవారు  విభూతి, ఆడవారు కుంకుమతో బొట్టు పెట్టుకోవడం అనివార్యం. కుంకుమ ధారణం మంగళప్రదం. అటువంటి కుంకుమ ను నేపధ్యంగా తీసుకొని చంద్రబోస్ చక్కటి పాట వ్రాసారు.

కాటుకతో
అందాల నీ కంటి కాటుకతో
రాసే ఉంటాడే నా నుదిటి రాతలనే

రాయడానికి సహజంగా మనం పెన్ను వాడతాం, మరి "నా నుదిటి రాతలను రాయడానికి ఆ బ్రహ్మ నీ కాటుకను వాడి ఉంటాడే" అనే ఊహ బాగుంది.

వెండి వర్షానయ్యా వేడుకలాగా
ప్రతి ఋతువుల పూలే పూసే
అరుదైన కొమ్మవు నువ్వే

వర్షాన్ని వెన్నెలతో పోల్చడం, సహజంగా ఒక ఋతువులో పూలు పూచే కొమ్మని ప్రతి ఋతువులో పూచే కొమ్మగా ఊహించడం అద్భుతం.

బ్రతుకంతా చీకటి చిందే
అమావాసై నేనే ఉంటే
కలిశావే కలిగించావే దీపావళి కలనే

జాబిల్లే నీ వెనకే నడిచేనే
నీ వెన్నెలనడిగేనే నీ వన్నెలనడిగేనే

నీ వన్నెలకు, వెన్నెలకు ఏకంగా ఆ జాబిల్లే నీ వెంట పడింది అనే భావాన్ని చక్కగా తన సాహిత్యంలో పలికించారు చంద్రబోస్.

సిద్ శ్రీరామ్ ఆ గొంతులో ఏదో మ్యాజిక్. . . మరేదో మాయ! ఎ. ఆర్. రెహమాన్ స్వరపరచిన కడలి (2013) కోసం పాడిన "ఏడికే" పాటతో సిద్ శ్రీరామ్ భారతదేశంలో ప్రజాదరణ పొందారు. సిద్ శ్రీరామ్ పాటలో సరిగమల సందడితో శ్రోతలను ఆకట్టుకుంటారు. చిత్రసీమలో యువ గాయకుడు సిద్ శ్రీరామ్‌కు ఉన్న క్రేజ్ మామూలుది కాదు. ఆయన ఒక్కో పాట తో మిలియన్ల యూ ట్యూబ్ హిట్స్ కొట్టడం మామూలు అయిపొయింది. ఈ రోజుల్లో సింగర్స్‌కు ఒక్క పాట పాడితే మహా అయితే 20 వేల రూపాయలు ఇస్తుంటారు. . స్టార్ సింగర్ అయితే 50 వేలు. . మరీ గొప్ప సింగర్ అయితే లక్ష అంతే. శ్రేయా ఘోషల్ లాంటి వాళ్లను తీసుకొచ్చి తెలుగు పాట పాడిస్తే లక్షన్నర అనుకోండి. అంతకుమించి ఇవ్వాలంటే బడ్జెట్ కూడా సహకరించదు. కానీ సిద్ శ్రీరామ్ ఒక్క పాటకు ఎంత తీసుకుంటున్నాడు తెలుసా. . ? అక్షరాలా 4. 5 లక్షలు. నమ్మడానికి ఆశ్చర్యంగా ఉన్నా కూడా ఇదే నిజమంటున్నాయి సినీ వర్గాలు. మిగిలిన గాయకులు లక్ష కోసం పాకులాడుతుంటే. . ఈయన మాత్రం ఒక్కో పాటకు లక్షలకు లక్షలు తీసుకుంటున్నాడు. అంతేమరి టైమ్ వచ్చింది. అయినా ఈయన పాట చూపించి యూ ట్యూబ్ లో, ఆడియో షోస్ లో బిజినెస్ చేస్తున్నపుడు. . ఆయన అంత ఆ మాత్రం డిమాండ్ చేయడంలో కూడా తప్పు లేదు కదా అంటున్నారు ఆయన అభిమానులు.

నిండు పూర్ణమి చంద్రుడి గురించి చెప్పినప్పుడు అమావాస్య చంద్రుడి గురించి కూడా చెబితే బాగుంటుంది. సరదాగా తీసుకుంటే సద్విమర్శలే. సిద్ శ్రీరామ్ విషయానికొస్తే 'నువ్వుంటే నా జతగా' పాటను 'నువ్వుట్టే నా జతగా' అని ఆయన పాడతారు. ఆయన పక్కా తమిళ కుటుంబం నుండి వచ్చారు. తమిళం ద్రావిడ కుటుంబానికి చెందిన ముఖ్య భాషలలో ఒకటి. ఇది చాలా పురాతనమైన భాష. ద్రవిడ భాషల్లో కెల్లా సుదీర్ఘ (రెండు వేల సంవత్సరాలకు మించిన) సాహిత్య- చరిత్ర గల భాషగా తెలుగు, కన్నడ భాషల కంటే ముందే తమిళం గుర్తించబడింది. కానీ తమిళ భాషకు ఇక్కడే కొన్ని పరిమితులు ఉన్నాయి. తెలుగు ఉన్న కొన్ని అక్షరాలు తమిళం లో కనిపించవు. తెలుగు అక్షరమాలలో అచ్చులు ఋ, ౠ, ఌ, ౡ లు తమిళం లో లేవు. ఇక హల్లుల విషయానికి వస్తే "చే", "జే" లేవు, కొన్ని తెలుగు హల్లులకు కలిపి ఒకటే తమిళ అక్షరం ఉంటుంది. ఉదాహరణకు క, ఖ, గ, ఘ కు ఒకే తమిళ అక్షరం "க". పూర్తిగా తమిళ వాతావరణంలో పుట్టి పెరిగిన యువకులకు తెలుగు అక్షరాలు పలకడం ఒక సవాలే. తమిళ గాయకుడైన సిద్ శ్రీరామ్ కు కూడా ఈ పరిమితులు ఉన్నాయి. సిద్ శ్రీరామ్ పాటలో మాధుర్యాన్ని, భావాన్ని ఆస్వాదించే విషయంలో అప్పుడప్పుడు శ్రోతలు ఇబ్బంది పడినమాట వాస్తవం. ఆయన పాట రికార్డింగు జరుగుతున్నప్పుడు పక్కనే పాట రచయిత, సంగీత దర్శకుడు ఉంటే అక్షర దోషాలను అప్పటికప్పుడు వారు సరి చేసే అవకాశం ఉంది. ఏ ఆర్ రెహమాన్ వంటి దిగ్గజ సంగీత దర్శకుడు అర్ధరాత్రి పాట రికార్డింగు పెడతాడని ఎంతమందికి తెలుసు? ఆ అర్ధరాత్రి సమయంలో హైదరాబాదు నుండి చెన్నై కి తెలుగు పాట

రచయిత వచ్చి సిద్ శ్రీరామ్ పక్కనే కూర్చొని ఉండి ఆయన అక్షర దోషాలను అప్పటికప్పుడు సరిచేస్తారని ఆశించడం కష్టసాధ్యం. తెలుగు ఎంతో కొంత వచ్చిన స్థానిక తమిళులు ఎవరో అక్కడ ఉండి సిద్ శ్రీరామ్ కు సాయం చేసిఉంటారు. చంద్రబోస్ లాంటి వారు అక్కడ ఉండి ఉంటే తప్పక పాట లో గాయకుడి అక్షర దోషాలను సరిచేసి ఉండేవారు, మనం అసలు ఈ విషయాన్ని ఇక్కడ చర్చించేవాళ్ళం కాదు కదా. అయితే సిద్ శ్రీరామ్ రోజు రోజుకి మెరుగు అవుతున్నాడు అని చెప్పాలి. ఆ మాట కొస్తే వాట్స్ ఆప్ వంటి సోషల్ మీడియాలో స్వయానా మన తెలుగు వారు అక్కడక్కడ వత్తులు ఎగరగొట్టి తమ శక్తిమేర తెలుగు భాషను ఖూనీ చేసి పడేస్తున్నారు. ముందు వారి సంగతి చూడండి. సరే ఈ సంచికకు ఈ చర్చ ను ఇంతటితో ఆపి పలికి ముందు పాటను ఆస్వాదిద్దాం.

ఈ పాట ఈ క్రింది యూ ట్యూబ్ లంకె నొక్కి మీరు వీక్షించవచ్చు.

https://www. youtube. com/watch?v=uduQuQVgroc

లేదా

https://tinyurl. com/TagsSong31

పాట నచ్చితే మరో ముగ్గురికి పంచుకోండి సుమా!

★★★★★

# పోషకులు/స్పాన్సర్స్ కు విజ్ఞప్తి

శాక్రమెంటో తెలుగు వెలుగు పత్రికలో మీ వ్యాపార ప్రకటనలకు లేదా యాడ్ ల కొరకు లేదా తదితర వివరాలకు సంపాదక బృందాన్ని ఈ-మెయిలు sactags@gmail. com కు సంప్రదించండి.

**Request to All Sponsors**

We welcome you to place your business advt in Sacramento Telugu Velugu Patrika,

In this regards we request you to contact us at sactags@gmail. com

# స్పందన

**అక్టోబర్ 2022 సంచికకు సంబంధించి పాఠకుల స్పందనను ఈ క్రింద అందిస్తున్నాము:**

1. From : **కోదండరామయ్య పారుపల్లి**

**అక్టోబర్ 2, 2022**

నేస్తం జేజేలు! పెరదేశం లోని ఒక ఊరి తెలుగు అభిమానులు చేస్తున్న శాక్రమెంటో తెలుగు వెలుగు పత్రిక ప్రయత్నం చాల మెచ్చుకోదగింది. మీ ఈ తెలుగు సేవను కొనసాగించండి అని మనసార కోరుతున్నాం.
మీ విలువైన సమయాన్ని కొంతమేరకైనా తెలుగు భాషోద్యమం కోసం వెచ్చించాలని కోరుతున్నాం.

2. **From: Subbarao Kotipalli**

To: Telugu Association of Greater Sacramento – TAGS <telugusac@yahoo. com>
Sent: Saturday, October 1, 2022 at 11:44:09 PM PDT
Subject: Re: "శాక్రమెంటో తెలుగు వెలుగు" పత్రిక – అక్టోబర్ 2022 సంచిక
చాలా బాగుంది. మీ కృషికి మా ధన్యవాదములు. అభినందనలు. శుభాభినందనలు

3. **From: డా. జాడ సీతాపతి రావు** : Date Sent: 10/2/2022 0:06 AM

చాలా మంచి ప్రయత్నం. సాహిత్యాభిరుచితో ఈ పని చేస్తున్నందుకు ఆనందిస్తున్నాను.

4. **From: Dr krishnareddy Agumamidi** : Date Sent: 10/2/2022 4:19 AM

ప్రవాస తెలుగువారికి మేలుచేసే యత్నం మీది.

5. **యేముల/సిరిపురం వాణిశ్రీ** : Date Sent: 10/17/2022 3:21 AM

తెలుగు రచయితలందరినీ ప్రోత్సహిస్తూ మీరుచేస్తున్న కృషి అభినందనీయం. సంస్కృతీ,సంప్రదాయాలకు విలువనిస్తూ సాహిత్యపత్రిక నడుపుతున్న మీకు శతకోటి ప్రణామాలు.

# పాఠకులకు విజ్ఞప్తి



పాఠకుల నుండి, కొత్త కలాలనుండి, అలాగే అనుభవజ్ఞులైన రచయితలనుండి కూడా ఒక అభిప్రాయ సేకరణ కార్యక్రమానికి మేము పూనుకొన్నాము. ఇప్పటికే ఈ అభిప్రాయ సేకరణలో పాల్గొని మీ అభిప్రాయాలు తెలియజేసినవారందరికీ మా కృతజ్ఞతలు. అభిప్రాయ సేకరణలో ఇంకా పాల్గొననివారు చెయ్యవలసిందల్లా, ఒక్క ఐదు నిమిషాలు ఈ పనికి కేటాయించి ఈ క్రింది లంకెను నొక్కి మీ అభిప్రాయాలను, ప్రాధాన్యతలను మాకూ తెలియజెయ్యడమే.



https://tinyurl.com/TagsTeluguVeluguSurvey2022

ధన్యవాదాలు

